ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
16
గురువారం 4 జనవరి, 2018


చీమకుర్తిలో రైతులకు జీవామృతం ప్యాకెట్లు అందజేస్తున్న మంత్రి నారాయణ

జన్మభూమికి మిశ్రమ స్పందన

- నేతలు హాజరైన సభల్లోనే జన సందడి
- మిగిలిన చోట్ల స్పందన నామమాత్రం
- అన్ని ప్రాంతాల్లోనూ ముఖ్యనేతలు హాజరు
- చీమకుర్తి, ఊళ్లపాలెంలలో పాల్గొన్న మంత్రులు నారాయణ, శిద్దా
- వైసీపీ ఎమ్మెల్యేలు ఇరువురూ హాజరు
- పలు చోట్ల నిరసనలు, నిలదీతలు

జిల్లాలో జరుగుతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. నేతలు పాల్గొన్న చోట్ల జనం హాజరు అధికంగా ఉంటుండగా, మిగిలిన చోట్ల నామమాత్రంగా కన్పిస్తోంది. సభల్లో అటు అధికారులు, ఇటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద లబ్ధిని కూడా అందజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల నుంచి నిరసనలు, నిలదీతలు ఎదురవుతున్నాయి. మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కాగా రెండ్రోజుల్లో పల్లెలు, పట్టణాల్లో కలిపి 274 సభలు నిర్వహించారు. బుధవారం చీమకుర్తి, శంఖవరం, శివరాంపురం, జంగంగుంట్ల, గుడిమెట్ట గ్రామాల్లో వివిధ సమస్యలపై ప్రజలు నిరసన తెలిపారు.

15లో


శంఖవరంలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు


ఊళ్లపాలెంలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

డీసీఎంఎస్ త్రిశంకుస్వర్గం



జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతోంది. పాలక వర్గాన్ని రద్దు చేయాలని 70 రోజుల క్రితం రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్‌సీఎస్) జె. మురళి ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటి వరకూ చర్యలు కరువయ్యాయి. మరోవైపు విచారణాధికారి సంస్థ రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకోవడంతో గత జూన్ నుంచి కార్యకలాపాలు స్తంభించాయి. అందులో పనిచేస్తున్న సిబ్బందికి అప్పటి నుంచి వేతనాలు నిలిచిపోయాయి. సంస్థ చైర్మన్ బీరం వెంకటేశ్వరరెడ్డి తన పదవికి రాజీనామా చేసి 70 రోజులవుతున్నా ఉన్నతాధికారులు ఆమోదించ లేదు. అసలు రాజీనామా లేఖ తనకు అందలేదని ఆర్‌సీఎస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

15లో

- సహకార కమిషనర్ ఉత్తర్వులు బేఖాతర్
- పాలకవర్గంపై చర్యల ఊసే కరువు
- అవినీతి సొమ్ము రికవరీలోనూ తాత్సారం
- చైర్మన్ రాజీనామా అందలేదన్న ఆర్‌సీఎస్
- ఆరు నెలలుగా స్తంభించిన కార్యకలాపాలు
- సిబ్బందికి నిలిచిపోయిన వేతనాలు

ప్రజల ప్రాణాలతో చెలగాటం

- చేపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలు
- వారం రోజులు ఒకే చోట నిల్వ
- మంచినీటి చెరువులు, వాగులకు కలుషిత నీరు
- ఆందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- వాటిని తింటే వ్యాధులు
- ఖాయం అంటున్న వైద్యులు

15లో




కొప్పెరపాడు వద్ద చెరువులో తేలియాడుతున్న కోళ్ల వ్యర్థాలు

తాగునీటి భద్రతకు రూ. 2024 కోట్లతో ప్రతిపాదనలు

- వెల్లడించిన కలెక్టర్ వినయ్‌చంద్
- ఎమ్మెల్యేలతో సమావేశమై అభిప్రాయాల సేకరణ
- నియోజకవర్గాల వారీ ప్రతిపాదనలపై చర్చ

15లో


కలెక్టర్ నిర్వహించిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ప్రకృతి సేద్యం.. ఎంతో వైవిధ్యం

రోజురోజుకూ పెరుగుతున్న ప్రాధాన్యత

తక్కువ పెట్టుబడి

నాణ్యమైన, అధిక ఉత్పత్తులు

ఆహార ఉత్పత్తులతో ఆరోగ్యరక్షణ


తయారైన ఎరువు

ఒంగోలు వ్యవసాయం : తక్కువ పెట్టుబడి.. నాణ్యమైన అధిక దిగుబడులను సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు చేపేట్టందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున జీరో బేస్డ్ బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్ చర్యలు తీసుకుంటోంది. రసాయనిక ఎరువులు, పురుగు మందులతో పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల ప్రజల ఆర్యోగం దెబ్బతింటోంది. రైతులు పోటీలు పడి అధిక దిగుబడుల సాధన కోసం ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను వాడుతున్నారు. దీంతో భూమి ఆరోగ్యం దెబ్బతింటోంది. సేంద్రీయ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యాన్నీ కాపాడుకోగలుగుతాం.


వేప కషాయం తయారీ ఇలా

ప్రకృతి సిద్ధమైన వస్తువులతో తయారు చేసే కషాయాన్ని, పంటలను ఆశించే తెగుళ్ల నివారణకు రైతులు ఉపయోగించే వారు. ప్రకృతి సేద్యంతో పండించిన ఆహార పంటలు తినడం వల్ల ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ సాగుచేస్తున్న రైతులను గుర్తించి ప్రోత్సహిస్తోంది. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు.

ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ

ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఎలాంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడాల్సిన అవసరం లేదు. రైతులకు పెట్టుబడులు బాగా తగ్గుతాయి. నాణ్యమైన దిగుబడులు రావడం వల్ల మార్కెట్లో గిరాకీ ఉంటుంది. ఆవు పేడ, మూత్రంతో తయారు చేసిన ద్రవ జీవామృతం, ఘన జీ వామృతం, నీమాస్త్రాం, అగ్నిస్త్రాం, దశపర్ణి కషాయాలతో అన్ని రకాల పంటలలో పురుగులు, తెగుళ్ల నివారణకు బాగా పనిచేస్తాయి.

పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా గ్రామాల్లోనే ఎన్‌పీఎం(నాన్ పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్) షాపులను ఏర్పాటు చేయడం, ఈ షాపుల్లో రసాయనిక ఎరువులు, పురుగుమందుల స్థానంలో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, అగ్నిస్త్రం, బ్రహ్మాస్త్రం, శొంటి, పాల కషాయం తదితర వాటిని విక్రయిస్తారు. ఎలాంటి పెట్టుబడులు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు స్థానికంగా లభించే ఆకులు, ఆవుపేడ, మూత్రం, తదితర వాటితో ఆరోగ్యకరమైన పంటల దిగుబడులను సాధించేందుకు ఉపకరిస్తాయి.

వ్యర్థాల నుంచి నాడెప్‌ల ద్వారా సేంద్రీయ ఎరువు తయారీ

ఈ పద్ధతిలో 10 అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పు, మూడు అడుగుల ఎత్తు ఉండే విధంగా ఒక్కొక్క ఇటుకకు మధ్యలో ఆరు అంగుళాలు ఖాళీ ఉండే విధంగా నాలుగు వైపులా గోడను నిర్మిస్తారు. దీనికి సుమారు రూ.10వేలు వ్యయం కాగా, వందశాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తుంది. వ్యవసాయ వ్యర్థ పదార్థాలైన పంటలో వచ్చే చెత్త చెదారం, పశువుల పేడ, జల్లెడ పట్టిన మట్టి, (గట్టుమట్టి), నీటితో సేంద్రీయ ఎరువు తయారీ చేయడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎరువు ఉత్పత్తి అవుతుంది. కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రెండున్నర మెట్రిక్ టన్నుల ఎరువు ఉత్పత్తి అవుతుంది. అంతే గాక సాధారణ కంపోస్టు కంటే మూడు నుంచి నాలుగు రెట్లు పోషకాలు అధికంగా లభిస్తాయి.


వాన పాములతో ఎరువు తయారీ


సేంద్రియ ఎరువుతో పండించిన వంకాయలు

పశువులకు ఊపిరి పోస్తున్న ఊరూర పశుగ్రాస క్షేత్రాలు

ఈ ఏడాది 105 ఎకరాల్లో గ్రాసం పెంచారు

కె. మహేష్, మండల పశు వైద్యాధికారి, బల్లికురవ



బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు 105 ఎకరాల్లో పశు గ్రాసాన్ని పెంచారు. పశు సంవర్ధక శాఖ నగదు చెల్లిస్తున్నాం. వచ్చే ఈ ఏడాది ఈ పథకంలో మరింత మందిని చేర్పిస్తాం. రైతులు తమకు సరిపోను మిగిలిన గ్రాసాన్ని అదే గ్రామంలో అమ్మాలి.

జిల్లాలో 3055 ఎకరాల్లో పెరుగుతున్న గడ్డి

రైతులకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.40 వేలు

కరువులో గ్రాసం ఎంతో ఉపయోగం అని రైతులు హర్షం

పథకాన్ని మరింత మందికి వర్తించాలని వినతులు

బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న ఊరూర పశు గ్రాస క్షేత్రాలు పెంపకం రైతులకు మంచి ఉపయుక్తంగా ఉంది. రైతు తన పశువులకు గ్రాసం పోను మిగిలినది అమ్ముతూ అదనపు ఆదాయం పొందుతున్నారు. వరాభావం నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పెంపకాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. ఒక్కో రైతు ఎకరాలో గ్రాసం పెంచుకునేందుకు ప్రభుత్వం రూ.40 వేల నగదును విడతలు విడతలుగా అందిస్తోంది. నీటి వసతి ఉన్న రైతులు ఈ పథకంలో చేరితే ఎంతో ప్రయోజనం. రైతు తన పశువులకు సరిపోను మిగిలిన గ్రాసాన్ని కేజి రూపాయి చొప్పున అమ్ముకునే సౌకర్యం కల్పించారు.


ఏపుగా పెరిగిన పశుగ్రాసం

ఎకరా జొన్న పెంచితే ఒక్కో రైతుకు 50 నుంచి 60 వేల రూపాయల వరకు ఆదాయం లభిస్తోంది. పశు సంవర్ధక శాఖ ఈ ఏడాది ఊరూరా పశుగ్రాస క్షేత్రాల కోసం దరఖాస్తులు తీసుకోగా ఇప్పటికి 3055 ఎకరాల్లో జొన్న పెంచేందుకు అనుమతించింది. రైతులకు ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి 20 వేల వరకు ప్రోత్సాహక నగదు కూడా అందింది.

బల్లికురవ మండలంలో 84 మంది రైతులు 105 ఎకరాల్లో పశుగ్రాసాన్ని పెంచుతున్నారు. సమృద్ధిగా పశుగ్రాసం అందుబాటులో ఉండటంతో పాడి పరిశ్రమ నిర్వహణకు ఢోకా లేకుండా పోయిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదటగా పశు సంవర్ధక శాఖ ఒక్కో గ్రామంలో అయిదు ఎకరాల్లో పశుగ్రాసం పెంచడానికి రైతులను సంసిద్ధులను చేసింది. ఈ పథకం బాగా విజయవంతం కావడంతో రైతులు ఇంకా గ్రాసం పెంచుతామని ముందుకొచ్చారు. ఆ మేరకు అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నారు. అధికారులు కూడా రానున్న కాలంలో మరింత మందిని పశు గ్రాస క్షేత్రాల పెంపక పథకంలో చేర్చేలా కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఈ పథకంలో ఉన్న రైతులు గ్రాసాన్ని కేజి ఒక రూపాయి చొప్పున అమ్ముతున్నారు. వరిగడ్డి భగ్గుమనడంతో రైతులు పచ్చిగడ్డిపై ఆసక్తి చూపుతున్నారు. కరువలో పచ్చి గడ్డి దొరకడంతో పశువులలో పాల ఉత్పత్తి కూడా పెరిగిందని రైతులు తెలిపారు.

పాల ఉత్పత్తి పెరిగింది

గోగినేని రామస్వామి, రైతు, నక్కబొక్కలపాడు



పశు గ్రాస క్షేత్రంలో భాగంగా ఎకరంలో జొన్న పెంచా. పచ్చిగడ్డి వేయడంతో పాల ఉత్పత్తి కూడా పెరిగింది. ఇప్పటికే రూ.20 వేల వరకు ప్రోత్సాహక నగదు ఇచ్చారు. ఈ పథకం ఎంతో బాగుంది.

రూ.30 వేలకు గ్రాసాన్ని అమ్మాం

తుబాటి కిషోర్, రైతు, కొప్పెరపాలెం



ఎకరాలో జొన్న పెంచా. నా సొంత పశువులకు సరిపోను మిగిలినదాన్ని కేజి రూపాయి చొప్పున అమ్మగా ఇప్పటికి రూ.30 వేలు వచ్చాయి. ప్రభుత్వం ఇచ్చే రూ.40 వేలకు మరో రూ.30 వేల ఆదాయం లభించింది. పాడి పరిశ్రమ నిర్వహణ సంతోషంగా ఉంది.

సంక్షిప్తంగా



చికిత్స పొందుతున్న మాలకొండయ్య

అన్నపై తమ్ముడు కత్తితో దాడి

పీసీపల్లి, జనవరి 3 : పొలం కౌలు విషయంలో అన్నదమ్ముల మ ధ్య ఘర్షణ తలెత్తి తమ్ముడు కత్తితో దాడి చేయటంతో అన్నకు గాయపడిన సంఘటన పీసీపల్లి మండలం వెంగళాయపల్లిలో బుధవారం జరిగింది. ఎస్ఐ దుడుకు రామకృష్ణ తె లిపిన వివరాల మేరకు కమ్మ వెంగయ్య, మాల కొండయ్య ఇద్దరూ అన్నదమ్ములు. వెంగయ్య భూమిని మాలకొండయ్య కౌలుకు తీసుకొని సాగు చేశారు. కౌలు నగదు ఇవ్వమని మాలకొండయ్యను వెంగయ్య అడిగినప్పుడల్లా రేపు, ఎల్లుండంటూ కాలయాలప చేస్తున్నాడు. బుధవారం మాలకొండయ్య వెంగళాయపల్లిలోని సెంటర్‌లోని హోటల్ వద్ద ఉండగా వెంగయ్య నగదు ఇవ్వమని అడిగాడు. దీంతో ఇద్దరి మధ్యా మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. కోపంతో వెంగయ్య కత్తి తీ సుకొని తన అన్నపై దాడి చేశాడు. ఈ దాడిలో వీపు, పొట్ట, భుజం, మె డ భాగాల్లో పొట్టభాగానా, భుజం ద గ్గర, మెడ సమీపంలో నాలుగు కత్తి గాట్లు పడ్డాయి. సమాధానం అందుకున్న బంధువులు హుటావుటినా పీసీపల్లి వైద్యశాలకు తరలించారు. మాల కొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంగయ్యపై పీసీపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

సమస్యలపై ఫిర్యాదులివ్వాలి

జిల్లా న్యాయ సేవా సంస్థ సీనియర్ సివిల్ జడ్జి రాజా వెంకటాద్రి

బల్లికురవ, జనవరి 3: సమాజంలో ప్రజలు తమ సమస్యలపై నేరుగా ఫిర్యాదులు చేస్తే తక్షణమే పరిష్కార మార్గాలను చూపుతామని జిల్లా న్యాయ సేవా సంస్థ సీనియర్ సివిల్ జడ్జి రాజా వెంకటాద్రి అన్నారు. బుధవారం బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామంలో వచ్చిన ఫిర్యాదుపై ఆక్రమిత స్థలాన్ని న్యాయమూర్తి బృందం పరిశీలించింది. రామాంజనేయపురానికి చెందిన నాగిపోగు శ్రీను, ధనలక్ష్మి దంపతులు హెచ్ఐవీ వ్యాధితో చనిపోయారు. వారి పిల్లలు శిరీష, కుమారి, తిరుపతిరావు తాము నిరాధారణకు లోనై ఉన్నామని ఉండేందుకు ఇల్లు లేదని, ఉన్న స్థలం ఆక్రమణకు గు రైందని గత ఏడాది సెప్టెంబర్‌లో న్యాయ సేవా సంస్థకు ఫిర్యాదు చేయగా అప్పట్లో పిల్లలను మార్టూరులో శారద పబ్లిక్ స్కూలులో చేర్పించారు. చిన్నారుల స్థలం ఆక్రమణకు గురైన ఫిర్యాదుపై న్యాయమూర్తి రాజా వెంకటాద్రి బృందం పరిశీలించి, తక్షణమే స్థలాన్ని ఖాళీ చేయాలని లేకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి రాజా వెంకటాద్రి మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరిగి కాలం వృధా చేసుకోకుండా ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేసుకోవాలన్నారు. ఆరు మాసాలలో 40 ఫిర్యాదులు రాగా వరుసగా పరిష్కరిస్తున్నామని వివరించారు. ఆయనతోపాటు జిల్లా బాలల సంరక్షణాధికారి జ్యోతి సుప్రియ, పారా లీగల్ వలంటీర్ బీవీ సాగర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



స్థల వివాదంపై గ్రామపెద్దలతో మాట్లాడుతున్న వెంకటాద్రి

అప్పుల బాధతో టైలర్ ఆత్మహత్య



అద్దంకి, జనవరి 3: అప్పుల బాధతో టైలర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అద్దంకి పట్టణంలోని గురకాయపాలెంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు విజయవాడకు చెందిన కోసిరెడ్డి దుర్గారావు (36) అద్దంకికి చెందిన యువతితో వివాహం చేసుకొని గత 12 సం వత్సరాలుగా అక్కడే నివాసముంటున్నాడు. అప్పులు తీర్చే మార్గం కన్పించక ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దుస్తుల కొలతలు రాసుకునే పుస్తకంలో ఆత్మహత్యకు కారణాలు రాశాడు. ఎస్ఐ సుబ్బరాజు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

అందరూ హైదరాబాద్ వాసులు

పెద్దారవీడు, జనవరి 3: గు ర్తు తెలియని వాహనం కారును ఢీకొన్న సంఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దార వీడు మండలంలోని తోకపల్లి స మీపంలో ప్రమాదం జరిగింది. పో లీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌కు చెందిన వాహన చోదకులు మహమ్మద్ మజారె, సోయబ్ మునీషాబేగం, ఆయేషా బేగం, సోబియాకు తీవ్రగాయాలయ్యాయి. ఒకే కుటుం బానికి చెందిన వీ రంతా నెల్లూరులోని దర్గాకు వెళ్ళి తిరిగి వెళ్తుండగా తోకపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఎదురుగా వ చ్చి ఢీకొనటంతో కారులో ఉన్న ఐదు గురు గాయపడ్డారు.

క్షతగాత్రులను మా ర్కాపురం ఏరియా వైద్యశాలకు త రలించగా, మెరుగైన వై ద్యం కో సం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ ముక్కంటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య



పెద్ద దోర్నాల, జనవరి 3: పురుగు మందు తాగి పెద్ద దోర్నాల మండలం రామచంద్ర కోటకు చెందిన వెన్నా కాశీభీమరెడ్డి (23) బుధవారం మృతి చెందాడు. అతని తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ జె.రామకోటయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టు నుంచి జారిపడి వృద్ధుడి మృతి

గిద్దలూరు, జనవరి 3 : చింతకాయల కోసం చెట్టు ఎక్కి జారిపడి వృ ద్ధుడు మృతి చెందిన సంఘటన బు ధవారం జరిగింది. గిద్దలూరు మండలం త్రిపురాపురానికి చెందిన జి.చిన్నపుల్లయ్య (62) పట్టణంలోని రాజానగర్ సమీపంలో చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ చిన్నపుల్లయ్యను స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రికి చే ర్చగా పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

పెచ్చరిల్లుతున్న ఆకతాయిల ఆగడాలు

8 **బెంబేలెత్తుతున్న మహిళలు**

ఒంగోలు క్రైం, జనవరి 3 : ఆకతాయిల ఆగడాలు.. ప్రేమోన్మాదుల వికృత చేష్టలతో మహిళాలోకం బెంబేలెత్తిపోతోంది. ప్రేమించలేదని పెట్రోలు పోసి కుటుంబాన్ని మొత్తాన్ని హతమారుస్తానని బెదిరింపులు. అక్షరాలు నేర్పి భావిభారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల వికృత ప్రవర్తనలతో వేధింపులకు గురిచేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఇలా ఒకటేమిటి రోజూ మహిళల పట్ల అనుచిత ప్రవర్తనలు అధికమౌతూనే ఉన్నాయి. అంతే కాదు బైక్ టీజింగ్ అంటూ మోటారు సైకిళ్ళపై ముగ్గురు యువకులు ప్రయాణిస్తూ విద్యార్థినులు, గృహిణులు ఎక్కడ గుంపుగా కనపడినా కేరింతలు కొట్టడం, వారిని అసభ్య పదజాలంతో కామెంట్ చేయడం పరిపాటిగా మారింది. ఇటీవల ఒంగోలు నగరంలో వెలుగు చూసిన ఉదంతాలు మహిళల వేధింపులకు మరిన్ని ఉదాహరణలుగా మిగిలాయి. ఒంటరి మహిళ కనిపిస్తే అసభ్య పదజాలంతో మాట్లాడడం ఆకతాయిల వెకిలి చేష్టలు, వేధింపులకు గురవుతున్నారు. కొన్ని ప్రత్యేక ప్రాంతాలను ఎంచుకొని ఆకతాయిలు రెచ్చి పోతున్నారు. పోలీసులు షీ-టీములు ఏర్పాటు చేశామని చేతులు దులుపుకోవండంతో ఆకతాయిల ఆగడాలు అడ్డూ అదుపు లేకుండా పోతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది మహిళలు బయటకు చెప్పుకోలేక బాధనంతా దిగమింగి ఆకతాయిల ఆగడాలకు బెదిరిపోతున్నారు. మరికొంత మంది ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పరువు కోసం సరైన సాక్ష్యాలు చెప్పలేక మధ్యలోనే నిష్క్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆకతాయిల వేధింపులకు అడ్డుకట్ట పడడంలేదు.

నగరంలో చోటు చేసుకున్న ఉదంతాలు

ఇటీవల ఒంగోలులో వరుసగా జరుగుతున్న ఉదంతాలను పరిశీలిస్తే యువత పెడదోవ పడుతుందని చెప్పడానికి సందేహం లేదు. వారి మార్గన్ని సక్రమంగా పెట్టాల్సిన తల్లిదండ్రులు పట్టించుకోక పోవడం, మరింతగా నేర ప్రవృత్తిలోకి ఆకర్షితులవుతున్నారు.

- ఇద్దరు విద్యార్థినులు కలిసి చదువుకుంటున్నారు. వీరిలో ఓ యువతికి సోదరుడు ఉన్నాడు. తరచూ తన సోదరి వద్దకు వెళ్ళి వస్తూ ఆమె స్నేహితురాలిపై ప్రేమ పెంచుకున్నాడు. కొన్ని రోజుల పాటు ఆ విద్యార్థినిని ప్రేమించాలని వెంటపడ్డాడు. చివరకు నేరుగా ఆవిద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమె తల్లిదండ్రితోపాటు ఆ విద్యార్థినిపై పెట్రోలు పోసి తగులపెట్టేందుకు ప్రయత్నించాడు. చుట్టుపక్కలవారు గమనించి ఆ ముగ్గురినీ కాపాడారు. కేవలం తమ చెల్లలతో స్నేహంగా మెలిగినందుకే తనను ప్రేమించమని వెంటపడిన ఆ యువకుడు చివరకు ఉన్మాదిగా మారడం భయబ్రాంతులకు గురిచేసింది.

- విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ఓ విద్యార్థినిని వేధింపులకు గురిచేస్తూ అనేక అవస్థల పాల్జేశాడు. పాఠాలు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినిని వేధింపులకు గురిచేస్తున్నాడని పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేయడంతో చివరకు ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఇది బయటకు తెలిస్తే పాఠశాల పరువు పోతుందని భావించారే తప్ప ఆ కీచక ఉపాధ్యాయుడిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో అతని వేధింపులు ఆగలేదు. ఉద్యోగం పోయినా పాఠశాల వద్దకు వెళ్ళి ఆ విద్యార్థినిని వేధిస్తూనే ఉన్నాడు.

- 60 అడుగుల రోడ్డులో చికెన్ పకోడి కొనేందుకు అన్నా చెల్లెలు మోటారు సైకిల్‌పై వెళ్ళారు. అక్కడ ఉన్న ఆకతాయిలు ఆ యువతిని అసభ్య పదజాలంతో వేధించారు. దీంతో ఆమె సోదరుడు ఇటికి వెళ్ళి చెల్లెలును వదిలేసి మరలా వచ్చి వారిని నిలదీయడంతో ఆకతాయిలు మరో బృందాన్ని వెంట తీసుకొచ్చి ముష్టి యుద్ధానికి యుద్ధానికి దిగారు. ఇదంతా చిన్న పిల్లల గొడవేనని పోలీసులు వదిలివేయడం గమనార్హం.

- బైక్ టీజర్స్ మహిళలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. ఒకరు కాదు ముగ్గురు మోటారు సైకిళ్లపై ఎక్కి కళాశాలలు, ప్రధాన కూడళ్లలో వంటరిగా ఉన్న మహిళలులేక విద్యార్థినులు కన్పిస్తే చాలు వారిపట్ల అనుచిత ప్రవర్తనలకు కూడా పాల్పడుతున్నారు.

లేకుంటే అధిక వేగంతో మోటారు సైకిళ్లు నడుపుతూ పాదచారులను సైతం హడలెత్తిస్తున్నారు. మోటార్ సైకిళ్ల ఫీట్లతో భయాందోళనకు గురిచేస్తున్నారు. ఆకతాయిల ఆగడాలకు పోలీసులు, నిఘా టీములు అడ్డుకట్ట వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గిద్దలూరు



ఆటల పోటీలు ప్రారంభం

ముండ్లపాడు (గిద్దలూరు), జనవరి 3 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముండ్లపాడులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సర్పంచ్ కడియం లక్ష్మీదేవి ఆటల పోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, క్యారమ్స్, చెస్, స్కిప్పింగ్, ఇతర ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం వి.గిరిధరశర్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు సీహెచ్ పుల్లారావు తెలిపారు.

పార్టీలకు అతీతంగా అర్హులకు న్యాయం

8 ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 3 : పార్టీలకు అతీతంగా అర్హులందరికీ న్యాయం జరిగేలా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొదలకొండపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. పొదలకొండపల్లిలో మౌలిక వసతుల కల్పనకు మరింత కృషి చేస్తానన్నారు. గ్రామంలో 70 పక్కాగృహాలను మంజూరు చేశామని, వివిద దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మరుగుదొడ్లు 344 మంజూరయ్యాయని, రేషన్‌కార్డులు గతంలో దరఖాస్తు చేసుకోగా 4 వచ్చినట్లు తెలిపారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో లోటుబడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, నిత్యవసరాలు, వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

వైద్య, ఉపాధి, పశుసంవర్ధకశాఖ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాదర్‌వలి, ఎంపీడీవో జె.రాజశేఖర్, సర్పంచ్ రూతమ్మ, ఉద్యానవనశాఖ అధికారి ప్రత్యూష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సంక్షిప్తం



పండ్లు పంపిణీ చేస్తున్న కాపు నాయకులు

పండ్లు పంపిణీ

కంభం, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షుడు పులి వెంకట విజయభాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో 60 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి ఉపాధ్యాయినిగా, ఆదర్శవంతమైన మహిళగా సావిత్రిబాయి చరిత్రలో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ కార్యదర్శి దేవిరెడ్డి నాగేంద్రుడు, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ బీవీ రంగారావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంగారపు ఓబయ్య, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీపతి బాల కోటయ్య, తురిమెళ్ళ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ పాల్గొన్నారు.

మమతకు నివాళులు

గిద్దలూరు, జనవరి 3 : పులివెందుల స్టేట్‌బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎల్.సుధీర్‌కుమార్ సతీమణి మమత (38) మృతిచెందగా, బుధవారం ఆమె మృతదేహాన్ని ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి, స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ టీపీ రత్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాజశేఖర్, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, కౌన్సిలర్ లొక్కు రమేష్, తదితరులు సందర్శించి, నివాళులు అర్పించా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, జనవరి 3 : కొమరోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏఈ ముత్యాల నాయుడు తెలిపారు. లైన్లలో మరమ్మతుల కారణం ఈ నిర్ణయం తీసుకున్నానమన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

మహావనిత సావిత్రిబాయి పూలె

కంభం, జనవరి 3 : ప్రేమ, అంకితభావం, కర్తవ్య దీక్షలతో ప్రజల హృదయాలను గెలుచుకున్న వీరవనిత సావిత్రిభాయిపూలె అని కంభం సబ్‌రిజిస్ట్రార్ నరసింహారావు, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు పేర్కొన్నారు. బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ పి.సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో బుధవారం సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోనే తొలి ఉపాధ్యాయినిగా బాలికల కోసం సొంత పాఠశాలను ఏర్పాటు చేసి, స్త్రీకి విద్య అవసరమని చాటిన మహావనిత సావిత్రిబాయి అని కొనియాడారు. అనంతరం పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం 50 సంవత్సరాల క్రితం కంభంలో రెండు పాఠశాలలను ఏర్పాటు చేసి, నేడు 1100 మంది విద్యార్థులతో కళకళలాడుతున్న శ్రీశ్రీనివాస ఎయిడెడ్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ పులి పుల్లయ్య సతీమణి పులి రాధాదేవిని, కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ శ్రీరాములును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గనిగాలయ్య, ఎంఈవో మాధవ కృష్ణారావు, బీవీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిలటరీ ఉద్యోగి కుటుంబానికి న్యాయం చేయాలి

రాచర్ల, జనవరి 3 : మిలటరీలో విధులు నిర్వహిస్తూ కనిపించకుండా పోయిన జవాన్ పొట్టేటి జగన్‌మోహన్ ఆచూకి ఇంతవరకు తెలియక పోవడం శోచనీయమని రాష్ట్ర షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవులు అన్నారు. అతని కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలో గల అనుమలవీడు గ్రామానికి చెందిన మిలటరీ ఉద్యోగి పి.జగన్‌మోహన్ 2011 సంవత్సరంలో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో విధులు నిర్వహించేందుకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఇప్పటివరకు ఆచూకీ లేదు. ఈ విషయం ఆంధ్రజ్యోతిలో రావడంతో కాటమాల చెన్నకేశవులు స్పందించి బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిలటరీ అధికారులు బాధిత కుటుంబానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాచర్ల, కర్నూలు జిల్లాలోని బేతంచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం శోచనీయమమన్నారు. రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ, జాతీయ స్థాయి కమిషన్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేసి, జగన్‌మోహన్‌రెడ్డి భార్య మేరీకుమారికి న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలే లక్ష్యం

8 జన్మభూమిలో అధికారులు, ప్రజాప్రతినిధులు

కంభం : అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ అన్నారు. బుధవారం మండలంలోని జంగంగుంట్లలో జన్మభూమి గ్రామసభ ఎంపీడీవో గాలెయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న జన్మభూమి గ్రామసభకు వచ్చే ప్రజలకు సభాస్థలి వద్ద కూర్చునేందుకు కుర్చీలు కూడా ఏర్పాటుచేయకపోవడం అధికారులకు సరికాదన్నారు. ఒక పండుగ వాతావరనంలో జరుపుకోవాల్సిన గ్రామసభలను అధికారులు మొక్కుబడి నిర్వహించడం శోచనీయమన్నారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. చంద్రన్న సరకులు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

నిరసన తెలిపిన జంగంగుంట్ల రైతులు

జన్మభూమి గ్రామసభకు వచ్చిన రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'రైతు ప్రభుత్వం అంటున్నారు.. మాకు అన్యాయం జరిగి మీ వద్దకు వస్తే పట్టించుకునేవారు లేకుండా పోయారు. పంట నష్ట పరిహారం కోసం వ్యవసాయ కార్యలయం చుట్టూ తిరిగినా స్పందించడం లేదు. నిరసనగా జన్మభూమి గ్రామసభను బహిష్కరిస్తున్నా'మన్నారు. ఎంపీడీవో గాలెయ్య, పాపిరెడ్డి రైతులను సముదాయించారు. అయినా వారు తమ గోడును వినిపించారు. బోర్లలో నీరు పెరిగేందుకు గుంతలు తవ్వుకోమన్నారని, ఒక్కొక్కరం రూ. 20 వేలకు పైగా ఖర్చుచేసి గుంతలు తీసుకుంటే ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. ఈ ఏడాదైనా పంట నష్ట వివరాలను సేకరించమని ఎంపీఈవోను కోరితే అతను నాకు బుద్ధి పుట్టినప్పుడు వస్తానన్నాడని సమాధానమిచ్చినట్టు వివరించారు. పరిహారం కోసం బ్యాంకులకు వెళితే అక్కడ కూడా తమ బాధ వినడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సభాస్థలికి వచ్చి రైతులను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. కార్యక్రమంలో శ్రీరాం చెన్నయ్య, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, తహసీల్దార్ ఉషారాణి, హౌసింగ్ ఏఈ సురేష్‌బాబు, ఇంకా పలువురు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు జాకీర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అమూల్య

బేస్తవారపేట, జనవరి 3 : పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తహసీల్దార్ కె.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని సలకలవీడులో తహశీల్దార్ కె.నాగేశ్వరారవు, పెద్ద ఓబినేనిపల్లెలో ఎంపీడీవో ఎం.దస్తగిరి ఆధ్వర్యంలో జన్మభూమి సభలు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పేదలకు గ్రామ సభ ద్వారా పింఛన్లు, రేషన్ కార్డులు, భూములకు పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు తాతపూడి ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు, జనవరి 3 : ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు లబ్దిదారుల చెంతకు చేరే దిశగా అధికారులు పాటుపడాలని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సూరవారిపల్లె, బాదినేనిపల్లె గ్రామ పంచాయతీల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు బోయిళ్ళ సుమిత్ర, కిలారి లక్ష్మమ్మలు సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, సమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఆమె చంద్రన్న బీమా పథకాలను, స్కాలర్‌షిప్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్నఆంజనేయులు, ఎంపీడీవో డి.నరసయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఏపీఎం శ్రీరామ్, ఏపీవో పుష్పారాణి పాల్గొన్నారు.

కాపు సామాజిక భవనానికి స్థలం కేటాయించాలి

కంభం, జనవరి 3 : పట్టణం అంకాళమ్మతిప్పలో గల ప్రభుత్వ స్థలాన్ని కాపు సామాజిక భవన నిర్మాణం కోసం కేటాయించాలని కోరుతూ కాపు సంఘ మండల నాయకులు బుధవారం సర్పంచ్ స్టార్‌బాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన సర్పంచ్.. తాను పంచాయతీ తరపున తీర్మానం చేయించి, తహసీల్దార్‌కు సర్వే చేయమని కోరతామని హామీ ఇచ్చినట్లు సంఘ ఉపాధ్యక్షుడు పులి వెంకట విజయభాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో తురిమెళ్ళ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంగారపు ఓబయ్య, పులివెంకట విజయభాస్కర్, శంకర్, ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ కార్యదర్శి దేవిరెడ్డి నాగేంద్రుడు, గోపివెట్టి శ్రీను, తోట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

గిద్దలూరు

జ్కృష్ణ	-	హలో
శ్రీనివాస	-	ఒక్క క్షణం
వెంకటేశ్వర	-	ఎంసీఏ
నటరాజ్	-	2 కంట్రీస్

మున్సిపాలిటీల్లో టెలీమెడిసిన్ ద్వారా వైద్యసేవలు

- ఏడాది చివరకు 6.81 లక్షల గృహ నిర్మాణాలు
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

చీమకుర్తి , జనవరి 3 : నిపుణులైన డాక్టర్ల కొరతను అధిగమించేందుకు టెలిమెడిసిన్ ద్వారా రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో వైద్యసేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్టు పట్టణ పురపాల శాఖ మంత్రి నారయణ తెలిపారు. బుధవారం నగర పంచాయతీలోని 3, 4 వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. 13 జిల్లాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు తలపించేలా అత్యాధునిక సౌకర్యాలతో 222 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 11 వేల కోట్లతో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో కచ్చారోడ్లు, డ్రైన్లతో ఆధునికీకరిస్తామన్నారు. షీల్డు వాల్ టెక్నాలజీతో రాష్ట్ర వ్యాప్తంగా 6.81 లక్షల గృహాలను సీఎం కోరిక మేరకు ఆధునిక హంగులతో ఈ ఏడాది చివరకు నిర్మాణాలు పూర్తిచేస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన ప్రతి వినతి పత్రాన్ని ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయడంతో పాటు సమస్యను పరిష్కారించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా ప్రణాళికా బద్ధంగా సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ కరణం బలరాం మాట్లాడుతూ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రామతీర్థం రిజర్వాయర్ కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే చంద్రబాబు లక్ష్యాన్ని ఆచరణలో పెట్టాలని అధికారులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ పొలిటికల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ కింద రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నివేశన స్థలాలు లేని పేదలకు స్థల కొనుగోలుకు రూ. 2 కోట్ల నిధులు కల్పించాలన్నారు. రామతీర్థం నుంచి నేరుగా సాగర్ జలాలను పట్టణవాసులకు అందించే రూ. 68 కోట్ల ప్రాజెక్టును అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ మన్న శ్రీధర్‌బాబు, చైర్మన్ కౌత్రపు రాఘవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు కాట్రగడ్డ రమణయ్య, పట్టణ సమస్యల గురించి మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

పథకాల కల్పనే 'జన్మభూమి' లక్ష్యం

- ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి



రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి

రాచర్ల, జనవరి 3 : అర్హులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలను పథకాలను అందజేయడమే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం లక్ష్యమని ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని గుడిమెట్ట గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ఫించన్లు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, పక్కాగృహాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 106 మందికి రూ. 2,27,200 ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. 17 మందికి రేషన్‌కార్డులు, ఇద్దరికి చంద్రన్న బీమా, 30 మందికి జాబ్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రేషన్‌కార్డులు కావాలని 42 మంది, పక్కాగృహాలకు 47 మంది, ఫించన్‌కు 11 మంది, భూములు ఆన్‌లైన్‌కు ఇద్దరు, పాస్‌బుక్‌కు ఒకరు దరఖాస్తులు సమర్పించారని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి తెలిపారు. గుడిమెట్ట చెరువుకు సంబంధించి సప్లై చానల్ కాలువ వెడల్పు చేయాలని, కంపచెట్లను తొలగించి కాలువను బాగు చేయాలని రైతులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి, ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావు, జడ్పీటీసీ బద్దీటి నాగరత్నం, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్‌బాషా, ఏవో షేక్ మహబూబ్‌బాషా, ఏపీవో మహాలక్షి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

బేస్తవారపేట, జనవరి 3 : మండలంలోని పందిళ్లపల్లె శంకు వా గుకు బ్రిడ్జి నిర్మించేందుకు రూ. 2.24 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సర్పంచ్ కర్నాటి మోహన్‌రెడ్డి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

నాయీబ్రాహ్మణులు సొసైటీగా ఏర్పడితే రుణాలు

- విద్యార్థులకు, కళాకారులకు ఆర్థిక చేయూత
- ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు

మార్కాపురం, జనవరి 3 : ప్రతి నియోజకవర్గంలో నాయీబ్రాహ్మణులు సొసైటీగా ఏర్పడితే, ఒక్కొక్క సొసైటీకి రూ. లక్ష చొప్పున రుణాలు ఇస్తామని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ జి.నాగేశ్వరరావు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 23 రోజుల్లో సొసైటీకి గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా విరి విగా రుణాలు మంజూరు చేసిందన్నారు. నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా ఈ ఏడాది రూ. 160 కోట్లు రుణాల ద్వారా అందజేస్తామని, అందులో 50 శాతం బ్యాంకు వాటాగాను, మిగిలిన 50 శాతం సబ్సిడీ ద్వారా కల్పిస్తామన్నారు. వేదం ఎక్కడుంటే నాదం అక్కడ ఉంటుందని అందులో భాగంగా నాద పాఠశాలలు కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. డోలు, నాదస్వర విద్య నేర్చుకునే వారికి నెలకు రూ. 2 వేలు చొప్పున ప్రోత్సాహకం ఇస్తూ శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కేంద్రాల నిర్వహణ కోసం రూ. 1.91 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణుల్లో నాదస్వర కళాకారులు, డోలు, క్షురకులకు ఈనామ్ భూములు అనుభవించేందుకు జీవో 39ని తీసుకొచ్చామన్నారు. సబ్సిడీ రుణాల మంజూరుపై బ్యాంకు మేనేజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఉన్నతాధికారులతో మాట్లాడి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కాకర్ల చెన్నకేశవ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చెప్పల్లి ఆంజనేయులు, యలమంద పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ నాగేశ్వరరావు

ప్రభుత్వ విధానాలపై ఉద్యమం తీవ్రతరం

- జిల్లాకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు
- కనిగిరిలో జరిగే సీపీఎం మహాసభల్లో విస్తృత చర్చ
- 22 అంశాలపై చర్చించి, తీర్మానాలు
- పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాలపై సీపీఎం జిల్లా మహాసభల్లో చర్చించి ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు వెల్లడించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. చంద్రబాబు వివిధ సందర్భాల్లో జిల్లాకు అనేక హామీలు గుప్పించినా ఏ ఒక్కటీ అమలు జరిగిన పరిస్థితి లేదన్నారు. కరువు కారణంగా జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో నీరు-చెట్టు పనుల్లోనే సుమారు రూ. 151 కోట్ల అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వీటితో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు ఇచ్చే యూనిట్లను, సబ్సిడీలను అధికార పార్టీ నాయకులు అనునాయులకు కట్టబెడుతూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వానికి ముందు లాభాల బాటలో ఉన్న డెయిరీ ప్రస్తుతం నష్టాల్లో కూరుకుపోయిందని విమర్శించారు. డెయిరీ, డీసీఎంఎస్, పీడీసీసీ పాలక వర్గాలు మూడు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని, వాటిలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మూడేళ్ల నుంచి వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లా రైతాంగం తల్లడిల్లిపోతున్నారన్నారు. జిల్లాకు సాగర్ నీటిలో హక్కు ఉన్నా నీటిని విడుదల చేయకపోయినా జిల్లా ప్రజాప్రతినిధులు మిన్నకున్నారన్నారు. ఆయా అంశాలపై కనిగిరిలో ఈ నెల 8 నుంచి మూడు రోజుల పాటు జరిగే సీపీఎం మహాసభల్లో విస్తృతంగా చర్చించి, 22 తీర్మానాలు చేయనున్నట్టు వెల్లడించారు. అందులో ఏమైనా సూచనలు, సలహాలు ఉంటే ప్రజలు సుందరయ్య భవన్‌లో అందజేయాలని ఆంజనేయులు కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు ఇచ్చిన హామీలనే ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలంటే కనీసం రూ. వెయ్యి కోట్లు కేటాయించాల్సి ఉందని, కానీ బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఏ విధంగా పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో సీపీఎం నాయకుడు జాలా అంజయ్య పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

8న వివేకానంద జయంతి

గిద్దలూరు, జనవరి 3 : పట్టణంలోని శ్రీరామకృష్ణ ధ్యాన మందిర ఆవరణలో ఈ నెల 8న స్వామి వివేకానంద 156వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్టు శ్రీ రామకృష్ణ భక్త బృందం అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలతోపాటు వివేకానంద జీవిత చరిత్ర గురించి వివరించనున్నట్టు చెప్పారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశామని, అందురూ హాజరై, కార్యక్రమాన్ని జయంప్రదం చేయాలని ఆయన కోరారు.

సంక్షిప్తం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మౌజన్ హత్యపై ముస్లింల నిరసన

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 3 : రాజమండ్రిలోని లాలా చెరువు నూరాని మస్జిద్‌లో దుండగులు ప్రవేశించి మౌజన్‌ను అతి కిరాతకంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ మజ్లిసుల్ ఉలమ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కంభం సెంటర్ షాదీఖానా నుంచి రీడింగ్ రూం సెంటర్, పాత బస్టాండ్, సరోజిని నాయుడు వీధి, రథం వీధి, రాజాజివీధి, కోర్టు సెంటర్‌ల మీదుగా ర్యాలీ ఆర్‌డీవో కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మస్జీద్‌లో ప్రవేశించి పవిత్రమైన దైవ గ్రంథం ఖురాన్ ప్రతులను చించి, కాల్చివేయడం, అమానుషంగా ఒక వృద్ధుడిని హత్య చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషికీ స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు. దానిని కాలరాసే అధికారం ఎవరికీ లేదన్నారు. అనంతరం ఆర్‌డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మజ్లిసుల్ ఉలేమ కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. సీసీఐ, సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు.



ఘనంగా సావిత్రిభాయి జయంతి

కొమరోలు, జనవరి 3 : అభ్యుదయ విలువల కోసం సావిత్రిభాయి పూలె ఎంతగానో పాటుపడ్డారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ మండల కన్వీనర్ బుక్కా రమేష్ తెలిపారు. స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహంలో బుధవారం పూలె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ ఎలిజబెత్‌రాణి, సంఘ నాయకులు సామేల్‌రాజు, బేబీ పాల్గొన్నారు.

20లోగా ఆదాయ పన్ను చెల్లించాలి

గిద్దలూరు, జనవరి 3 : 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 20లోగా ఆదాయం పన్ను చెల్లించాలని స్థానిక సబ్‌ట్రెజరీ అధికారి షేక్ షరీఫ్ ఒక ప్రకటనలో విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఆదాయం పన్ను ధ్రువీకరణ పత్రాలు 20లోగా సమర్పించక పోతే, జనవరి నెల పింఛన్‌లో మినహాయించబడుతుందని, ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు వెళ్లాలి

చినగంజాం, జనవరి 3 : విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాల రాష్ట్ర డైరక్టర్ పార్వతి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 10వ తరగతి పూర్తయ్యేలోపు స్థానిక గ్రంథాలయాలల్లోని పుస్తకాలను పూర్తిగా చదవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో 13 జిల్లా గ్రంథాలయ సంస్థలు, వైజాగ్, రాజమండ్రి, తిరుపతి, గుంటూరులలో రీజనల్ గ్రంథాలయాలు, 1100 గ్రామీణ గ్రంథాలయాలు ఉన్నట్లు తెలిపారు. గ్రంథాలయాలకు సహకారం అందించిన దాతల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టాలని గ్రంథపాలకుడు లక్ష్మీనరసింహాచార్యులకు సూచించారు. గ్రంథాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథపాలకుడు లక్ష్మీనరసింహాచార్యులకు సూచలను చేశారు.

ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందాలి

మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

చీరాల, జనవరి 3 : ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం ద్వారా ఉచిత విద్య అందాలనేదే ఎస్ఎఫ్ఐ నినాదమని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక ప్రగడకోటయ్య విగ్రహం వద్ద బుధవారం ఎస్ఎఫ్ఐ 40వ జిల్లా మహాసభలు జరిగాయి. జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం మోకరిల్లడాన్ని ఎస్ఎఫ్ఐ ఎప్పుడూ వ్యతిరేకిస్తుందన్నారు. నాణ్యమైన, నైతిక విలువలతో కూడిన విద్య అందితేనే బావి పౌరులు దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారవుతారన్నారు. రాష్ట్రంలో మిగతా 12 జిల్లాల్లో యూనివర్సిటీలు ఉంటే ప్రకాశంలో లేదని, జిల్లా రాజకీయ నాయకులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అనేక యూనివర్సిటీలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు గుర్తింపు సంఘాలుగా ఎన్నికై, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు కె.రమేష్, సీహెచ్ సుధాకర్, జి.ఆదిత్య, చంద్రశేఖర్, సాయివెంకట్, ఓబుల్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

'జన్మభూమి'లో ఆటల పోటీలు

డీఈవో సుబ్బారావు

ఒంగోలు విద్య, జనవరి 3 : జిల్లాలో జరుగుతున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజై ఆటల పోటీలు నిర్వహించాలని ఉపవిద్యాధికారులు, మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను డీఈవో వీఎస్ సుబ్బారావు ఆదేశించారు. బాలబాలికలకు ఆటల పోటీలను గ్రామ స్థాయి, మండల స్థాయిలో నిర్వహించాలని, మండల కేంద్రంలోని పాఠశాలలు అన్ని కలిపి ఒక టీమ్ ఒకే చోట పోటీలు జరపాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారి వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ నెల 7న అన్ని మండల కేంద్రాల్లో ఉదయం 6.30 గంటలకు 5కె రన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలైన స్కిప్పింగ్, కోతికొమ్మచ్చి, కర్రాబిల్లా, బొంగరాలు, చెస్, క్యారమస్ ప్రతి రోజూ నిర్వహించాలన్నారు. ప్రతి పోటీకి సంబంధించి ఫోటోగ్రాఫ్‌లు, డాక్యుమెంటేషన్‌ను పంపించాలన్నారు. బాలబాలికలకు ఈ నెల 4న ఖోఖో, 5న అథ్లెటిక్స్, 6న కబడ్డీ, 7న 5కె రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, పోటీలు నిర్వహించాలన్నారు.

స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి 48 పాఠశాలలు

ఒంగోలు విద్య, జనవరి 3 : జిల్లాలో 48 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సర్వశిక్షా అభియన్ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలో మొత్తం 3578 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి దరఖాస్తు చేశారన్నారు. జిల్లాస్థాయి కమిటీ వీటిపై సర్వే నిర్వహించి, 48 పాఠశాలలను ఎంపిక చేసి, రాష్ట్రస్థాయి అవార్డుకు సిఫార్సు చేసిందన్నారు. 48లో 21 అవార్డులు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు దక్కాయన్నారు. జనవరి 31 నాటికి రాష్ట్ర స్థాయి అవార్డులు ఎంపిక పూర్తవుతుందని, ఆ తరువాత జాతీయ స్థాయి అవార్డుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

'జన్మభూమి'కి ప్రత్యేక అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు సీనియర్ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కో అధికారిని కేటాయించింది. ప్రాజెక్టుల సీఈ ఎస్‌కే అబ్దుల్ జబ్బార్ ఎర్రగొంపాలెం, ఎకే జైన్ దర్శి, ఏపీడీఎఎస్‌సీఎండీ చక్రవర్తి పర్చూరు, ఇండస్ట్రీస్ కమిషనర్ సిద్దార్థజైన్ అద్దంకి, రాష్ట్ర బయో డివిస్ట్రిటీ అధికారి ఆర్‌కే సుమన్ చీరాల, ఈడీఎస్ డైరెక్టర్ బి.సుందర్ సంతనూతలపాడు, సర్వేశాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్ విజయ్‌మోహన్‌ను ఒంగోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఐఎఫ్ఎస్ అధికారి అనిల్‌కుమార్ కొండపి, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ జి.రవిబాబు మార్కాపురం, ఏపీఆర్ఈఐఎస్ సెక్రటరీ ఎం.నాగభూషణ శర్మ కందుకూరు, ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ ఎం.రాణి గిద్దలూరు, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ సెక్రటరీ రాములు ఉన్నారు.

పేస్‌లో పిరమిడ్ సోలార్ స్టిల్ ప్రాజెక్ట్ రూపకల్పన

ఒంగోలు విద్య, జనవరి 3 : నగరంలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ చివరిసంవత్సరం విద్యార్థులు పిరమిడ్ సోలార్ స్టిల్ ప్రాజెక్టును రూపొందించారు. ప్రొఫెసర్ డాక్టర్ సుకుమార్ పుహాన్, జ్యోతి ప్రకాష్ బోల్, మాదవ్ సెల్వాన్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆర్.గోపి, ఎ.నరేంద్రనాథ్, టి.సుమన్, బి.సతీష్ ప్రాజెక్టును తయారు చేశారు. దీని ద్వారా స్వేద జలం (డిస్టిల్ వాటర్) తయారు చేయవచ్చని, ఈ వాటర్‌ను బ్యాటరీల్లో, ఇండస్ట్రీయల్ అవసరాలకు వినియోగించవచ్చని విద్యార్థులు తెలిపారు. సౌరశక్తితో తక్కువ ఖర్చుతో ఉప్పునీటితో ఈ వాటర్‌ను తయారు చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి ఎటువంటి హానీ ఉండదు. దీని కెపాసిటీ చదరపు మీటరుకు మూడు లీటర్లు. కళాశాల యాజమాన్యం ప్రాజెక్టు తయారీకి వందశాతం ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీదర్ మాట్లాడుతూ ఇటువంటి వినూత్నమైన పరిశోధనలు భవిష్యత్తులో ఎంతో అభివృద్ధికి దారితీస్తాయన్నారు. ప్రాజెక్ట్‌ను రూపొందించిన విద్యార్థులను మద్దిశెట్టి శ్రీదర్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నగేష్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సుకుమార్ పుహాన్, అధ్యాపకులు అభినందించారు.

రేపటి నుంచి మోటార్ రివైండింగ్‌పై ఉచిత శిక్షణ

ఒంగోలు నగరం : ఎలక్ట్రికల్ మోటార్ రివైండింగ్, పంపు సెట్ రిపేరుపై ఉచిత శిక్షణను ఈ నెల 5న ప్రారంభిస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజులపాటు జరుగుతుందన్నారు. ఏడో తరగతి చదివిన జిల్లాకు చెందిన నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు డైరెక్టర్, రూడ్‌సెట్, టీటీడీసీ కాంపౌండ్, భాగ్యనగర్ ఎక్స్‌టెన్షన్, ఒంగోలు చిరునామాకు ఈ నెల 4వ తేదీలోగా దరఖాస్తును పంపించాలని సూచించారు. వివరాలకు 9666023985 నెంబరులో సంప్రదించాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రమణమహర్షి బోధనలు అనుసరణీయం

ఒంగోలు కల్చరల్, జనవరి 3 : భగవాన్ రమణమహర్షి బోధనలు ఎన్ని తరాలకైనా తరగని ఆధ్యాత్మిక, జీవన సంపదని, అవి ఎప్పటికీ అనుసరణీయమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు దాసరి మణిబాబు అన్నారు. రమణ మహర్షి 138వ జయంతి వేడుకలు బుధవారం ఒంగోలు ది బ్రాస్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో ఘనంగా జరిగాయి. శ్రీ భగవాన్ రమణమహర్షి సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్న దాసరి మణిబాబు మాట్లాడుతూ రమణ మహర్షి బోధనలు కేవలం ఆధ్యాత్మిక దృష్టితోనే చూడటం కాకుండా వాటిని సమకాలీన మానవ జీవన విధానానికి అన్వయించుకోవాలన్నారు. సక్రమమైన మానవ జీవనానికి తోడ్పడే ఎన్నో విషయాలను భగవాన్ రమణ మహర్షి తన బోధనల్లో పొందుపరచారాన్నరు. విశ్రాంత ఉపాధ్యాయులు కె.బాదరయ్య మాట్లాడుతూ భగవాన్ రమణమహర్షి రచనలని యువతరం క్షుణ్ణంగా చదివితే వారి బంగారు భవిష్యత్‌కు కావల్సిన ఎన్నో మంచి విషయాలు అవగతమవుతాయన్నారు. మరొక ఆధ్యాత్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి మాట్లాడుతూ భగవాన్ రమణమహర్షి బోధనలని కేవలం రచనలుగా కాకుండా పారలౌకిక దృష్టితో పఠించాలన్నారు. నేటి సమాజంలోని ఎన్నో సమస్యలను ఎదుర్కొనే మనోధైర్యం రమణమహర్షి బోధనలు చదివితే లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముందుగా గణపతి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన అక్షర మణిమాల, భజన కార్యక్రమాల్లో రమణమహర్షి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని సేవాసమితి ఆధ్వర్యంలో రమణమహర్షి నగరోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. కార్యక్రమంలో శ్రీ భగవాన్ రమణమహర్షి సేవాసమితి అధ్యక్షుడు చేవూరి వెంకట సుబ్బారావు, కార్యదర్శి మల్లిఖార్జునరావు, శ్రీరామచంద్రమూర్తి, ఐ.వెంకటకృష్ణారావు, పబ్బిశెట్టి భాస్కర్, పొత్తూరి సత్యన్నారాయణ, జి.హనుమంతరావు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పామూరు, జనవరి 3 : రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీలు పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ చెప్పారు. నియోజకవర్గ సీపీఐ ద్వితీయ మహాసభలను బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదుట నిర్వహించారు. సభకు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌డి. మౌలాలి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలను కుంభకోణాల ప్రభుత్వాలుగా ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధిపొందిన బీజేపీ ప్రభుత్వ హయాంలో 2జీ కుంభకోణంలోని నిందితులను క్లీన్‌చిట్‌గా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వారు విదేశాలకు వెళ్తుంటే ప్రభుత్వం చేతగానితనంగా చూస్తోందని విమర్శించారు. చంద్రబాబు అమరావతి గురించి మాట్లాడటం తప్ప ఎటువంటి నిర్మాణాలూ చేపట్టడం లేదని ఆరోపించారు. విభజన బిల్లులో రాజధాని నిర్మాణం కేంద్ర ప్రభుత్వమే బరాయిస్తుందని చెప్పి ఇప్పుడు ప్రపంచ బ్యాంకుల నుంచి రుణం ఇప్పిస్తామంటూ తప్పించుకుంటోందని, పోర్టు, కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్, విద్యా, వైద్య కేంద్రాలయాలు శంకుస్థాపనలు తప్ప నిర్మాణాలు లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి గురించి పార్లమెంట్‌లో సభ్యులు స్పందించడం లేదన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ 2018 సంవత్సరాన్ని పోరాటాల సంవత్సరంగా తయారు చేస్తామన్నారు. సభలో జిల్లా కార్యదర్శి కె. అరుణ, సహాయకార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, నియోజకవర్గ నాయకుడు వై. రవీంద్రబాబు, ఆర్. వెంకట్రావు, కనిగిరి, పామూరు, సీఎస్‌పురం, పీసీపల్లి మండల పార్టీ కార్యదర్శులు ఎస్‌డి. యాసిన్, ఎన్. నాయబ్‌రసూల్, ఎస్‌కె.వై. పెదమస్తాన్, పి. మాలకొండయ్య పాల్గొన్నారు. ముందుగా మస్తానయ్య స్థూపం నుంచి ప్రధాన వీధుల గుండా స్థభాస్థలి వరకు ర్యాలీ జరిగింది. సభకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు అలరించాయి.



ర్యాలీలో రామకృష్ణ, వెంకయ్య తదితరులు

రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు, ప్రాజెక్టులపై బహిర్గతం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్రంలో అవినీతితో పాటు ధృతరాష్ట్ర పాలన నడుస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. రామకృష్ణ ధ్వజమెత్తారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఒక్క ఏడాదిలోనే ఏసీబీ రూ. 2500 కోట్ల ఆస్తులను సీజ్ చేసిందంటే ఎంత అవినీతి చోటుచేసుకుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని విదేశాల్లో పర్యటిస్తున్నారే తప్ప ఒక్క పరిశ్రమ వచ్చిన పరిస్థితి లేదని ఆరోపించారు. ఇతర దేశాల నుంచి రాష్ట్రానికి 16 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటి వరకు ఎంత పెట్టుబడి వచ్చిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మూడున్నరేళ్ల నుంచి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వచ్చే నెల 4వ తేదీ నుంచి మూడు రోజుల పాటు సీపీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభల్లో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు రావుల వెంకయ్య, ఉప్పుటూరి ప్రకాశరావు, పి.వి.ఆర్ చౌదరి పాల్గొన్నారు.

డిప్యూటీ సర్వేయర్లకు నియామక ఉత్తర్వులు అందజేత



జేసీ నుంచి నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన 20 మంది డిప్యూటీ సర్వేయర్లకు జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఎస్. నియామక ఉత్తర్వులను అందజేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జేసీ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో సర్వే శాఖ ఏడీ సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొని రావాలని జేసీ సూచించారు. ఎక్కడా లోటుపాట్లకు తావివ్వ వద్దని చెప్పారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. తమ్మిశెట్టి రాజు, అల్లం రంగస్వామి, దండు బ్రహ్మం, దగ్గుల బ్రహ్మానందరెడ్డి, బొగ్గు నాగేశ్వరరావు, పునుగోటి గోపిరెడ్డి, గోరంట్ల వినోద్‌కుమార్, సజ్జా లోకేష్, నాసిక సాయికుమార్, గడ్డం సైదారావు, లింగంగుంట విష్ణువర్ధన్, కోట దర్శన్, పట్టవీటి మహ్మద్, యాసం శ్రీవాణి, మల్లెల రాజేష్, దమతోటి సుధీర్‌బాబు, కాజా ఫయాత్, కనపర్తి స్నేహ, ఆగెపోగు మాధవి, రామునాయక్‌లు నియామక పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.

ఫిబ్రవరి ఆఖరి వరకు ఏపీజీబీలో హ్యాపీ హోం స్కీం

రీజనల్ మేనేజర్ పి.వి.ప్రతాప్ రెడ్డి

ఒంగోలు వ్యవసాయం, జనవరి 3 : ఆంధ్రాప్రగతిగ్రామీణ బ్యాంకు తమ ఖాతాదారుల సొంత ఇంటి కలసాకారం చేసేందుకు ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు హ్యాపీ హోం పథకం కింద ఇంటి రుణాలను తక్కువ వడ్డీకే ఇస్తున్నట్లు ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ పి.వి.ప్రతాప్‌రెడ్డి చెప్పారు. స్థానిక కర్నూల్‌రోడ్డులోని రీజనల్ మేనేజర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హ్యాపీ హోం స్కీం అమలులో ఉన్న రెండు నెలల పాటు ఒక్క శాతం ప్రాసెసింగ్ ఫీజులు ఉండవని, అర్బన్ ప్రాంతాల్లో రూ.50లక్షలకు పైగా గృహ రుణాలు తీసుకునే వారికి అర శాతం వడ్డీ రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంకు రీజనల్ స్థాయిలో ఈ ఆర్థిక సంవత్సరం రూ.3వేలకోట్ల వ్యాపార లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో డిపాజిట్లు రూ.1,365కోట్లు కాగా, రుణాలు రూ.1,635 కోట్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. సమావేశంలో నగరంలోని ఆంధ్రాప్రగతి గ్రామీణ బ్యాంకు మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ మన్నం సుబ్బారావు, పలు బ్రాంచిల మేనేజర్లు మురళీకృష్ణ, మాల్యాద్రి, శ్రీనివాసరావు, మనోహర్, శ్రీనివాస్, చెన్నయ్యలు, రీజనల్ మేనేజర్ కార్యాలయ సీనియర్ మేనేజర్లు పి.హెచ్.ఏ.వి.యు.ఆర్.వై.నాయక్, రమేష్‌లు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకూ సంక్రాంతి కానుక

ఒంగోలు నగరం, జనవరి 3 : ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేస్తున్న కొత్త రేషన్ కార్డులకూ చంద్రన్న సంక్రాంతి కానుక సరుకులు ఇస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో జిల్లాలో 15,633 రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాత రేషన్ కార్డులతో పాటు కొత్త వాటికీ చంద్రన్న సంక్రాంతి కానుకలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు కానుకుల సరుకులను డీలర్లు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి అందులోని సభ్యులను వేరు చేసి కొత్తగా కార్డు కావాల్సిన వారు సమీపంలోని మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు ఎలాంటి కార్డు లేని వారు కూడా జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు లేని చెంచు, యానాది, ట్రాన్స్‌జెండర్స్‌ను గుర్తించి వారికి రేషన్ కార్డులను మంజూరు చేయాలని అధికారులను కోరారు.

ఏపీఎస్‌ఈబీ డైరీ ఆవిష్కరణ

ఒంగోలు వ్యవసాయం, జనవరి 3 : ఏపీఎస్‌ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు డైరీని 220కెవి ఒంగోలు సబ్‌స్టేషన్/ఏపీ ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీరు వై.సుందర్‌బాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు సంజీవరెడ్డి, విశ్వేశ్వరస్వామి, మురళీ, సత్యప్రసాద్, నాయక్, సురేంద్ర, అమీన్ రహెంతుల్లా, కిషోర్, బాబూరావుతోపాటు ప్రసన్నకుమార్, సుదీప్, మధుసూదన రెడ్డి, బి.సుబ్బారావు, సౌమ్యనాయక్ పాల్గొన్నారు.

దయనీయం

తుంగోడు ఏరియల్ వ్యూ



వెలిగొండ అడవుల్లో యాకరులు దయనీయ స్థితిలో జీవితం గడుపుతున్నారు. ఆధునిక సమాజానికి దూరంగా బతుకుతున్నారు. కనీస సౌకర్యాలు లేక పూరి గుడిసెల్లోనే అలమటిస్తున్నారు. రేషన్‌షాపునకు వెళ్లాలంటే 8 కి.మీలు వెళ్లాల్సి రావడం.. అనారోగ్యం పాలైతే డోలీల్లో తీసుకువెళడంతో అవస్థలు పడుతున్నారు. అడవుల్లో దొరికే రకరకాల ఫలాలను సేకరించి వాటిని అమ్ముకుని జీవిస్తున్నారు. సంక్షేమ పథకాలంటే వీరికి తెలియవు. అంతర్గత రహదారులు, పక్కా గృహాలు, విద్య, విద్యుత్, వైద్యం, ఉపాధి సౌకర్యాల ఊసే లేదు. అధికారులు కూడా వీరి గురించి ఇప్పటివరకు పట్టించుకోలేదు. పోడు వ్యవసాయం చేసే వీరు రెండు మూడేళ్లుగా వర్షాలు లేకపోవడంతో దాన్నీ వదిలేశారు. గొర్రెలు, మేకలు పెంచుకుంటూ సమాజానికి దూరంగా బతుకులీడుస్తున్నారు. సీఎస్‌పురం మండలం వెలిగొండ అడవుల్లోని దేవకమర్రి,తుంగోడు అటవీ తండా గ్రామాల్లోని యాకరులు దుర్భర జీవనాన్ని గడుపుతున్నారు.

- వెలిగొండ అడవులో యాకరుల దుర్భర జీవనం
- సమాజానికి దూరంగా చిట్టడవిలో బతుకులు
- పూరి గుడిసెలే ఆవాసాలు
- కనీస వసతులు మృగ్యం
- తాగునీటికి నాలుగు కిలోమీటర్లు..
- రేషన్‌షాపునకు, ఓటువేసేందుకు వెళ్లాలంటే 8 కి.మీలు
- అనారోగ్యం పాలైతే డోలీ కట్టాల్సిందే..
- తండాలవైపు కన్నెత్తి చూడని అధికారులు



కాలి బాటల కన్నా అధ్వాన్నంగా దారులు



దేవకమర్రి తండాలో అంతర్గత రహదారులు

కనిగిరి, జనవరి 3 : కొండ కోనల్లో జీవించే యాకరుల జీవితాలు దారుణంగా ఉంటున్నాయి. టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా వారి జీవన విధానంలో మార్పు రాలేదు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దులోని సీఎస్‌పురం మండలం వెలిగొండ అడవుల్లో దేవకమ్రరి,తుంగోడు తండా గ్రామాల్లో 60 యాకర జాతి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. సీఎస్‌పురం, కోనపల్లి కొండలపై గల ఘాట్‌రోడ్డులో తుంగోడు తండా ఉండగా, చిట్టడవిలో దేవకమర్రి తండా ఉంది. ఇక్కడికి చేరుకోవాలంటే రాళ్ల గుట్టల్లో గుండా గ్రామాలకు చేరుకోవాల్సి ఉంది.



దేవకమర్రి తండాల్లో గుడిసెలు

మౌలిక వసతుల కరువు

యాకరులు అధికశాతం పూరి గుడిసెల్లోనే కాలం వెల్లబుచ్చుతున్నారు. కొండ గడ్డి, ఆకులు తెచ్చుకొని ఇళ్ళు కప్పుకొంటున్నారు.దేవకమర్రి తండాలో పూర్తిగా పూరి గుడిసెలే కాగా తుంగోడులో ఒకటి ఆరా పక్కా గృహాలు ఉన్నాయి. కొండరాళ్ళతోనే గోడలు కట్టుకొని గృహాలు నిర్మించుకుంటున్నారు. ఘాట్‌రోడ్డు నుంచి కిలోమీటర్ దూరంలోని అడవిలో దేవకమర్రి గ్రామం ఉండగా రాళ్ళగుట్టలు, అడవి చెట్లలో నుంచి కాలిబాటనా వెళ్లాల్సి ఉంటుంది. ద్విచక్రవాహనాలు సైతం వెళ్లటంసాధ్యంకాదు. అంతర్గత రోడ్లు అసలే లేవు. అంతా రాళ్ల గుట్టల మీదనే ప్రయాణించాల్సి ఉంది. దేవకమర్రిలో డీప్‌బోరు వేసినా పైపులు వేయక నెలలు తరబడి నీరు అందక 4 కి.మీల దూరంలోని కోనపల్లికి నడిచి వెళ్లి తాగు నీరుతెచ్చుకుంటుంటారు. ఇక తుంగోడులో పూర్వకాలం నాటి బావి నీటినే తాగుతున్నారు. దేవకమర్రి తండాలో ప్రాథమిక పాఠశాల లేక 4 కి.మీల దూరంలోని తుంగోడు లేదా నారుపల్లికి పిల్లల్ని పంపుతున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందకపోవటంతో పాటు నీటి వసతి సక్రమంగా లేక రోగాల బారిన పడుతున్నారు.



కాలి నడకన సరుకులు తెచ్చుకుంటున్న తండావాసులు

ఓటుకు... రేషన్‌కు వెళ్లాలంటే... 8 కి.మీల దూరం

బోయమడుగుల గ్రామపంచాయతీ పరిధిలోని దేవకమర్రి, తుంగోడు యాకరుల గ్రామాలు ఉన్నాయి. వీరు రేషన్‌షాపునకు వెళ్ళి సరుకులు తెచ్చుకోవటానికి కొండ దిగి 8 కి.మీల దూరంలోని బోయమడుగుల గ్రామానికి వెళ్లాల్సి ఉంది. ఒక్కోసారి వీరు వెళ్లటం అలస్యం అయితే సరుకులు అయిపోతాయి. ఎన్నికలు వస్తే బోయమడుగులకు వెళ్లి ఓటు వేస్తారు. ఎన్నికల సమయంలో వారి అవసరం కనుక రాజకీయ నాయకులు, పోటీల్లో ఉండే వారు ఆటోలు పంపి వాహనాలు సమకూరుస్తారు.

గిట్టుబాటు కాని వ్యవసాయం.... ఉపాధి కరువు

యాకరులకు కొందరికి మాత్రమే సొంత పట్టాభూములు ఉండగా, మిగిలిన వారు అటవీ భూముల్లో పోడు వ్యవసాయం చేస్తుంటారు. వీరికి పశువులు, ట్రాక్టర్లు అందుబాటులో లేకపోవటంతో వారే పలుగులతో దున్నుకుంటూ మెట్టపంటలైన కంది, సజ్జ, జొన్న సాగుచేస్తుండగా నాలుగేళ్లుగా నెలకొన్న తీవ్ర వర్షా పరిస్థితులతో అవి సక్రమంగా పండలేదు. ఉపాధి పనులు అరకొరగా చేసినా బిల్లులు ఇవ్వటం లేదని వాపోతున్నారు. దీంతో వీరికి జీవనం గడవటమే కష్టమైంది.



అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణం



పని చేయని బోరు

కన్నెత్తి చూడని అధికారులు

దేవకమర్రి, తుంగోడు యాకరుల తండాలను అధికారులు కన్నెత్తి చూడటం లేదు. గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య సిబ్బంది, ఐకేపీ, ఉపాధి హామీ, క్షేత్రస్థాయి అధికారులు ఈ తండా గ్రామాలవైపు రారు. వీఆర్వో, పంచాయతీ కార్యదర్శితో పనులు పడితే 50 కిలోమీటర్ల దూరంలోని సీఎస్‌పురంకు వెళ్ళాల్సిందే. వారు ఆ సమయంలో లేకపోతే ఆ రాత్రికి అక్కడే ఉండి మరుసటి రోజు పనులు పూర్తి చేసుకోవాలి. తుంగోడులో ఒకటి ఆరా కాలనీలకు పునాదులు వేసుకున్నా హౌసింగ్ అధికారులు ఇటు వైపు రాక పోవడంతో బిల్లులకు అతీగతిలేదు. ఉపాధి హామీ పనులు చేసి నెలలు జరిగినా ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు కూలీల నగదు ఇవ్వటంలేదని వాపోతున్నారు. విషజ్వరాలు వస్తే ఆరోగ్యసిబ్బంది గ్రామాల్లో కనిపించరు. వ్యాధి గ్రస్తులను డోలీల్లో సీయస్‌పురం, లేదా కోనపల్లికి తీసుకుపోవాలి.

పాపం చేసి పుట్టామేమో..!



- ఆవులనారు వెంకటరమణయ్య, దేవకమర్రి.

మేము ఎంతో పాపం చేసి ఈ తండాల్లో పుట్టామేమో అనే బాధకలుగుతుంది. రావటానికి దారి లేదు...తినటానికి తిండిలేదు... వసతులు లేవు.. అధికారులు రావు.. మ మ్మల్ని పట్టించుకునేవారు ఎవరున్నారని వారు ప్రశ్నిస్తు న్నారు. విద్యుత్ వేసినా స్తంభాలకు బల్బులు వేయలేదు. దీంతో రాత్రి సమయంలో అడవుల్లో నుంచి విషజంతువులు వస్తున్నాయి. పంటలు పండకా, ఉపాధి లేక పస్తులతో అలమటిస్తున్నాం.

ఉపాధి లేదు



- బోరాల వెంకటలక్షమ్మ, తుంగోడు.

అడవుల్లో ఉంటున్నందున జీవనం సాగడం లేదు. ఉపాధి లేక రోగం,రొప్పి వచ్చినా మందులు తెచ్చుకోవటానికి డబ్బులు లేక నానా ఇబ్బంది పడుతున్నాం. అరకొరగా ఉపాధి పనులు చేసినా సిబ్బంది గ్రామాలకు రాకపోవటంతో డబ్బులు ఎవరిని అడగాలో తెలియక అల్లాడుతున్నాం.



సమస్యల గోడు వెళ్ళబోసుకుంటున్న తుంగోడు యాకర జాతీయులు

పునాది వేసుకున్నా డబ్బులు ఇవ్వలేదు



- రామలక్షమ్మ, తుంగోడు

కూలీనాలి చేసుకున్న డబ్బులతో పక్కా గృహ నిర్మాణానికి పునాదివేసుకున్నం. సిబ్బంది ఇంత వరకు బిల్లు ఇవ్వలేదు. అసలు వారు గ్రామాలకు రావటం లేదు.

పాఠశాల లేక.. పిల్లల చదువులు లేవు



- లక్ష్మమ్మ, దేవకమర్రి

తమ తండాలో పాఠశాల లేక పిల్లలకు చదువులు లేకుండా పోయాయి. పిల్లలను బడికి పంపాలంటే 4 కి.మీల దూరంలోని నారాపల్లి లేదా తుంగోడు గ్రామాలకు పంపాల్సివస్తున్నది. తండాలో పాఠశాల ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. అడవి మార్గం నుంచి ఒంటరిగా పిల్లల్ని పంపలేక పోతున్నాం.

ఆయన ఇల్లే ఓ పండ్ల తోట

- అంబడిపూడిలో ఇంటి ఆవరణలోనే పలు రకాల పండ్ల మొక్కల పెంపకం
- వాతావరణం ప్రభావాన్ని అధిగమించి యాపిల్, కమల, ద్రాక్ష, ఉసిరి పెంపకం



ఏపుగా పెరిగిన యాపిల్



ఏపుగా పెరిగిన కమల





పాపారావు ఇంటి పెరడులో పెంచిన రకరకాల పండ్ల మొక్కలు (ఇన్‌సెట్లో) కాయలు కాచిన అరటి మొక్క


బల్లికురవ, జనవరి 3 : వాతావరణ ప్రభావాన్ని అధిగమించి ఇంటి ఆవరణలోనే వివిధ రకాల పండ్లమొక్కలు పెంచుతూ ఓ రైతు తన అభిరుచిని చాటుకుంటున్నారు. ఇంట్లోనే పండ్ల తోటను ఏర్పాటు చేసి పలువురి దృష్టిని ఆకర్షిస్తున్నారు. బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామానికి చెందిన రైతు గంగవరపు చిన్న పాపారావు వ్యవసాయ పంటలు లేక ఇంట్లోనే కిరాణా దుకాణాన్ని రెండేళ్లుగా నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో పండే పండ్లను పండించాలన్న ఉద్దేశంతో తన ఇంట్లోనే ఉన్న కొంత స్థలంలో మొక్కలను పెంచేందుకు శ్రీకారం చుట్టారు. చెన్నై నుంచి యాపిల్, కమల, ద్రాక్ష, ఉసిరి, నిమ్మ, మామిడి, దానిమ్మ, జామ, బొప్పాయి. అరటి, తమల పాకు, సపోటా, అల్లం వంటి మొక్కలతో పాటు ఎర్ర చందనం, టేకు, రోజ్‌ఉడ్ వంటి వివిధ రకాల మొక్కలను తెప్పించి ఇంటి పెరటిలోనే నాటాడు. మన నేలకు, వాతావరణానికి కొన్ని పండ్ల మొక్కలు పనికిరావని పలువురు సూచించినా పాపారావు మాత్రం పట్టించుకోలేదు. ఎలాగైనా పండ్ల మొక్కలు పెంచాలనే పట్టుదలతో వాటిని నాటి పండ్లు కాయించి విజయం సాధించాడు. ఇప్పటికే ద్రాక్ష, సపోటా, ఉసిరి, అరటి, బొప్పాయి. జామ మొ క్కలు కాయలు కాస్తున్నాయి. మిగిలిన మొక్కలు కూడా ఎంతో బాగా ఉండటంతో రైతు ఆనందానికి అవధులు లేవు. ఇంట్లో పచ్చని మొ క్కలతో ఆహ్లాదకరమైన వాతావరణానికి తోడు స్వచ్ఛమైన పండ్లు లభిస్తున్నాయని ఆయన వి వరించారు. పెరట్లోనే పలు రకాల ఆ కు కూరలు కూడా పెంచడంతో కూరగాయలు కూడా కొనుక్కునే అ వసరం లేకుండా పోయిందని రైతు తెలిపారు.



మామిడి చెట్టు



సపోటా చెట్టు



గుత్తుగుత్తులు కాచిన ద్రాక్ష

పండ్ల మొక్కల పెంపకం సంతృప్తిగా ఉంది



- గంగవరపు చిన్న పాపారావు, అంబడిపూడి, బల్లికురవ మండలం

పలు రకాల పండ్ల మొక్కల పెంపకం ఎంతో సంతృప్తిగా ఉంది. చెన్నై నుంచి మొక్కలను తెప్పించి నాటాను. ద్రాక్ష రెండు గంపలు కాసింది. ఉసిరి రెండు బస్తాలు కాశాయి. యాపిల్, కమల మొక్కలు కూడా బాగా పెరిగాయి. కాపు రావాల్సి ఉంది. ప్రభుత్వం పెరటి మొ క్కల పెంపకానికి రాయితీలు అందించాలి.

సంఘమిత్రలో విజయవంతంగా రివిజన్ నీ రీప్లేస్‌మెంటు శస్త్ర చికిత్స

ఒంగోలు నగరం, జనవరి 3 : స్థానిక దక్షిణ బైపాస్ సెంటర్‌లోని సంఘమిత్ర వైద్యశాలలో రివిజన్ టోటల్ నీ రీప్లేస్‌మెంటు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 66 సంవత్సరాల వృద్ధురాలికి ఆసుపత్రిలోని ఎముకలు కీళ్ల విభాగం వైద్యులు డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఆమెను సర్జరీ చేసిన మూడోరోజునే నడిచే విధంగా అత్యాధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సను నిర్వహించారు. ఆ వివరాలను బుధవారం ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరించారు. జిల్లాకుచెందిన సుబ్బాయమ్మ (66) మూడు సంవత్సరాల క్రితం తిరుపతిలో మోకాలు మార్పిడి చేయించుకున్నారు. ఆమెకు గత రెండు వారాల నుంచి విపరీతమైన నొప్పి వస్తోంది. ఆమె సంఘమిత్ర వైద్యులను సంప్రదించారు. వైద్యులు పరీక్షించి మళ్లీ శస్త్ర చికి త్సచేయాలని నిర్ణయించారు. అయితే సుబ్బాయమ్మ కుటుంబం పేదరికంలో ఉండటంలో ప్రభుత్వ సహాయం కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపరేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద సుబ్బాయమ్మకు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు.

సంఘమిత్ర అర్థోపెడిక్ వైద్యులు ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించటంతో ఆమె మూడోరోజునే నడుస్తూ తన పనులు తానేచేసుకోగలుగుతోంది. ఈ రివిజన్ టోటల్ నీ రీప్లేస్‌మెంటు జిల్లాలో మొట్టమొదటి సారిగా సంఘమిత్రలోనే నిర్వహించినట్లు వైద్యులు వివరించారు. అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించిన ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ పివి రవీంద్రారెడ్డిని సంఘమిత్ర మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తిరుమల రెడ్డి అభినందించారు. శస్త్ర చికిత్సకు సహకరించిన మత్తువైద్యులు, ఫిజియోథెరపీ వైద్యులను కూడా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తిరుమలరెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర వైద్యశాలలో వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు తక్కువ ఖర్చుతోనే ప్రధాన నగరాల్లో అందుబాటులో ఉండే వైద్య సేవలను అందిస్తున్నామన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘమిత్ర వైద్యులు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి, నేతలు

- టీడీపీ అధికార ప్రతినిధి జూపూడి
- 26 నుంచి పల్లెలకు తరలిరండి కార్యక్రమం

దళిత తేజం.. తెలుగుదేశం

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 3 : దళిత తేజం.. తెలుగుదేశం అనే నినాదంతో దళితుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని టీడీపీ అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు తెలిపారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జరుగుతున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమం ద్వారా అర్హులైన దళితులకు పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 230 కోట్లతో సబ్సిడీ రుణాలు, ఇన్నోవా కార్లు, ట్రాక్టర్లు అందజేసినట్లు తెలిపారు. తాజాగా దర్శిలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 8కోట్లు వ్యయంతో 70 ఎకరాల భూమిని కొనుగోలు చేశారన్నారు. 66 మందికి భూ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి ఏప్రిల్ 20 వరకు పల్లెలకు తరలిరండి ఆశయం అంబేద్కర్‌ది. ఆచరణ చంద్రబాబుది అనే నినాదంతో కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు.

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున రూ. 100 కోట్లతో అంబేద్కర్ స్మృతి వనంకు ముఖ్యమంత్రి విగ్రహ ప్రతిష్ఠ చేస్తారని తెలిపారు. ప్రతి జిల్లాలో రూ. 25 కోట్లతో ఆస్టా (అంబేద్కర్ స్టడీ సర్కిల్స్) ఏర్పాటు చేసి, ఐఎఎస్, ట్రిపుల్ ఐటీ, సాంస్కృతికం, విభిన్న కళారంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విలేఖరుల సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మూరి రవిచంద్ర, ఎస్సీసెల్ నాయకులు పాల్గొన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియొనెల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బానీ(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబొరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?
ఎ) లిబియా బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి హర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటినో చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహీం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఉద్యోగాలు

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్‌ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన V ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినప్పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.

4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది

2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.

3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు

4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.

7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.

8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6 ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ది అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...

1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.

2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.

3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది

2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.

3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది

4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది

5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

ఎర్రగొండపాలెం

విద్యార్థులకు అవగాహన

పెద్దారవీడు, జనవరి 3: వైడి పాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా సమత సొసైటీ కార్యకర్త పీవీ నారాయణమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు జండర్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జండర్ ప్రాముఖ్యతను తెలియజేశారు. చిన్న వయస్సులోనే వి వాహాలు చేసుకోకూడదన్నారు

సంక్షిప్తం



భక్తిశ్రద్ధలతో ఇరుముడి వేడుకలు

పెద్ద దోర్నాల, జనవరి 3: స్థానిక శ్రీ హరిహర పుత్రదేవాలయంలో బుధవారం ఇరుముడి కార్యక్రమ వేడుకలు అత్యంతభక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నలభైఒక్కరోజులు కఠిన నియమనిభంధనలతో ఉపవాసదీక్ష భూని అయ్యప్ప స్వామి సేవలోనే తన్మయత్వంచెంది,ధీక్షాకాలం పూర్తి కాగానే శబరిమళైకి తరలి వెళ్ళి స్వామి దర్శనం గావించుకునేందుకు ఇరుముడి గావించుకున్నారు.గురుస్వామి దేసు.వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామియేశరణం అయ్యప్ప అంటూ ప్రత్యేక పూజలు చేశారు. శబరిమళైకు తరలివెళ్తున్న స్వాములను కుటుంబసభ్యులు,స్నేహితులు, బంధువులు ఆత్మీయంగా సాగనంపారు. కార్యక్రమంలో స్వాములు బొగ్గరపు చంద్రశేఖర్, టి.ప్రసాద్,గోనుగుంట్ల సుబ్బారావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

త్రిపురాంతకం, జనవరి 3: మండలంలోని ఎస్.పాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊట్ల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, విద్యా కమిటి ఛైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీలను ఆదుకోవాలి

త్రిపురాంతకం, జనవరి 3: రైతులకు గిట్టుబాటు ధరలు లేక వలసలు వెళ్తున్నారని రైతు కూలీలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపాధి హామి పథకం ద్వారా పనులు కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలను అధికార పార్టీకే కాకుండా సామాన్య ప్రజలందరికి అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పంట నష్టపరిహారాన్ని నష్టపోయే రైతులందరికీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇది సంక్షేమ ప్రభుత్వం

8 **జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు**

త్రిపురాంతకం, జనవరి 3: ఇది సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు అన్నారు. 5వ విడత జన్మభూమి - మా వూరు కార్యక్రమంలో భాగంగా రెండవరోజు మండలంలోని జి.ఉమ్మడివరం, ముడివేముల, డీవీఎన్ కాలనీలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కులమత, రాజకీయాలకతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. గ్రామాలలలో మౌలిక వసతులల కల్పనకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి కుటుంభం సంతోషంగా జీవించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో అనేక పథకాలు ప్రవేశపెట్టామన్నారు. ప్రతి పేదకూ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే అంతిమ లక్ష్యమని డేవిడ్‌రాజు పేర్కొన్నారు. నియోజకవర్గ నోడల్ అధికారి జబ్బార్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా పథకాలను చేరవేస్తామన్నారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ పోలప్ప, మండల ప్రతేకాధికారి చినబాబు, ఎంపీడీవో కె.మాణిక్యరావు, తహసీల్దారు జయపాల్, మండల టీడీపీ అధ్యక్షుడు సీతారామయ్య, వైస్ ఎంపీపీ కె.మాధవి, నాయకులు దేవినేని చలమయ్య, జయప్రకాష్, గురవయ్య, వి.ఆంజనేయులు, మార్క్ రాజు, వి.రఘురాములు, సర్పంచ్‌లు సుదర్శనం, ప్రసాద్, ఏఈఈలు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : పరిసరాలు శుభ్రంగా ఉంచితే అంటువ్యాధులు వ్యాప్తి చెందవని, ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా సిద్ధం చేయాలని గ్రామస్తులను జన్మభూమి ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి అన్నారు. మురారిపల్లెలో బుధవారం జరిగిన గ్రామసభకు తహసీల్దార్ ఎం.రత్నకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం పలువురికి సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ కేశవభట్టు, సర్పంచ్ పెద్దరాజయ్య, సాగునీటి సంఘ అధ్యక్షుడు మారం నారాయణరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యుడు అంజిరెడ్డి, డాక్టరు కృష్ణనాయక్, వీఆర్వో వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు భూ లక్ష్మి, కె.బేబిరా ణి, అచ్చమ్మ, బాలిబాయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

దాతలు ఉదార స్వభావంతో పాఠశాలలఅభివృద్ధికి సహకారం అందించి బడిరుణం తీర్చుకోవాలని తహసిల్దారు యం.రత్నకుమారి అన్నారు. వేగినాటికోటయ్యనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జన్మభూమి గ్రామసభ ఏర్పాటుచేసి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా శారూన్ బీఈడీ కాలేజీ విద్యార్థినులు జె.దుర్గాభవానీ, బి.అంజలిదేవి, అంజనీ కుమారి ఆదెమ్మ నాలుగు కుర్చీలు పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో తహసీల్దారు రత్నకుమారి, ఎంఈవో ఆంజనేయులు, ఏఆర్ఐ కేశవభట్టు, హెచ్ఎం జె.వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువేందుకే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ రమణారావు అన్నారు. బుధవారం సుంకేసుల, పుచ్చకాయలపల్లి గ్రామాలలో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్‌చార్జి తహసీల్దార్ రమణారావు మాట్లాడుతూ అ ర్హులైన వారందరు ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందటం కోసమే జన్మభూమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సుంకేసుల, పుచ్చకాయలపల్లి గ్రామాలకు 89 రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సీడీపీవో రమిజాభాను ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం అధికారులు నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ఆర్ఐ బ్రమరాంబ, వ్యవసాయ శాఖాధికారి బుజ్జిబాయి, హౌసింగ్ ఏఈ నిరీక్షణబాబు, పశువైద్యాధికారి అరుణ్ కుమార్, ఏపీవో సుజాత, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర నాయక్, సర్పంచ్‌లు అనుముల వెంకట రమణ, కోలగట్ల వెంకట లక్ష్మమ్మ, ఎంపిటిసి అ వుకు మల్లేశ్వరి, మాజీ ఎంపిపి చంద్రగుంట్ల నాగేశ్వరరావు, సహదేవుడు, మల్లారెడ్డి, వీరారెడ్డి, సర్వేయర్ గురవయ్య పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ ఎంవీ ప్రభాకర్ అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గంటవానిపల్లె, యగవల్లిలో జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జయచంద్రారెడ్డి, తహసీల్దారు వేణుగోపాల్, డీడీహెచ్ మహేశ్వరుడు, ఎంఈవో మస్తాన్‌నాయక్, పశువైద్యాధికారి నందన, వైద్యాధికారులు షరీఫ్, రసూల్, విద్యుత్ శాఖ ఏఈ సురేష్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బ్రమరాంబికాదేవి, హౌసింగ్ ఏఈ సావిత్రిబాతయి, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ పోలురాజు, ఏపీఎం అజయ్, ఏపీవో అన్నపూర్ణ, ఈవోఆర్డీ సుదర్శనం, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, సుబ్బమ్మ, డీఆర్వో ప్రసాద్‌రెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు కాశీనాయక్, లూకయ్య, వీఆర్వోలు గాలయ్య, నాగేశ్వరరావు, చలమారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

భవన కార్మికులకు స్టైఫండ్ మంజూరు చేయాలి

ఎర్రగొండపాలెం, జనవరి 3 : ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మం డలాలలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో 2017 ఆగస్టులో శిక్షణ పొందారని ఇప్పటికీ 450 మంది కార్మికులకు స్టైఫండ్ మంజూరు చేయలేదని బుధవారం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్టైఫండ్ మంజూరు చేయాలని, జిల్లా కార్మిక శాఖ కమిషనర్ స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఏ.యోగయ్య, కార్యదర్శి దాసరి మల్లికార్జున, సీపీఐ నాయకులు టీసీహెచ్.చెన్నయ్య, కేవీ కృష్ణగౌడ్, ఎం.చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

పెద్దారవీడు, జనవరి 3: మాదిగలకు రిజర్వేషన్ కల్పించి జరగబోయే పార్లమెంట్ సభలలో ఎస్సీ వర్గీకరణ ఆంధ్రా, తెలంగాణలో బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హనుమాన్‌జంక్షన్(కుంట) సమీపంలో రో డ్డుపై నిరసనలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగను అ రెస్టు చేయడాన్ని ఖండించారు. ఢిల్లీకి అఖిల పక్షంను పంపించి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆ మోదంప చేయాలని కోరారు. మాదిగలను అక్రమంగా అరెస్టులు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకాల శ్రీనివాసులు మాదిగ, ఉ ప్పలపాటి నాగయ్య, జడ్డా అబ్రహం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు ఫ్యాన్లు అందజేత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: తర్లుపాడు రోడ్డులోని బీసీ బాలుర వసతి గృహానికి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పీవీ కృష్ణారావు నాలుగు ఫ్యాన్లను బుధవారం వార్డెన్ శ్రీశైలం రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్ద దోర్నాల, జనవరి 3: సావిత్రీబాయి పూలే విద్యాభివృద్ధికి చేసిన సేవలు అనిర్వచనీయమని సర్పంచి మరియమ్మ అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో సావిత్రీభాయీపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఈవో మస్తాన్ నాయక్ మాట్లాడుతూ దేశంలో అనేక కట్లుబాట్ల మధ్య వంటింటికే పరిమితమయిన మహిళలకు ఆడ,మగ అంటూ వివక్షలకు తిలోధకాలిస్తూ మొట్టమొదటి ఉఫాధ్యాయినిగా విధులుచేపట్టి అందరికీ ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు. ఆమె అడుగుజాడల్లో నడిచి ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష్య, కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, వర్ధన్, యూటీఎఫ్ నాయకులు షరీఫ్, ఏసురత్నం, శ్రీదేవి, సుధాకుమారి, తులసి, సుధారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బుధవారం సావిత్రిబాయిపూలే 187వ జయంతి నిర్వహించారు.

ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సుభాన్, యం. త్యాగరాజు, టి.పి. వెంకటేశ్వర్లు, ప్రసన్నాదేవి, సుగుణలత, డి.మం త్రునాయక్, వి. నాగరాజు పాల్గొన్నారు.

సావిత్రిభాయ్ పూలే అవార్డు అందుకున్న వరలక్ష్మమ్మ

పొదిలి, జనవరి 3: పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దోర్నాల వరలక్ష్మమ్మ ప్రతిష్టాత్మకమైన సావిత్రిబాయ్ పూలే అవార్డును అందుకున్నారు. బుధవారం ఆంధ్ర యూనివర్శిటీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదగా వరలక్ష్మమ్మ అవార్డు అందుకున్నారు.



అధికారులు సమన్వయంతో పనిచేయాలి

8 ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

పొదిలి, జనవరి 3: అధికారులు సమన్వయంతో పని చేసి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం అక్కచెరువులో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరికీ న్యాయం చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అక్కచెరువు గ్రామంలో నీటికోసం నానా ఇబ్బందులు పడుతున్నామని, గతంలో రోజుకు 12 ట్యాంకర్ల నీరు సరఫరా జరుగుతుందని, ప్రస్తుతం 6 ట్యాంకర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లరెడ్డి పలువురు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి గ్రామాల్లో నీటిసమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నీటిసమస్య లేకుండా చూస్తానన్నారు. జువ్వలేరులో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ పి.విద్యాసాగరుడు మాట్లాడుతూ ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అక్కచెరువులో 45, జువ్వలేరులో 60 దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంపీపీ కె.నరసింహారావు, జెడ్పీటీసీ వి.సాయిరాజరాజేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె పెదబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు వై.వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు వాకా వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి, పశువైద్యాధికారి పి.వేణు, డిప్యూటీ తహసీల్దార్ జానీబేగ్, ఏఈలు ప్రసాద్, నారాయణరెడ్డి, ఏఓ శ్రీనివాసరెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ కళ్యాణి, వైద్యాధికారిణి షాహిదా, మండల వైసీపీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో... ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నదని నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి రామ్ కుమార్ అన్నారు. స్థానిక 4,5,6,7 వార్డులలో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మాట్లాడుతూ నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున, జన్మభూమి ప్రత్యేక అధికారి సుధ, కమిషనర్ షేక్ ఫజులుల్లా, జన్మభూమి పరిశీలకులు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనకనమిట్లలో... ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని సిద్దవరం, చింతగుంట, వద్దిమడుగు, గరిమినపెంట గ్రామాలలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, తహసీల్దార్ జ్వాలా నరసింహ, ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచ్‌లు బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఏదుపాటి వెంకటలక్ష్మి, నారాయణచౌదరి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఎంఈవో డాంగే, పీఆర్ ఏఈ పాములు, డాక్టర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడులో... ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ పులివేముల ఏసుదాసు అన్నారు. మండలంలోని గొల్లపల్లి, మీర్జపేటలో బుధవారం జన్మభూమి- మా ఊ రు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పాకాల కొండయ్య, మండల ప్రత్యేక అధికారి కె. సుదర్శనరాజు, ఎంపీడీవో శ్రీకృష్ణ, తహసీల్దార్ బి.వి. భాస్కరరెడ్డి, వైద్యాధికారి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

టీసీఎస్ మైక్రో డిగ్రీలో శ్రీ సాధన విద్యార్థుల ఉత్తీర్ణత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: పట్టణంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు ఐ.టి. రంగంలో ప్రతిష్టాత్మకమైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో మైక్రో డిగ్రీ ఆన్‌లైన్ పరీక్షలో 15 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు ప్రేరేపిస్తూ టీసీఎస్ మైక్రో డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి ప్రాథమిక వ్రాత పరీక్షలో మినహాయింపు ఇస్తుందని, ఈ ధ్రువపత్రంతో నేరుగా ఐటీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు వెళ్ళవచ్చన్నారు. దేశంలోనే డిగ్రీ కళాశాల విద్యార్థులకు తొలిసారిగా జరిగిన ఎంపిక ప్రక్రియలో తమ విద్యార్థులు ఉత్తీర్ణులు కావటం గర్వకారణమన్నారు. డైరెక్టర్లు వి.ఆర్.కె ప్రసాదు, యం.వి.కృష్ణారెడ్డి, జివెల్ రమేష్ బాబు, రాజగోపాల్ రెడ్డి తదితరులు అభినందించారు.



ఉత్తీర్ణులైన విద్యార్థులతో ప్రిన్స్‌పాల్ డాక్టర్ కె.మధుసూదన్, డైరెక్టర్లు

సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ మిర్జా షంషీర్ అలిబేగ్ అన్నారు. స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బి.టెక్ ఫైనల్ విద్యార్థులకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల శిక్షణ శిబిరం నిర్వహించారు. పరిశ్రమల నిర్వహణలో మెళకువలు ఏపీయస్‌యస్‌డీసీ జిల్లా మేనేజర్ షేక్ మీరావలి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీధర్, శిక్షకులు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షంషీర్ అలిబేగ్

జార్జి కళాశాలలో జాతీయ స్థాయి వర్క్ షాపు

మార్కాపురంవన్‌టైన్, జనవరి 3: జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాపు గురువారం ప్రారంభమవతుఉన్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఈశ్వరరావు బుధవారం తెలిపారు. డేటాసైన్స్, పైథాన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై వర్క్ షాప్ జరుగుతుందని, ముఖ్య అతిథిగా హైదరాబాదుకు చెందిన డాక్టర్ ఎన్.వి.గణపతి రావు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే డాక్టర్ ఎ.సురేష్‌లు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా ఎల్వీ ప్రసాదు వైద్యశాల వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న వైద్యశాల సిబ్బంది

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: పట్టణంలోని సుధాకర్ శ్రీకాంత్ రావి ఐ సెంటర్, యల్.వి. ప్రసాదు ఐ ఇనిస్టిస్యూట్ మార్కాపురం శాఖ 10వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్.వి ప్రసాదు వైద్యశాలలో అందిస్తున్న కంటి సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా తర్లుపాడు మాజీ ఎంపిపి గాయం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో ఎల్.వి ప్రసాద్ వైద్యశాల ద్వారా అందిస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరమన్నారు. అత్యంత ప్రశంసనీయమైన సేవలు అందించిన ఉద్యోగి నాయబ్ సయ్యద్ రజాక్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయకులు చెరుకూరి శ్రీనివాస చౌదరి, డాక్టర్ నిఖిల్ గాంధీ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ డివి కృష్ణారెడ్డి, ఎపి అడ్మిస్ట్రినేటర్ వాసుబాబు, డాక్టర్ సిద్దార్థ్ దీక్షిత్, డాక్టర్ వర్షారాధి తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీల ద్వారా పౌష్టికాహారం

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: అంగన్ వాడీల ద్వారానే పౌష్టికాహారం అందుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక అన్నారు. స్థానిక 6వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముగ్గురు బిడ్డల తల్లి నాగలక్ష్మిని అభినందించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక అధికారి రామ్ కుమార్, అర్బన్ సీడీపీవో లక్ష్మిదేవి, కమిషనర్ ఫజులుల్లాలు తల్లిని అంగన్ వాడీ కార్యకర్తను అభినందించారు.

నేడు సీజీఎస్టీ కార్యాలయం ప్రారంభం

మార్కాపురం, జనవరి 3: కంభం రోడ్డులోని లక్ష్మీ విలాస్ బ్యాంక్ పైన గురువారం సిజియస్‌టి మార్కాపురం రేంజ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు సెంట్రల్ ట్యాక్స్ సూపరింటెండెంట్ డి.వెంకట రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు పొదిలిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

పొదిలి, జనవరి 3: పొదిలి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్వహణ పనుల కారణంగా గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రసాద్ బుధవారం తెలిపారు. విశ్వనాథపురం, పాతూరు ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

సీతానాగులవరంలో ముగ్గుల పోటీలు

తర్లుపాడు, జనవరి 3: మండలంలోని సీతానాగులవరంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు షటిల్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో 20 మంది ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె. చిన్న తిరుమలయ్య, ఎంపీటీసీ గోపినాధ్ చౌదరి, వీఆర్వో శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న భీమా నగదు అందజేత

తర్లుపాడు, జనవరి 3: తర్లుపాడుకు చెందిన షేక్ చిన్న మౌలాలి మంగళవారం రాత్రి మృతి చెందటంతో చంద్రన్న భీమా పథకం కింద మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల నగదును బుధవారం ఎంపీటీసీ సభ్యుడు అక్బర్ వలి అందజేశారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు డీకేఎం రఫీ డిమాండు చేశారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద భోజన విరామం సమయంలో బుధవారం నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంఘీభావంగా రెగ్యులర్ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు షేక్ పెద్దబాష, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



క్యాలండర్ ఆవిష్కరణ

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: కాపు టీచర్స్ వెల్ఫేర్ అ సోసియేషన్(కాట్వా) ఆధ్వర్యంలో స్థానిక విహారి గ్రాండ్ ఇన్‌లో కాట్వా క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాట్వా జిల్లా ఉపాధ్యక్షులు జి.పి. రామయ్య మాట్లాడుతూ పేద కాపు విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇస్తామన్నారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ కాపు సామాజిక వర్గ భవనానికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అందె నాసరయ్య, ఆడిటర్ టి.సత్యనారాయణ, వైద్యులు వంశీ కృష్ణ, కిరణ్, కాట్వా నాయకులు బిపిఆర్ విఠల్, ఐ.వినోద్, బండి రాజా రమేష్ బాబు, శ్రీనివాసులు, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనుపమ

ప్రథమ చికిత్సపై అవగాహన

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 3: విద్యార్థులు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని ఎన్ఆర్ఐ ట్రస్ట్ వైద్యురాలు డాక్టర్ గొట్టెముక్కల అనుపమ అన్నారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర రాధిక, డాక్టర్ ప్రశాంతి, ప్రధానోపాధ్యాయురాలు కె. శర్వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

మార్కాపురం

సాయిబాలాజీ - హలో
జగదీశ్వరీ - టైగర్ జిందా హై
విజయ - ఆక్సిజన్
శ్రీనివాస - ఎంసీఏ
రాధాకృష్ణ - ఇ ఈ
విశ్వేశ్వర - 10

పొదిలి

వెంకటేశ్వర - హలో
హరికృష్ణ - ఒక్క క్షణం
హరికృష్ణ - ఎంసీఏ

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला



రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : నిచ్చెన

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



జన్మభూమికి మిశ్రమ స్పందన

ఒంగోలు,జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి మిశ్రమ స్పందన లభిస్తోంది. ఊరూరా నిర్వహిస్తున్న సభలకు అటు అధికారులు, ఇటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు హాజరవుతుండగా ముఖ్యనేతలు పాల్గొనే చోట మాత్రమే జనం హాజరు అధికంగా ఉంటోంది. మిగిలిన చోట్ల అంతంతమాత్రంగానే కన్పిస్తోంది. ముఖ్య ప్రజాప్రతినిధులంతా తమ ప్రాంతాల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా భారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు అందిస్తున్నారు.

రెండ్రోజుల్లో 272 సభలు

జిల్లాలో మొత్తం 1028 గ్రామ పంచాయతీలు, 225 మునిసిపల్ వార్డులు కలిపి 1263 గ్రామ సభల నిర్వహణకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మండల, మున్సిపల్ అధికారుల బృందాల పర్యవేక్షణలో ఈ గ్రామ సభలు జరుగుతున్నాయి. మండలానికి రెండు అధికారిక బృందాలు ఏర్పాటు చేయగా రోజుకు ఒక్కో బృందం కనీసం ఒక గ్రామ సభ నిర్వహిస్తోంది. కొన్ని పెద్ద మండలాల్లో రెండు సభలకు కూడా హాజరవుతున్నారు. పట్టణాల్లో అయితే రోజుకు రెండు నుంచి ఐదు వార్డుల్లో సభలు నిర్వహిస్తున్నారు. అలా తొలి రెండ్రోజుల్లో 224 గ్రామ, 48 మునిసిపల్ వార్డులు కలిపి 272 సభలు పూర్తయ్యాయి. అందులో మంగళవారం 109 గ్రామ, 23 మునిసిపల్ వార్డుల్లో జరగ్గా, రెండో రోజైన బుధవారం 115 గ్రామ, 25 మునిసిపల్ వార్డుల్లో సభలు నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ, జిల్లాకు చెందిన మంత్రి శిద్దా శిద్దా రాఘవరావు బుధవారం వేర్వేరు చోట్ల సభలకు హాజరయ్యారు. మంత్రి శిద్దా రాఘవరావు కొండపి నియోజకవర్గ పరిధిలోని ఊళ్ళపాలెంలో జరిగిన సభలో ఎమ్మెల్యే స్వామితో కలిసి పాల్గొన్నారు. మంత్రి పొంగూరు నారాయణ చీమకుర్తి నగర పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనగా ఎమ్మెల్సీ కరణం బలరాం, వైసీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్‌విజయకుమార్, కలెక్టర్ వి. వినయ్‌చంద్ హాజరయ్యారు. వైసీపీకి చెందిన మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పొదిలి మండలం అక్కడ చెరువులో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు నాగులుప్పలపాడు మండలం బి. నిడమానూరులో జరిగిన సభలో పాల్గొన్నారు.

చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ చీరాల పట్టణంలోనూ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మార్టూరులోనూ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నగర పంచాయతీలోనూ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని కమ్మపాలెంలో జరిగిన సభలో పాల్గొన్నారు. కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు మన్నేటికోటలో కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబురావు సి.ఎస్.పురం మండలం అరివేములలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పొదలకుంటపల్లిలో, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే డేవిడ్‌రాజు జి. ఉమ్మడివరం, ముడివేములలో జరిగిన సభలకు హాజరయ్యారు. జిల్లా అధికారులు, నియోజకవర్గ సమన్వయ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లంతా ఆయా ప్రాంతాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. కాగా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనే కార్యక్రమాలలో జనం హాజరు బాగానే ఉంటోంది. కొన్ని చోట్ల పండుగ వాతావరణం కనిపిస్తోంది. కేవలం స్థానిక అధికారులు మాత్రమే పాల్గొనే చోట ప్రజల భాగస్వామ్యం స్వల్పంగా ఉంటోంది. ఈసారి జన్మభూమిలో ప్రతి గ్రామంలో సాయంత్రం చర్చా వేదికలు, సీఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయగా ఎక్కడా చర్చలు జరుగుతున్న దాఖలాలు లేవు. సీఎం ప్రసంగం వీక్షించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసినా ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.

నిరసనలు.. నిలదీతలు

జన్మభూమి సభల్లో అక్కడక్కడా నిరసనలు, నిలదీతలు కూడా ఎదురవుతున్నాయి. బుధవారం మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్న సభలో అక్కడి టిడిపి ముఖ్యనేత అయిన కాట్రగడ్డ రమణయ్య సుబాబుల్ ధరల సమస్యపై మంత్రిని నిలదీసినంత పనిచేశారు. కనిగిరి నగర పంచాయతీలోని శంఖవరం సభలో అధికారులు నీటి సమస్యను ఏకరువు పెడుతూ ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాళ్లూరు మండలం శివరాంపురంలో టీడీపీలో ఉన్న గ్రూపు విభేదాలు బహిర్గతమయ్యాయి. టీడీపీకి చెందిన ఎంపీటీసీ స్థానికంగా అభివృద్ధి పనులకు సహకరించడం లేదంటూ సుమారు గంట పాటు కొందరు సభను అడ్డుకున్నారు. కంభం మండలం జంగంగుంట్లలో పంట నష్టపరిహారంపై రైతులు అధికారులను నిలదీశారు. రాచర్ల మండలం గుడిమెట్టలో రేషన్ కార్డుల సమస్యపై మహిళలు నిరసన తెలిపారు.



విద్యార్థుల తల్లిదండ్రులకు స్కాలర్‌షిప్పు పత్రాలు అందజేస్తున్న జడ్పీ చైర్మన్ హరిబాబు


చక్రాయపాలెంలోని చేపల చెరువులో తేలియాడుతున్న కోళ్ల వ్యర్థాలు

ప్రాణాలతో చెలగాటం

అద్దంకి/బల్లికురవ, జనవరి 3 : అద్దంకి, బల్లికురవ మండలాల్లోని చేపల చెరువుల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగించడంతోపాటు, కలుషిత నీటిని సమీపంలోని తాగునీటి చెరువులు, వాగులకు వదులుతున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆవైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

అద్దంకి, బల్లికురవ మండలంలో చేపల చెరువులు అధికంగా ఉన్నాయి. వీటిలో చక్రాయపాలెం, వి. కొప్పెరపాడు ప్రాంతాల్లో చేపలకు ఆహారంగా కోళ్ల వ్యర్థాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ బరువు ఉన్న చేపలు వచ్చేందుకు ఈ విధంగా చేస్తున్నారు. ప్రతి ఆదివారం కోళ్ల వ్యర్థాలైన కాళ్ళు, తలలు, చర్మం తదితరాలను చికెన్ సెంటర్ల నుంచి సేకరించి చెరువుల వద్దకు తరలిస్తున్నారు. వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాండీలో ఉడకబెట్టి చేపలకు వేస్తున్నారు. వారం రోజులపాటు ఈ వ్యర్థాలను ఉపయోగిస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి తోడు కోళ్ల మాంసంను చేపలు తిన్న తరువాత ఈకలు, కాళ్ళు, తదితర వ్యర్థాలు నీళ్లపై తేలుతున్నాయి. చేపల చెరువుల్లో నీరు కలుషితమైన తరువాత దాన్ని బయటకు వదులుతున్నారు. ఆసమయంలో కూడా జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆ నీరు సమీపంలోని వాగులు, తాగునీటి చెరువులకు చేరుతోంది. అలాంటి నీటిని కొన్ని పంచాయతీల్లో నేరుగా సరఫరా చేస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చక్రాయపాలెం, వి. కొప్పెరపాడు వద్ద ఉన్న చేపల చెరువుల నీరు మొత్తం భవనాసి చెరువుకు చేరుతోంది. భవనాసి నీటిని అద్దంకి పట్టణానికి నీటి సరఫరా చేసేందుకు గుండ్లకమ్మ నదిలోని ఊట బావులకు విడుదల చేస్తున్నారు. దీంతో అధికారులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

వ్యాధుల బారిన ప్రజలు

చెరువులు ఉన్న గ్రామాలలోని ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారు. కలుషిత నీటితో పాటు, కోళ్ల వ్యర్థాలతో పెరిగిన చేపలు తినడం కూడా ఇందుకు కారణమని వైద్యులు చెప్తున్నారు. అదేవిధంగా చేపల చెరువుల సమీప గ్రామాల ప్రజలు తమ పశువులను వాగులకు తోలుకెళ్తుండటంతో ఆ నీటిని తాగి పశువులు కూడా అస్వస్థతకు గురవుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చేపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలు వినియోగించకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి భద్రతకు రూ. 2024 కోట్లతో ప్రతిపాదనలు

వెల్లడించిన కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : జిల్లాలో ప్రతి ఒక్కరికీ తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ. 2024 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. స్థానిక క్యాంపు కార్యాలయంలలో బుధవారం రాత్రి ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వినయ్‌చంద్ ఈ మేరకు వెల్లడించారు. ప్రతిపాదనలపై నియోజకవర్గాల వారీ చర్చించి ఎమ్మెల్యేల అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రతి ఒక్కరికి రోజుకు 70 లీటర్ల మంచి నీటిని సరఫరా చేయాలని సంకల్పించిందన్నారు. అందుకోసం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రతిపాదనలు కోరిందన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని 2303 ఆవాసా ప్రాంతాల్లో 542 పనులు చేపట్టేందుకు రూ. 2024.54 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. వీటిపై ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా తెలుసుకొని ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ సమావేశంలో అద్దంకి, కందుకూరు, కొండపి, సంతనూతలపాడు, గిద్దలూరు, కనిగిరి, పర్చూరు, ఎర్రగొండపాలెం శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, డాక్టర్ స్వామి, ఆదిమూలపు సురేష్, ముత్తుముల అశోక్ రెడ్డి, కదిరి బాబురావు, ఏలూరి సాంబశివరావు, పాలపర్తి డేవిడ్ రాజు, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్ కుమార్ ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి, ఈఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ త్రిశంకుస్వర్గం

ఒంగోలు విద్య, జనవరి 2 : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పరిస్థితి గందరగోళంగా మారింది. పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా సినిమా వ్యాపారం చేయడం, అవినీతి ఆరోపణలు, అనంతరం విచారణలు, ఆతర్వాత జరిగిన పరిణామాలతో సంస్థ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఆరు నెలలుగా సిబ్బందికి వేతనాలు కూడా అందని దుస్థితి నెలకొంది. నిధుల దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌సీఎస్ మురళి ఆదేశించినప్పటికీ ఆదిశగా అధికారులు కదలకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కమిషనర్ ఉత్తర్వులు బేఖాతరు

నిబంధనలకు విరుద్ధంగా డీసీఎంఎస్ నిర్వహించిన సినిమా వ్యాపారం, ఇతర అవకతవకలపై సహకార సంఘాల చట్టం సెక్షన్ 51 ప్రకారం సమగ్ర విచారణ చేపట్టిన విచారణాధికారి సిహెచ్. పురుషబాబు ఆర్‌సీఎస్‌కు నివేదిక అందజేశారు. దాని ప్రకారం చర్యలు తీసుకోవాలని కమిషనర్ సెప్టెంబరు 22వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. సొసైటీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారి నుంచి వెంటనే ఆ మొత్తాలను 18 శాతం వడ్డీతో వసూలు చేయాలని అందులో సూచించారు. సహకార సంఘాల చట్టం సెక్షన్ 34 ప్రకారం పాలక వర్గాన్ని రద్దు చేయాలని కూడా కమిషనర్ ఆదేశించారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తుల ఆస్తులను గుర్తించి వాటిని సహకార సంఘాల చట్టం సెక్షన్ 73 ప్రకారం కండిషనల్ అటాచ్‌మెంట్ చేయాలని కూడా సూచించిన కమిషన్ ఆ పనిని సంఘ బిజినెస్ మేనేజర్‌కు అప్పగించారు. అయితే వీటిలో ఒక్కదానిపై కూడా చర్యలు కరువయ్యాయి. కనీసం పాలక వర్గ సభ్యులకు నోటీసులు కూడా జారీ చేయలేదు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిని ప్రాసిక్యూట్‌కు కమిషనర్ ఆదేశించినా అధికారుల నుంచి స్పందన కరువైంది.

స్తంభించిన కార్యకలాపాలు

డీసీఎంఎస్‌పై విచారణలో భాగంగా విచారణాధికారి పురుషబాబు సంస్థ రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకొని తన ఆధీనంలో ఉంచుకున్నారు. రికార్డుల పరిశీలన అనంతరం నివేదికను తయారు చేసి కమిషనర్‌కు అందజేశారు. జూన్‌లోనే సొసైటీ రికార్డులను విచారణాధికారి స్వాధీనం చేసుకోవడంతో అప్పటి నుంచి సొసైటీ వ్యాపార లావాదేవీలన్నీ నిలిచిపోయాయి. చెల్లింపులు కూడా స్తంభించిపోయాయి. విచారణాధికారి నివేదికలను సమర్పించిన నేపథ్యంలో ఆయన నుంచి సంఘం రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డీసీవోకు ఆర్‌సీఎస్ సూచించారు. అవసరానికి తగినట్లు ఆ రికార్డులను వినియోగించుకోవాలని కూడా తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఆ రికార్డులను ఇప్పటికీ డీసీవో ఇంకా స్వాధీనం చేసుకోలేదని తెలుస్తోంది. ఫలితంగా సొసైటీలో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. డీసీఎంఎస్ తరపున సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లకు సంబంధించి రూ. 50 లక్షలు సంస్థ ఖాతాకు జమయ్యాయి. ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసిన వ్యక్తులకు అందజేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఇటీవల ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసిన వారు మీకోసంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు కూడా చేశారు.

ఆరు నెలలుగా నిలిచిపోయిన సిబ్బంది వేతనాలు

డీసీఎంఎస్ సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాల చెల్లింపు నిలిచిపోయింది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. డీసీఎంఎస్‌లో ప్రస్తుతం బిజినెస్ మేనేజర్ రాజశేఖరరెడ్డి, గుమస్తాలు రవి, రామచంద్రరావులు పనిచేస్తున్నారు. వీరికి గత ఏడాది జూన్ నుంచి జీతాలు లేవు. వీరు పలు మార్లు డీసీవోను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గత నెల 29న ఒంగోలు వచ్చిన ఆర్‌సీఎస్‌ను కలిసి విన్నవించారు. సంక్రాంతి నాటికైనా జీతాలు ఇవ్వకపోతే పండుగ పూట తమ కుటుంబం పస్తులు ఉండాల్సి వస్తుందని వారు వాపోతున్నారు.

చైర్మన్ రాజీనామా లేఖ అందలేదట!

డీసీఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వరరెడ్డి తన పదవికి సెప్టెంబరు 20న రాజీనామా చేశారు. అందుకు సంబంధించిన లేఖను ఆర్‌సీఎస్‌కు పంపారు. దాని నకలును ఇక్కడి జిల్లా సహకార అధికారి కార్యాలయంలో అందజేశారు. అయితే డిసెంబరు 29న ఒంగోలు వచ్చిన ఆర్‌సీఎస్ మురళి డీసీఎంఎస్ చైర్మన్ రాజీనామా లేఖ తనకు అందలేదని స్పష్టం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఆటోడ్రైవర్లు లైసెన్స్‌లను క్రమబద్ధీకరించుకోవాలి

ఎంవీఐ కృష్ణారావు

చీరాల, జనవరి 3 : ఆటోడ్రైవర్లు అర్హులైన వారు తమ లైసెన్స్‌లను ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌లుగా క్రమబద్ధీకరించుకునేందుకు ప్రత్యేకంగా ఓ అవకాశం కల్పిస్తున్నట్లు మోటారువెహికల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.కృష్ణారావు తెలిపారు. చీరాల ఎంవీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజుకు 21సంవత్సరాలు వయస్సు నిండి ఉండి డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉన్న వారు తమ లైసెన్స్‌లను ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌గా క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. అందుకు ఫారం-2, ఫారం-1ఏలో మెడికల్ సర్టిఫికెట్, లైసెన్స్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు చదువుకున్నట్లు సెల్ఫ్‌అఫిడవిట్ అందజేయాల్సి ఉంటుందన్నారు. సెల్ఫ్ అఫిడవిట్ ఫారాలు కార్యాలయం వద్దనే అందుబాటులో ఉంటాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని, ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. అంతేగాకుండా పోస్టల్ ద్వారా కార్డులు పంపే విధానంలో ఏర్పడిన అంతరాయం వల్ల సంబంధీకులకు కార్యాలయం పనిదినాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల లోపు కార్డులు నేరుగా అందజేస్తామన్నారు.


మాట్లాడుతున్న ఎంవీఐ కృష్ణారావు

ఎన్‌ఎస్‌పీ అద్దంకి డివిజన్ ఈఈ శ్రీనివాసులు బదిలీ

ఇన్‌చార్జి ఈఈగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులురెడ్డి

అద్దంకి, జనవరి 3: ఎన్‌ఎస్‌పీ అద్దంకి డివిజన్ ఈఈ దాసరి శ్రీనివాసులు బదిలీ అయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా అద్దంకి ఈఈగా పనిచేస్తూ చివరి ఆయకట్టుకు కూడా నీటి సరఫరా చేయడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇటీవల నీటి విడుదల సమయంలో కూడా చివరి ఆయకట్టులో ఉన్న పంట పొలాలకు నీటి తడులు ఇవ్వడంలో ప్రత్యేక దృష్టి సారించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పదోన్నతలు, బదీలల్లో ఈఈ శ్రీనివాసులు డీఈగా రివర్షన్ పొందారు. ఈ నేపథ్యంలో అద్దంకి ఈఈగా చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న కేఎం.హిదయతుల్లాకు పదోన్నతి కల్పించి నియమించారు. అయితే ఇంకా బాధ్యతలు చేపట్టకపోవడంతో ఈఈ శ్రీనివాసులు రిలీవ్ అవుతూ బాధ్యతలను దర్శి ఈఈ శ్రీనివాసులురెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాసులు బుధవారం ప్రభుత్వానికి రిపోర్టు చేసుకున్నారు.

మున్సిపాలిటీల్లో టెలీమెడిసిన్ ద్వారా వైద్యసేవలు

- ఏడాది చివరకు 6.81 లక్షల గృహ నిర్మాణాలు
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

చీమకుర్తి , జనవరి 3 : నిపుణులైన డాక్టర్ల కొరతను అధిగమించేందుకు టెలిమెడిసిన్ ద్వారా రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో వైద్యసేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పట్టణ పురపాల శాఖ మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం నగర పంచాయతీలోని 3, 4 వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. 13 జిల్లాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు తలపించేలా అత్యాధునిక సౌకర్యాలతో 222 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 11 వేల కోట్లతో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో కచ్చారోడ్లు, డ్రైన్లతో ఆధునికీకరిస్తామన్నారు. షీల్డు వాల్ టెక్నాలజీతో రాష్ట్ర వ్యాప్తంగా 6.81 లక్షల గృహాలను సీఎం కోరిక మేరకు ఆధునిక హంగులతో ఈ ఏడాది చివరకు నిర్మాణాలు పూర్తిచేస్తామని తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి నారాయణ

కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన ప్రతి వినతి పత్రాన్ని ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయడంతో పాటు సమస్యను పరిష్కారించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా ప్రణాళికా బద్ధంగా సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ కరణం బలరాం మాట్లాడుతూ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రామతీర్థం రిజర్వాయర్ కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే చంద్రబాబు లక్ష్యాన్ని ఆచరణలో పెట్టాలని అధికారులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ పొలిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నివేశన స్థలాలు లేని పేదలకు స్థల కొనుగోలుకు రూ. 2 కోట్ల నిధులు కల్పించాలన్నారు. రామతీర్థం నుంచి నేరుగా సాగర్ జలాలను పట్టణవాసులకు అందించే రూ. 68 కోట్ల ప్రాజెక్టును అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ మన్నె శ్రీధర్‌బాబు, చైర్మన్ కొత్తపు రాఘవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు కాట్రగడ్డ రమణయ్య, పట్టణ సమస్యల గురించి మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

పథకాల కల్పనే 'జన్మభూమి' లక్ష్యం

- ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి


రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి

రావర్ల, జనవరి 3 : అర్హులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలను పథకాలను అందజేయడమే జన్మభూమి - మా ఊరు కార్యక్రమం లక్ష్యమని ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని గుడిమెట్ల గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ఫించన్లు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, పక్కాగృహాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 106 మందికి రూ. 2,27,200 ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. 17 మందికి రేషన్‌కార్డులు, ఇద్దరికి చంద్రన్న బీమా, 30 మందికి జాబ్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రేషన్‌కార్డులు కావాలని 42 మంది, పక్కాగృహాలకు 47 మంది, ఫించన్‌కు 11 మంది, భూములు ఆన్‌లైన్‌కు ఇద్దరు, పాస్‌బుక్‌కు ఒకరు దరఖాస్తులు సమర్పించారని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి తెలిపారు. గుడిమెట్ల చెరువుకు సంబంధించి సప్లై చానల్ కాలువ వెడల్పు చేయాలని, కంపచెట్లను తొలగించి కాలువను బాగు చేయాలని రైతులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.విజిజబెత్‌రాణి, ప్రత్యేక అధికారి జి.నాగేశ్వరరావు, జడ్పీటీసీ బద్దేటి నాగరత్నం, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్‌బాషా, ఏవో షేక్ మహబూబ్‌బాషా, ఏపీవో మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

బేస్తవారపేట, జనవరి 3 : మండలంలోని పందిళ్లపల్లె శంకు వాగుకు బ్రిడ్జి నిర్మించేందుకు రూ. 2.24 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి సర్పంచ్ కర్నాటి మోహన్‌రెడ్డి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

నాయీబ్రాహ్మణులు సొసైటీగా ఏర్పడితే రుణాలు

- విద్యార్థులకు, కళాకారులకు ఆర్థిక చేయూత
- ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు

మార్కాపురం, జనవరి 3 : ప్రతి నియోజకవర్గంలో నాయీబ్రాహ్మణులు సొసైటీగా ఏర్పడితే, ఒక్కొక్క సొసైటీకి రూ. లక్ష చొప్పున రుణాలు ఇస్తామని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ జి.నాగేశ్వరరావు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 23 రోజుల్లో సొసైటీకి గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా విరి విగా రుణాలు మంజూరు చేసిందన్నారు. నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా ఈ ఏడాది రూ. 160 కోట్లు రుణాల ద్వారా అందజేస్తామని, అందులో 50 శాతం బ్యాంకు వాటాగాను, మిగిలిన 50 శాతం సబ్సిడీ ద్వారా కల్పిస్తామన్నారు. వేదం ఎక్కడుంటే నాదం అక్కడ ఉంటుందని అందులో భాగంగా నాద పాఠశాలలు కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. డోలు, నాదస్వర విద్య నేర్చుకునే వారికి నెలకు రూ. 2 వేలు చొప్పున ప్రోత్సాహకం ఇస్తూ శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కేంద్రాల నిర్వహణ కోసం రూ. 1.91 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణుల్లో నాదస్వర కళాకారులు, డోలు, క్షురకులకు ఈనామ్ భూములు అనుభవించేందుకు జీవో 39ని తీసుకొచ్చామన్నారు. సబ్సిడీ రుణాల మంజూరుపై బ్యాంకు మేనేజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఉన్నతాధికారులతో మాట్లాడి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కాకర్ల చెన్నకేశవ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చెప్పల్లి ఆంజనేయులు, యలమంద పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ నాగేశ్వరరావు

ప్రభుత్వ విధానాలపై ఉద్యమం తీవ్రతరం

- జిల్లాకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు
- కనిగిరిలో జరిగే సీపీఎం మహాసభల్లో విస్తృత చర్చ
- 22 అంశాలపై చర్చించి, తీర్మానాలు
- పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాలపై సీపీఎం జిల్లా మహాసభల్లో చర్చించి ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు వెల్లడించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. చంద్రబాబు వివిధ సందర్భాల్లో జిల్లాకు అనేక హామీలు గుప్పించినా ఏ ఒక్కటీ అమలు జరిగిన పరిస్థితి లేదన్నారు. కరువు కారణంగా జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో నీరు-చెట్టు పనుల్లోనే సుమారు రూ. 151 కోట్ల అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వీటితో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు ఇచ్చే యూనిట్లను, సబ్సిడీలను అధికార పార్టీ నాయకులు అనునాయులకు కట్టబెడుతూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వానికి ముందు లాభాల బాటలో ఉన్న డెయిరీ ప్రస్తుతం నష్టాల్లో కూరుకుపోయిందని విమర్శించారు. డెయిరీ, డీసీఎంఎస్, పీడీసీసీ పాలక వర్గాలు మూడు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని, వాటిలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మూడేళ్ల నుంచి వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లా రైతాంగం తల్లడిల్లిపోతున్నారన్నారు. జిల్లాకు సాగర్ నీటిలో హక్కు ఉన్నా నీటిని విడుదల చేయకపోయినా జిల్లా ప్రజాప్రతినిధులు మిన్నకున్నారన్నారు. ఆయా అంశాలపై కనిగిరిలో ఈ నెల 8 నుంచి మూడు రోజుల పాటు జరిగే సీపీఎం మహాసభల్లో విస్తృతంగా చర్చించి, 22 తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. అందులో ఏమైనా సూచనలు, సలహాలు ఉంటే ప్రజలు సుందరయ్య భవన్‌లో అందజేయాలని ఆంజనేయులు కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు ఇచ్చిన హామీలనే ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలంటే కనీసం రూ. వెయ్యి కోట్లు కేటాయించాల్సి ఉందని, కానీ బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఏ విధంగా పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో సీపీఎం నాయకుడు జాలా అంజయ్య పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

8న వివేకానంద జయంతి

గిద్దలూరు, జనవరి 3 : పట్టణంలోని శ్రీరామకృష్ణ ధ్యాన మందిర ఆవరణలో ఈ నెల 8న స్వామి వివేకానంద 156వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు శ్రీ రామకృష్ణ భక్త బృందం అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలతోపాటు వివేకానంద జీవిత చరిత్ర గురించి వివరించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశామని, అందరూ హాజరై, కార్యక్రమాన్ని జయంప్రదం చేయాలని ఆయన కోరారు.

సంక్షిప్తం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మౌజన్ హత్యపై ముస్లింల నిరసన

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 3 : రాజమండ్రిలోని లాలా చెరువు నూరాని మస్జిద్‌లో దుండగులు ప్రవేశించి మౌజన్‌ను అతి కిరాతకంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ మజ్లిసుల్ ఉలమా కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కంభం సెంటర్ షాదీఖానా నుంచి రీడింగ్ రూం సెంటర్, పాత బస్టాండ్, సరోజిని నాయుడు వీధి, రథం వీధి, రాజాజీవీధి, కోర్టు సెంటర్ల మీదుగా ర్యాలీ ఆర్‌డీవో కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మస్జిద్‌లో ప్రవేశించి పవిత్రమైన దైవ గ్రంథం ఖురాన్ ప్రతులను చించి, కాల్చివేయడం, అమానుషంగా ఒక వృద్ధుడిని హత్య చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషికీ స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు. దానిని కాలరాసే అధికారం ఎవరికీ లేదన్నారు. అనంతరం ఆర్‌డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మజ్లిసుల్ ఉలేమా కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. సీపీఐ, సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు.



ఘనంగా సావిత్రిభాయి జయంతి

కొమరోలు, జనవరి 3 : అభ్యుదయ విలువల కోసం సావిత్రిభాయి పూలె ఎంతగానో పాటుపడ్డారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ మండల కన్వీనర్ బుక్కా రమేష్ తెలిపారు. స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహంలో బుధవారం పూలె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ ఎలిజబెత్‌రాణి, సంఘ నాయకులు సామేల్‌రాజు, బేబీ పాల్గొన్నారు.

20లోగా ఆదాయ పన్ను చెల్లించాలి

గిద్దలూరు, జనవరి 3 : 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 20లోగా ఆదాయం పన్ను చెల్లించాలని స్థానిక సబ్‌ట్రెజరీ అధికారి షేక్ షరీఫ్ ఒక ప్రకటనలో విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఆదాయం పన్ను ధ్రువీకరణ పత్రాలు 20లోగా సమర్పించక పోతే, జనవరి నెల పింఛన్‌లో మినహాయించబడుతుందని, ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

అద్దంకి



వస్తువులను అందజేస్తున్న సుధామాధురి

ప్రత్యేకావసరాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

బల్లికురవ, జనవరి 3: ప్రత్యేకావసరాలు కలిగిన చిన్నారులు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి రాయితీలను సకాలంలో అందజేస్తున్నామని జిల్లా ఐఈడీ కోఆర్డినేటర్ సుధమాధురి అన్నారు. బుధవారం బల్లికురవ ఎంఆర్‌సీలో దాతల సహకారంతో సమకూర్చిన సైకిల్, జిమ్ బాల్ వస్తువులను అందజేశారు. ఫిజియోథెరపిస్టు ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు మందలపు వీరాంజనేయులు, ఆదిబాబు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగే గ్రామాలు

- అద్దంకి మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో..
- వెంపరాల గ్రామంలో ఎంపీడీవో హేమాద్రినాయుడు ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జరుగుతాయి.
- అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని టీమ్-1 ఆధ్వర్యంలో 5వ వార్డులోని రాజీవ్‌కాలనీ స్కూల్ వద్ద, టీమ్-2 ఆధ్వర్యంలో 6వ వార్డులోని రామ్‌నగర్ ఎంపీపీ స్కూల్ వద్ద జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరుగుతాయి.

- అద్దంకిటౌన్

7న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

అద్దంకి, జనవరి 3: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం అద్దంకిలో ముగ్గుల పోటీలు జరుగుతాయని క్లబ్ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి బుధవారం తెలిపారు. గెలుపొందిన మహిళలకు మొదటి మూడు బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.



విజేతలకు బహుమతులను అందిస్తున్న బ్యాంక్ అధికారులు

ప్రతిభను గుర్తించేందుకే పోటీ పరీక్షలు

పంగులూరు, జనవరి 3: విద్యార్థుల విద్యాస్థాయి, ప్రతిభ గుర్తించేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని బూదవాడ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఐ అనిత పేర్కొన్నారు. మండల స్థాయిలో బుధవారం 6 నుంచి 10 వ తరగతి వరకు చదివే బాలబాలికలకు బుధవారం బూదవాడ స్కూలులో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జరిగిన ఈ పోటీలలో బూదవాడ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా పంగులూరు, చందలూరు విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానం దక్కించుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

సినిమాలు

అద్దంకి

వీఎన్‌ఎస్ - మళ్లీ రావా
మినీ వీఎన్‌ఎస్ - సప్తగిరి
కళామందిర్ - జవాన్
శ్రీరామ - ఏంజెల్

మేదరమెట్ల

నారాయణ చిత్రాలయ - గృహం

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
- సమస్యలు పరిష్కరించాలని ఆదేశం
- పలుచోట్ల లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్, అధికారులు

అద్దంకిటౌన్, జనవరి 3: ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, వాటి గురించి అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సూచించారు. బుధవారం అద్దంకి నగర పంచాయతీలోని 9 వార్డులో టీపీఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలో, 4వ వార్డులో టీపీ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పసుమర్తిపాలెంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న పథకాల సమాచారం అందచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆయా వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే రవికుమార్, అధికారులు వారి ఆశీర్వదించారు. కొత్తగా మంజూరు అయిన రేషన్‌కార్డులు, పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు, సీడీపీవో మల్లేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ ఎంవీ.సుబ్బారావు, హౌసింగ్ డీఈ ఎన్.వెంకటస్వామి, కౌన్సిలర్ కంచర్ల పద్మ, ఏఎస్‌డబ్ల్యూవో ఓబులేసు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రభుత్వ పథకాల అర్హులందఇకీ అందించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో హేమాద్రినాయుడు, తహసీల్దార్ బ్రహ్మయ్య పేర్కొ న్నారు. బుధవారం అద్దంకి మండలం శంఖవరప్పాడులో, గో పాలపురం, చక్రాయపాలెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమా లు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో వెలుగు ప థకం ద్వారా 375మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేశారు. 366 మందికి కొత్తగా చంద్రన్న బీమా బ్రాండ్‌లు వచ్చాయని ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. పలువురుకి కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను అందజేశారు. 58 అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి

మేదరమెట్ల : గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాన్ని అందరూ ప్రోత్సహించాలని తహసీల్దార్ శివనాగిరెడ్డి కోరారు. బుధవారం కొరిశపాడు మండలంలోని రావినూతల, కుర్రవానిపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు తహసీల్దార్ శి వనాగిరెడ్డి, ఇన్‌చార్జి ఈవోఆర్డీ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మూడవ విడత రుణ మాఫీలో 1,761 మంది రైతులకు రూ.1,63,36,325 వారి ఖాతాలలోకి జమ చేసినట్లు తెలిపారు. రావినూతలలో పలువురు మరుగుదొడ్లు నిర్మాణానికి సంబంధించి బిల్లులు రాలేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కోనంకి అంజమ్మ, మోంద్రు పల్లవిరాణి, ఉప సర్పంచ్ పుట్టా భాస్కరరావు(బుల్లియ్య), ఎంపీటీసీలు రామినేని వెంకటరమణ, కావూరి వీరమ్మ, ఏపీవో గాయత్రిలక్ష్మి, ఏపీఎం దేవరాజ్, పీఆర్‌ఏఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ హరిత, పంచాయతీ కార్యదర్శులు కాశీరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభల్లో సమస్యల ఏకరువు

బల్లికురవ : బల్లికురవ మండలంలోని గొర్రెపాడు, కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ సభల్లో ప్రజలు



రేషన్‌కార్డును అందజేస్తున్న ప్రత్యేకాధికారి రమణారావు

సమస్యలపై అధికారులకు ఏకరువు పెట్టారు. వెలమవారిపాలెంలో 104 వాహనం రాక వైద్య సేవలు అందడం లేదని, మరుగుదొడ్లు నిర్మించి నెలలు గడుస్తున్న డబ్బులు జమ కాలేదని, రుణ మాఫీ ఇంతవరకు మాకు వర్తించలేదని ఎండిపోతున్న పత్తి పంటకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి రమణారావు జాబ్ కార్డులను, చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, తహసీల్దార్ సుధాకర్, డీటీ సింగారావు, ఎంఈవో వీరరాఘవులు, ఏపీఎం సుబ్బారావు, ఏపీవో మురళీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

సంతమాగులూరు: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు అన్నారు. బుధవారం మండలంలోని బండివారిపాలెం, కుందుర్రు గ్రామాల్లో సర్పంచ్‌లు పసుపులేటి అనూరాధ, పోట్లూరి యోగిలక్ష్మయ్య అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసకుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సుదాకరరావు, ఏపీవో శైలజ, ఏపీఎం హనుమంతరావు, ఎంఈవో కోటేశ్వరరావు, ఎంపీటీసీ చుండి నవనీతం, మాజీ జెడ్‌పీటీసీ అడవి శ్రీను, అడుసుమల్లి శ్రీరామ మూర్తి, తేలప్రోలు రమేష్, కొప్పోక కొండలు, తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు మండలంలో..

పంగులూరు: మండలంలోని బైటమంజులూరు, కశ్యాపురం గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు శివరాజు, తెలగతోటి రాము అధ్యక్షతన బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి బి.సింగయ్య, ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్ మాట్లాడారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రామకృష్ణ, రమణ, ఏపీఎం అనూరాధ, ఏవో నిర్మలాదేవి, ఏఈలు ఆచారి, బ్రహ్మయ్య రామకుమార్, ఈమని సుబ్బారావు పాల్గొన్నారు. సీహెచ్‌సీ అధికారి డాక్టర్ ప్రమోద్ బైటమంజులూరులో వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



ప్రజలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజావెంకటాద్రి

శాంతితోనే గ్రామాల అభివృద్ధి : సీనియర్ సివిల్ జడ్జి

సంతమాగులూరు, జనవరి 3: పల్లెటూర్లు దేశానికి పట్టుగొమ్మలని, ప్రజలు శాంతి మార్గంలో నడిస్తే ప్రతి గ్రామం అభివృద్ధిపథంలో ముందుకు దూసుకువెళ్లుంతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి పేర్కొన్నారు. బుధవారం సంతమాగులూరు మండలం పత్తేపురం గ్రామానికి విచ్చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఎటువంటి కేసులు నమోదు కాకపోవడంతో ఇటీవల పత్తేపురం గ్రామానికి ఆదర్శగ్రామంగా ఎంపిక అయిన నేపథ్యంలో ఆయన గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలు దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి ఎన్.జ్యోతిసుప్రియ, సాగర్, సర్పంచ్ కొల్లి రత్తాయమ్మ అంకమ్మ, ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

అద్దంకిటౌన్, జనవరి 3: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తు బుధవారం అద్దంకి లోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట యూఈసీడబ్ల్యూయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి వైవీఎస్.నరేష్, జిల్లా కార్యదర్శి ఎంసీహెచ్.ఆంజనేయులు, సీఐటీయూ నాయకులు టి.తిరుపతిరెడ్డి, వెంకట్రావు, జి.రామకృష్ణ, టి.శ్రీనివాసరావు. కాజావలి, రత్నరాజు, వెంకటేశ్వర్లు, రామమూర్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

వస్త్ర దుకాణం నిర్వాహకుడు మృతి

అద్దంకిటౌన్, జనవరి 3: అద్దంకి పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న డీఎల్ ప్యాషన్స్ నిర్వాహకులు ఎర్రిబోయిన ఆంజనేయులు(50) అనారోగ్య కారణంగా గుంటూరులోని వైద్యశాలలో చికిత్స పొందుతు బుధవారం మృతి చెందాడు. ఆంజనేయులు మృ తికి సంతాపంగా పట్టణంలోని వస్త్ర దుకాణాలను బుధవారం మూసివేసి సంతాపాన్ని తెలియజేశారు.

లస్కర్ చలమయ్య గుండెపోటుతో మృతి

సంతమాగులూరు, జనవరి 3: సంతమాగులూరు మేజరుపై లస్కర్‌గా పని చేస్తున్న చలమయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎన్‌ఎస్‌పీ డీఈ అప్పారావు, నాయకులు సుబ్బారావు, జేఈలు తేజశ్విని, వెంకటేశ్వర్లు,కల్యాణ్, శ్రీనివాసమూర్తి తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఐదుగురికి తీవ్ర గాయాలు

సంతమాగులూరు, జనవరి3: కొమ్మాలపాడు వద్ద మోటారుసైకిళ్లు ఢీకొనడంతో ఐదుగురు గాయపడ్డారు. బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన దేవినేని పూర్ణచంద్రరావు, వీరాంజనేయులకు, ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన నన్నెం రామాంజనేయులు, నన్నెం సామ్రాజ్యం, జి.రమణలకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరించారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ

వేటపాలెం: బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాలకు చెందిన ఇరువురు పూర్వవిద్యార్థులు ఐదు సీలింగ్ ఫ్యాన్లను కళాశాల సెక్రటరీ బండ్ల శరత్‌బాబు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగవీరభద్రాచారి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు నరసింహారావు, కోటి వెంకన్నబాబు ఈ ఫ్యాన్లు బహూకరించారని తెలిపారు. కళాశాల తరపున దాతలను అభినందించారు.



సీలింగ్‌ఫ్యాన్లను అందజేస్తున్న దాతలు



బస్‌షెల్టర్‌లో మందుబాబులు పడుకోవడంతో రోడ్డుపక్కన నిల్చున్న ప్రయాణికులు

ప్రయాణికులు రోడ్డుపైన.. మందుబాబులు బస్‌షెల్టర్‌లో..!

వేటపాలెం: ప్రయాణికుల కోసం దాతలు లక్షలు ఖర్చుచేసి నిర్మించిన బస్‌షెల్టర్ మందుబాబులకు అడ్డాగా మారుతోంది. వేటపాలెంలోని సంతరావూరి రోడ్డు కూడలిలో రోటరీ క్లబ్ దాతృత్వంతో రెండేళ్ల కిందట బస్‌షెల్టర్ నిర్మించారు. ప్రయాణికులు గతంలో సంతరావూరు రోడ్డు కూడలిలో బస్సు కోసం వేచి వుండటానికి షెల్టర్ లేక రోడ్డు పక్కనే ఎండలోనే నిలుచొని ఉండేవారు. అయితే ప్రస్తుతం బస్‌షెల్టర్ ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. బస్‌షెల్టర్‌లోని బల్లలపై యాచకులు, మందుబాబులు విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో చేసేది లేక ప్రయాణికులు యథావిదిగా రోడ్డు ప్రక్కన ఎండలో బస్సుల కోసం వేసి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బస్‌షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలి

- ఎమ్మెల్యే ఆమంచి
- జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ

చీరాల, జనవరి 3 : ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛాంధ్రప్రదేశ్, ప్రధాని మోదీ స్వచ్ఛభారత్‌లు ఆచరణలో సాధ్యం కావాలంటే అందులో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. చీరాల మున్సిపల్‌పరిధిలో బుధవారం 5వ వార్డులో జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే ఆమంచి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అమలు పరుస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. రెండవ రోజు ఆరోగ్యం-ఆనందం అనే అంశంపై జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఏరియా వైద్యశాల పీపీ యూనిట్ వైద్యాధికారి కమలశ్రీ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించగలుగుతారన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్తలు వహించాలన్నారు. ముందుగా సీఎం సందేశాన్ని చదివి అందరిచే ప్రమాణం చేయించారు.





ఎమ్మెల్యే ఆమంచికి కృతజ్ఞతలు తెలుపుతున్న జంజనం శ్రీనివాసరావు, కొత్తరెడ్డిపాలెంలో రేషన్‌కార్డు అందిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

ఏఎంసీ చైర్మన్‌గా జంజనం

చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 5వ వార్డు కౌన్సిలర్ జంజనం శ్రీనివాసరావును నియమించినట్లు ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ప్రకటించారు. పేరాల మార్కెట్ అభివృద్ధికి, అక్కడ వ్యాపారాలు సజావుగా సాగేలా కాంప్లెక్స్‌నిర్మాణం జరపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆమంచికి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ కమలశ్రీ, మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు, కమిషనర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభను తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో సర్పంచ్ దుడ్డు రూపవతి, ప్రత్యేకాధికారి, ఏడీఏ రాజకుమారిలు మాట్లాడారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ కార్యకర్తలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్తరెడ్డిపాలెంలో...

వేటపాలెం: ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి అన్నారు. బుధవారం పుల్లరిపాలెం పంచాయతీ కొత్తరెడ్డిపాలెంలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు పది రోజుల పాటు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామస్థుల సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. తహసీల్దార్ కేఎల్.మహేశ్వరరావు మాట్లాడుతూ పుల్లరిపాలెం గ్రామానికి 11 రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. ఏపీఎం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పుల్లరిపాలెం గ్రామంలో 72 మహిళా సంఘాలకు పావలవడ్డీ క్రింద రూ.14.80 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. 70మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు కాగా నగదు విద్యార్థులకు తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కొత్తరేషన్‌కార్డులు, ఉపకారవేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.నేతాజీ, సర్పంచ్ నవమ్మ, సుధాకర్‌రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

చీరాల, జనవరి 3 : దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చీరాల వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఎంకాం విభాగాధిపతి బండారుపల్లి రాధను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరి అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ బ్రహ్మయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. యూటీఎఫ్ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ ప్రేమ్‌కాజల్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే సేవలు చిరస్మరణీయురాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.గంగాదేవి, ఎస్‌టీవో కె.భాగ్యలక్ష్మి, న్యాయవాది ఆలూరి మణినాగశయినలు, హెచ్‌ఎంలు రత్నకుమారి, బి.విజయలక్ష్మి, యూటీఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ జానమ్మ, రాణి, సీహెచ్.మాధవి, కె.వీరాంజనేయులు, గవిని నాగేశ్వరరావు, జానీబాషా, జి.హరిబాబు, కుర్రా రామారావు, కె.సురేష్, సుభాని, బాలచంద్రరావు, చంద్రారెడ్డి పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ బాపట్లపార్లమెంటరీ నియోకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వరికూటి అమృతపాణి, పలువురు నాయకులు గడియారస్తంభం సెంటర్‌లోని మహాత్మాజ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం బాబు పాల్గొన్నారు. పాపరాజుతోటలోని కళ్యాణమండపంలో కెవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్.జయరాజు, సీఐటీయూ కార్యదర్శి ఎన్.బాబూరావు, వసంతరావు, డినాగేశ్వరరావు. గంగయ్య, జి.నాగేశ్వరరావు, నారపరెడ్డి, డీవైఎఫ్‌వై ప్రతినిధులు సాయిరాం, అనీల్, యలమంద పాల్గొన్నారు.

అలాగే వైపే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకయ్య, నారపరెడ్డి,జాన్, ధాత్రికుమారి తదితరులు ఆమెకు నివాళులర్పించారు.



వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ కళాశాలలో ఎం.కాం. విభాగధిపతి బండారుపల్లి రాధను సన్మానిస్తున్న నిర్వాహకులు



యూటీఎఫ్ కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రేమ్‌కాజల్

సంక్షిప్తం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసిన హెచ్‌ఎం బద్రిరెడ్డి

స్టడీమెటీరియల్ పంపిణీ

చీరాల, జనవరి 3 : చీరాల పట్టణం ఆదినారాయణపురం హైస్కూల్‌లో బుధవారం టెన్త్ విద్యార్థులకు ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తయారు చేసిన స్టడీమెటీరియల్‌ను హెచ్‌ఎం బద్రిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిన్నకుమారుడు మేఘనాథ్‌రెడ్డికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా ఈ మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, హజరత్, సబీహాబేగం, రామాంజనీదేవి, రీన, సుహాసిని, ధనలక్ష్మి, పుష్పరాజు, నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు ఎవరు పాల్పడినా సమాచారం తెలపండి : ఏఎస్‌ఐ



మాట్లాడుతున్న షీటీమ్ ఏఎస్‌ఐ రాంబాబు

చీరాల, జనవరి 3 : ఈవ్‌టీజింగ్‌కు ఎవరు పాల్పడినా, అల్లరి చేసినా అలాంటి వారి పట్ల చర్యలు చేపట్టేందుకు షీటీమ్ పట్టణంలో నిరంతరం అందుబాటులో ఉంటుందని షీటీమ్ ఏఎస్‌ఐ రాంబాబు పేర్కొన్నారు. అల్లరికి పాల్పడిన వారిని శిక్షించే విధంగా పోలీసులకు సహకరించాలని కోరారు. బుధవారం చీరాల వైపే ప్రభుత్వ మహిళా కళాశాలలో ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో అనేక ప్రాంతాలలో విద్యార్థినులను టార్గెట్ చేసి అల్లరి చేసే వారిని గుర్తించేందుకు మఫ్టీలో షీటీమ్ బృందాలు ఉన్నాయన్నారు. ఒకసారి ఎవరైనా పట్టుబడటం జరిగితే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏ ఒక్కరూ టీజింగ్, ర్యాగింగ్ పేర్లతో మరొకరిని ఇబ్బందిపరిచే విధంగా ప్రవర్తించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు బాజీ, మాణిక్యరావు, మహిళా కానిస్టేబుల్ అనూషా, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సినిమాలు

చీరాల

మోహన్	-	హలో
సంగం	-	ఎంసీఏ
సాయిప్యాలెస్	-	ఒక్కక్షణం
శాంతి	-	2 కంట్రీస్

దర్శి



జన్మభూమిలో ఆరోగ్యం-ఆనందం

తాళ్లూరు జనవరి 3 :ఐసీడీఎస్ అధికారులు ఆరోగ్యం-ఆనందం కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమిలో భాగంగా బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్ వాడీ కేంద్రాల్లో కిషోర బాలికలకు, గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూపర్‌వైజర్ అరుణాదేవి వివరించారు.

సంక్షిప్తం



చంద్రన్నబీమా నగదు అందజేస్తున్న గ్రామ సర్పంచ్ పి.వి.కృష్ణారెడ్డి

చంద్రన్న బీమా అందజేత

తాళ్లూరు జనవరి 3 : బొద్దికూరపాడుకు చెందిన ఎం నారాయణరెడ్డి కుటుంబానికి బుధవారం చంద్రన్న బీమా నగదును సర్పంచ్ పి.వికృష్ణారెడ్డి అందజేశారు. 6 వవార్డు సభ్యురాలు భర్త ఎం నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఆయన కుటుంబానికి వెలుగు పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. తొలి విడతగా 5వేల రూపాయలను మృతుడి భార్య సుజాతకు అందజేశారు. కార్యక్రమంలో బీమా మిత్ర అనంతలక్ష్మి పాల్గొన్నారు.

భీమవరంలో...

ముండ్లమూరు, జనవరి 3 : భీమవరం గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన తండ్రి శ్రీనుకు చంద్రన్న బీమా పరిహారాన్ని బుధవారం అందజేశారు.రూ.5వేల నగదును గ్రామసర్పంచ్ కుంచపు ఏడుకొండలు అందజేశారు. పూరిమెట్లకు చెందిన శిరిగిరి బ్రహ్మయ్య మృతిచెందడంతో అయిన భార్య కళ్యాణికి గ్రామ టీడీపీ నాయకులు నిడికంటి నారాయణ పరిహా రాన్ని అందజేశారు. అబ్బూరి గోవిందయ్య, పూనాటి కృష్ణ పాల్గొన్నారు.

నేడు మంత్రి శిద్దా రాక

ముండ్లమూరు, జనవరి 3 : పసుపుగల్లులో గురువారం జరగనున్న జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఈ విషయాన్ని ఎంపీపీ మందలపు వెంకట్రావు, మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావులు తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

తాళ్లూరు జనవరి 3 : మన్నేపల్లిలో గురువారం జరుగనున్న జన్మభూమి-కార్యక్రమానికి రాష్ట్ర అటవి, పర్యావరణ శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు హజరు కానున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు శాగంకొండారెడ్డి, మాజీఅధ్యక్షులు షేక్ పెదకాలేషా ఒక ప్రకటనలో తెలిపారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	హలో
శ్రీనివాస	ప్రాజెక్టు జెడ్
శివశంకర్	మిడిల్ క్లాస్ అబ్బాయి
భాస్కర్	ఒక్క క్షణం

పేదల అభ్యున్నతికి కృషి



లంకోజనపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



బీమా పత్రాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నాగరాజు

● **ఎంపీపీ పూసల సంజీవయ్య**

దర్శి, జనవరి 3 : తెలుగుదేశ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని, వారి కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య కోరారు. లంకోజనపల్లి, ఎర్ర ఓబనపల్లి, తుమ్మెదలపాడులో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. లంకోజనపల్లి గ్రామసభలో ఎంపీపీ సంజీవయ్య మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పక్కాగృహాలు, తెల్లరేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లంకోజనపల్లిలో, వ్యవసాయాధికారి బీ సంగమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో, ఎర్ర ఓబనపల్లిలో, ఎంఈవో కె.రఘురామయ్య ఆధ్వర్యంలో, తుమ్మెదలపాడులో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా పింఛన్లు, పక్కాగృహాలు తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రజలు అర్జీలు దాఖలు చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముండ్లమూరు, జనవరి 3 : ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచాలని జన్మభూమి-మాఊరు రాష్ట్ర పరిశీకులు ఏకే ఆనంద్‌కుమార్ సూచించారు. పోలవరంలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభకు సర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా, ఆనంద్‌కుమార్ మాట్లాడారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరంలోని 248 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. వెలుగు పథకం ద్వారా 85 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 30 పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. పోలవరంలో 18 మందికి రేషన్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బి రవి, ఎంపీపీ మందలపు వెంకట్రావు, మండల ప్రత్యేకాధికారి ఈ మాలకొండారెడ్డి, తహసీల్దార్ బి గంగాధరరావు, పంచాయితీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ హనుమాన్‌బాబు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

ముండ్లమూరు జనవరి 3 : టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ మందలపు వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు కొక్కెర నాగరాజు అన్నారు. శంకరాపురంలో బుధవారం జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు గ్రామసర్పంచ్ కూరపాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా వెంకట్రావు, నాగరాజు మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి వారి అవసరాలను తీర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 8 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. వెలుగు పథకం ద్వారా 121 మంది విద్యార్థులకు రూ.1200 లు చొప్పున ఉపకార వేతనాలను అందజేశారు. 27 పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణం కింద రూ.22.50లక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి, ఎపీఎం జ్యోతిప్రసాద్‌బాబు, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి జెడ్ శ్రీధర్, ఏఈ హనుమాన్‌బాబు, మారెళ్ళ వైద్యాధికారి వెంకట్రావు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు బస్ స్టేషన్ పరిశీలన

ముండ్లమూరు, జనవరి 3 : అద్దంకి-పొదిలి డిపోల నుంచి ముండ్లమూరు వచ్చే ప్రతిబస్సు అక్కడి బస్ స్టేషన్‌కు తీసుకెళ్లకపోతే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని అద్దంకి డిపో మేనేజర్ బి రామమోహన్‌రావు హెచ్చరించారు. స్థానిక బస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఇక నుంచి ప్రతి సర్వీసు స్టేషన్‌కు చేరుకోవల్సిందేనన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. పలు గ్రామాలకు నూతనంగా సర్వీసులు నడుపుతామన్నారు. వికలాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని చెప్పారు. ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాల ఎదుట బస్సులను ఆపడం జరుగుతుందన్నారు. సకాలంలో బస్సులు తిప్పి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంపీపీ వెంకట్రావుకు సన్మానం

ముండ్లమూరు, జనవరి 3 : పోలవరంలో ఎంపీపీ మందలపు వెంకట్రావును బుధవారం గ్రామసర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు ఘనంగా సన్మానించారు. పోలవరం గ్రామ అభివృద్ధికి రూ.2.50కోట్లు మంజూరు చేయించినందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలవరం గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

సావిత్రి బాయ్ పూలే జయంతి

దర్శి, జనవరి 3 : సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా దర్శిలో మహిళ దినోత్సావాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కి పూలే అందించిన సేవలు స్ఫూర్తియకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అరుణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి కోటిరెడ్డి, హెచ్‌ఎం ఈశ్వరయ్య, యూటీఎఫ్ నాయకులు పి ఖాశీం, భాస్కరరెడ్డి, కె శ్రీనివాసులు, పెంచలయ్య, జి.నాగమణి, డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్.మల్లేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ



సమావేశంలో మాట్లాడుతున్న కొండారెడ్డి

సీఎం విమర్శలు శోచనీయం

దర్శి, జనవరి 3 : కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శలు చేయడం శోచనీయమని దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పి కొండారెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో సాగర్‌జలాలు పుష్కలంగా సరఫరా చేయడంతో, పంటలు బాగా పండాయన్న విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వ పాలనలో రైతులు సుభిక్షంగా ఉంటే గిట్టుబాటు ధర లేక ఆత్మహత్మలకు పాల్పడ్డారని సీఎం జన్మభూమి గ్రామసభలో పేర్కొనడం అన్యాయమన్నారు. ప్రస్తుతం పంటలు పండక, మద్ధతు ధర లభించక రైతులు అల్లాడిపోతున్న విషయాన్ని గుర్తించాలన్నారు. తమ హయాంలో తెల్లకార్డు దారులకు 9 రకాల సరుకులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రస్తుతం ఎన్ని రకాల వస్తువులు ఇస్తున్నారో సీఎం బహిరంగంగా వివరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లారెడ్డి, కె ప్రశాంత్, ఎలీషా, సీహెచ్ యాకోబు, ఎలీషాబాబు, టి ప్రకాష్ పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

దర్శి, జనవరి 3 : సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక ఎపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు కేవీజీ కీర్తి మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే మహిళల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషిచేశారని కొనియాడారు. ఎన్నో పాఠశాలలు నెలకొల్పి మహిళలకు విద్యను అభ్యసించారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కె పద్మజ, మహిళా ఉపాధ్యాయులు ఎంఎల్ మంజుల, ఆర్ పద్మజ, కె సరోజిని, బి అంజనాదేవీ, ఎస్ ఆదిలక్ష్మమ్మ, ఎస్ సామ్రాజ్యం, డి శ్రీగిరి మస్తాన్, కె విజయలక్ష్మిను ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ నాయకులు వి బాలాజీరావు, కె వెంకటేశ్వర్లు, బి వెంకట్రావు, శ్రీనివాసులు, సీహెచ్ సాంబశివయ్య, కె రామారావు, కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించండి

తాళ్లూరు జనవరి 3 : చిన్నారులు విద్యార్థి దశ నుంచే ఆరోగ్య సూత్రాలు పాటించాలని వీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాల్యాద్రి సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం -ఆనందం అంశంపై స్థానిక ఎంపీపీ (ఏఏ) స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



దొనకొండ, జనవరి 3 : సావిత్రిబాయి పూలే నేటి తరానికి స్ఫూర్తిదాతని మండల యూటీఎఫ్ అధ్యక్షుడు టి.రాజశేఖర్ పేర్కొన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం పులే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఆదిమూలపు ప్రభుదాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్

విలువలున్న విద్య అవసరం

దర్శి, జనవరి 3 : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ కొర్రపాటి సుధాకర్ సూచించారు.పొతకమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 'పుస్తకాలతో స్నేహం' కార్యక్రమంలో రూ.25వేలు విలువ కలిగిన పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, పుస్తకాలు ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అందుకో వాలని ఆకాం క్షించారు.భవిష్యత్‌లో ఎలా ముందుకు సాగాలన్న అంశంపై జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ డాక్టర్ ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం సత్యవతి, ఝాన్సీ ఆస్పత్రి అధినేత డాక్టర్ బి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

దొనకొండ, జనవరి 3 : బీసీ కేటగిరీలో మెజార్టీ వర్గమైన యాదవ సామాజిక వర్గం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా టీడీపీ కార్యవర్గసభ్యుడు మోడి ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాదవులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున రెండు వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటు పడాలని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు ద్వారా ముఖ్యమంత్రికి విన్నవించారు.

గ్రామసభల్లో గలాటాలు

శివరాంపురంలో అలిగిన ఎంపీటీసీ సభ్యుడు • కొర్రపాటివారిపాలెంలో గ్రామస్థుల నిరసన



శివరాంపురం గ్రామసభను అడ్డుకుంటున్న వారిని సముదాయిస్తున్న ప్రభుత్వ అధికారి

తాళ్లూరు, జనవరి 3 : జన్మభూమి గ్రామసభల్లో వివాదాలు చెలరేగాయి. శివరాంపురం, కొర్రపాటివారిపాలెంలో బుధవారం ఈ పరిస్థితి నెలకొంది. శివరాంపురంలో నీటి ఎద్దడి నివారణకు పంచాయతీ శ్రద్ధ చూపడం లేదని, బోర్లు వేసేందుకు గ్రామ పంచాయతీ నిరాకరిస్తోందని అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యుడు జి.లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరికి గ్రామ సభను అడ్డుకున్నారు. దీనికి స్పందించిన సర్పంచ్ ఎన్.సుబ్బులు మాట్లాడుతూ బోర్ల ఏర్పాటుకు తీర్మానం కావాలని తమను ఎవరూ అడుగలేదన్నారు. తీర్మాణం కోసం సభను అడ్డుకోవాలనుకోవడం మంచి పద్దతి కాదన్నారు. దీంతో సర్పంచ్, ఎంపీటీసీల మధ్య వాగ్వాదం జరిగింది.బోర్ల ఏర్పాటుకు అధికారులు హామీ ఇవ్వడంతో ఎంపీటీసీ సభ్యుడు శాంతించి గ్రామసభకు సహకరించారు.

కొర్రపాటివారిపాలెంలో...

ఎంపీడీవో వచ్చే వరకూ గ్రామసభ నిర్వహించరాదని కొర్రపాటివారిపాలెం గ్రామస్థులు గ్రామసభలో గొడవచేశారు. ప్రభుత్వం అందించే పెన్షన్లు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్ల మంజూరులో ఎంపీడీవో అశ్రిత పక్షపాతం చూపిస్తున్నారని, ప్రభుత్వ ఫలాలు అందకుండా చేస్తున్న ఆయన గ్రామసభకు వచ్చి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎంపీడీవో శివరాంపురం రావడానికి అవకాశం లేదని తహసీల్దార్ కేవీ కృష్ణారావు గ్రామస్థులకు నచ్చజెప్పారు. అర్జీలు ఇస్తే అర్హులకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా వుంటే ఆనందంగా జీవిస్తారని ఆయన హితవు పలికారు. ఆయా కార్యక్రమాల్లో డీటీ రామ్మోహనరావు, సీడీపీవో కేవీపీ రాజకుమారి,ఎంఈవో సుబ్బయ్య, ఏఈలు సుబ్బారావు, సూర్యప్రకాశ్, సుధాకర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం

దర్శి, జనవరి 3 : సీసీ రోడ్ల నిర్మాణంతో పట్టణానికి నూతన శోభ సమకూరింది. రోడ్డు విస్తరణతో రాకపోకలకు వీలు కలుగుతోంది. దర్శి-తూర్పు చౌటపాలెం రోడ్డులో రూ.2కోట్లతో 12 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు.పుచ్చలమిట్టలో రూ.60లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో డివైడర్, ఎల్‌ఈడీ లైట్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. రూ.5.5కోట్లతో పట్టణ ప్రధాన వీధుల్లో మురుగు కాల్వలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 80శాతం పనులు పూర్తయ్యాయి. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు దర్శి పట్టణ అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధతో అధిక నిధులు మంజూరు చేయించారు.

జన్మభూమికి 76 అర్జీలు

కురిచేడు, జనవరి 3 : జన్మభూమి గ్రామసభ బుధవారం కల్లూరు గ్రామంలో సర్పంచ్ కందిమళ్ళ సుబ్బులు అధ్యక్షత జరిగింది. ఈ సభలో మొత్తం 76 అర్జీలను గ్రామస్థులు అందించారు. ఆర్థికేతర సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తామని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. అందరికీ మంచినీటి వసతి కల్పించాలని గ్రామస్థులు కోరారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని వైద్యాధికారి ప్రవీణ్ సూచించారు. కార్యక్రమంలో పామూలరి కోటిలింగయ్య, పెద్ద పెద్దయ్య, వ్యవసాయశాఖ ఏఈవో తిరుమలరావు, ఎఎస్ఐ హుస్సేన్, వీఆర్‌వోతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



సంక్రాంతి కానుక అందిస్తున్న ఎంపీపీ

పేదల సంక్షేమానికి కృషి

దొనకొండ, జనవరి 3 : పేదల సంక్షేమానికి టీడీపీ కృషి చేస్తోందని ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ,శివకోటేశ్వరరావు పేర్కొన్నారు.ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఆరవల్లిపాడు, తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు మంజూరు చేస్తామని ఎంపీపీ చెప్పారు. అనంతరం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఆరవల్లిపాడులో రేషన్‌కార్డులకు 50, పింఛన్లకు 22 అర్జీలు, లక్ష్మీపురంలో పింఛన్లకు 8, ఇళ్ల కోసం 6, మరుగుదొడ్ల కోసం 4 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, సర్వేయర్ సీహెచ్ వెంకటరావు, ఎంఈవో సాంబశివరావు, ఏవో శైలజారాణి పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

దర్శి, జనవరి 3 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని దర్శి నియోజకవర్గం ప్రత్యేకాధికారి బి రవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు గ్రామసభలకు తప్పనిసరిగా హాజరు కావాలని, కోరారు. నిర్లక్షవైఖరి అవలంబించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభ నిర్వహించే అధికారులు పూర్తి సమాచారంతో గ్రామాలకు వెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో ముండ్లమూరు మండల ప్రత్యేకాధికారి మాలకొండారెడ్డి, కురిచేడు, దొనకొండ, తాళ్ళూరు, ముండ్లమూరు తహసీల్దార్లు శ్రీనివాసరావు, కె వెంకటేశ్వర్లు, కేవీ కృష్ణారావు, గంగాధరరావు, దర్శి, కురిచేడు, తాళ్ళూరు, ముండ్లమూరు, దొనకొండ మండలాల ఎంపీడీవోలు శ్రీనివాసరావు, రాజేష్, వెంకటరెడ్డి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి రవి

నేటి నుంచి పొట్లపాడులో తిరునాళ్లు



కురిచేడు, జనవరి 3 : పొట్లపాడులో గుత్తికొండ రామయోగిస్వామి తిరునాళ్లు గురువారం నుంచి 3 రోజులపాటు నిర్వహించడానికి నిర్వాహకులు రంగం సిద్ధం చేశారు. వాటిని తిలకించడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల యాత్రీకులు తరలి రానున్నారు. రామయోగి సజీవ సమాధి రోజును పురస్కరించుకుని ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇదే రోజున త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం, యర్రగొండపాలెం మండలం నరసాయపాలెం, గుంటూరు జిల్లాలోని నూజెండ్ల తదితర ప్రాంతల్లో యోగయ్య స్వామివారి పేరుతో తిరునాళ్లు నిర్వహించడం ఆచారం.

రామయ్య యోగి నేపథ్యం

రామయోగిగా పిలువబడే రామయ్య కడప జిల్లా వ్యక్తి. వేసవి సమయంలో గొర్రెలను మేపడం...అక్కడ ఏడుగురు మునులు ప్రత్యక్షమై కారణ జన్ముడని దీవించినట్టు అక్కడివారి నమ్మకం. తరువాత త్రిపురాంతకంలో బాల త్రిపురసుందరీ దేవి ఆలయాన్ని సందర్శించిన రామయ్య గుత్తికొండ వెళ్ళి 12 ఏళ్లపాటు తపస్సు చేయడంతో ప్రత్యేక గుర్తింపు పొందారన్నది స్థానికుల కథనం. 1862లో కురిచేడు మండలం పొట్లపాడు చేరుకున్న రామయ్య రామయోగి స్వామిగా అవతరించారు.1910లో ఆయన సజీవ సమాధయ్యారన్నది పురాతన కథనం. కాగా, తిరునాళ్ల చివరి రోజున భక్తులందరికీ అన్నదానం చేస్తామని కమిటీ అధ్యక్షులు బొల్లేపల్లి ఆదినారాయణ తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా పొట్లపాడులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పోలీస్ వారు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ కిశోర్ బాబు చెప్పారు.

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

గుంతకల్లు రూట్లో ప్రయాణికుల అగచాట్లు



దొనకొండ, జనవరి 3 : గుంటూరు-గుంతకల్లు, గుంతకల్లు-గుంటూరు మధ్య రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈనెల 17న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ నంద్యాల నుంచి గుంటూరు వరకు పర్యవేక్షించనున్నారు. అందుకోసం రైల్వే అధికారులు లైను మరమ్మతులు చేపడుతున్నారు.దీంతో రాళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గూడ్స్ రైళ్ల తాకిడి కూడా అధికంగా ఉండడంతో మరింత జాప్యం జరుగోతంది. దొనకొండ మీదుగా ప్రతిరోజు 12 పాసింజర్, 10 ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నాయి. పగలు నడిచే పాసింజర్ రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా వస్తున్నాయి. దొనకొండ మీదుగా బెంగళూరు, హుబ్లీ, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, హౌరా తదితర ముఖ్యపట్టణాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతాలకు చెందిన ప్రజలు దొనకొండ చేరుకొని రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల రైళ్లు తీవ్ర ఆలస్యంగా నడుస్తుండడంతో ప్రయాణికులు, స్థానికంగా ప్రభుత్వ ఉద్యోగాలు, వినుకొండ, నర్సరావుపేట, గుంటూరు పట్టణ ప్రాంతాలకు చెందిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రైళ్ల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను రైలు ప్రయాణికులు కోరుతున్నారు.

ఉపవాస దీక్షలు నిర్వహించాలి

కందుకూరు, జనవరి 3: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయటమంటే తెలంగాణ శాసనసభను అగౌరవపరచటమేనని, ఎస్సీ వర్గీకరణ బిల్లుని పార్లమెంటులో ప్రవేశపెట్టడం కోసం ఉపవాస దీక్షలు నిర్వహించాలని మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు దేవరపల్లి బిక్షాలు, కత్తి ఇస్సాకు, జడ రాములు తదితరులు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించిన ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లటానికి మాత్రం ముందుకు రాకపోతుండటం మాదిగలను అవమానించటమేనన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

లింగసముద్రం, జనవరి3: మండలంలోని అంగిరేకులపాడు గ్రామంలో రేషన్ కార్డుదారులకు మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు ముప్పరాజు వెంకటేశ్వర్లు చంద్రన్న కానుకను బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చంద్రన్న కానుక ద్వారా అందించిన సరుకులతో సంక్రాంతి పండుగను ఉత్సాహం జరుపుకోవాలని చెప్పారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

వలేటివారిపాలెం, జనవరి3: కనిగిరి తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఈ నెల 8, 9, 10వ తేదీలలో జరగనున్న సీపీఎం 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సుబాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ సభలకు మండలంలోని సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని సుబాను ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదానానికి విరాళం

పామూరు, జనవరి 3 : స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో అన్నదానం కోసం మాజీ ఎంపీపీ వైవీ శేషారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు యాదాల జ్యూవెలెరీస్ అధినేత వైవీ సాయి కిరణ్ రూ. 41,116లు ఆర్థిక విరాళాన్ని దేవస్థాన నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్, నాగవైష్ణవి దంపతులను సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షుడు వీ సత్యనారాయణ, యాదాల అనురాధ, కావిటి సుబ్బయ్య,దేవస్థాన నిర్వాహకులు గుత్తి రాజా, బులియన్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్తు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైద్య శిబిరం

సీఎస్‌పురం(పామూరు), జనవరి 3 : నిరుపేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ గద్దే ఏడుకొండలు పేర్కొన్నారు. అంబవరం కొత్తపల్లిలో బుధవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని డాక్టర్ గద్దే ఏడుకొండలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

బీమా నగదు అందజేత

పామూరు, జనవరి 3 : స్థానిక తూర్పు వీదిలోని పోశం దొరసానమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. చంద్రన్నబీమాలో సభ్యురాలు కావటంతో మృతురాలి కూతురు లక్ష్మమ్మ మట్టిఖర్చుల కింద రూ. 5వేలు నగదును బీజేపీ జిల్లా నాయకులు కేవీ రమణయ్య చేతులు మీదుగా నగదు అందజేశారు. చంద్రన్న బీమా పేదలకు వరమని పేర్కొన్నారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. వారివెంట బీమా మిత్ర గీత, మండల సమైక్య అధ్యక్షురాలు కె.సుభాషిణి, తదితరులున్నారు.

చంద్రన్న బీమాతో బాధితులకు భరోసా



నగదు అందిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు ఉమ్మనేని నరసింహరావు, ఎమ్మెల్యే రామారావు

8 ఎమ్మెల్యే పోతుల రామారావు

లింగసముద్రం, జనవరి3: చంద్రన్న బీమా పథకం పేదలకు వరం లాంటిందని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు పేర్కొన్నారు. మండలంలోని చినపవని గ్రామంలో మృతి చెందిన ఎస్కె జాని(41) భార్య ఇమాంబికి చంద్రన్న బీమా కింద మట్టిఖర్చుల కోసం బుధవారం ఎమ్మెల్యే రామారావు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ఉమ్మనేని నరసింహరావు ద్వారా 5వేల రూపాయలు అందిపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఈ పథకం భరోసా లాంటిందని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన బాధితులు తమ కష్టాలను వీడి అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్యే రామారావు ఆకాంక్షించారు. ఈ పథకం ద్వారా ఇమాంబికి రావాల్సిన 1,95,000ల రూపాయలను ఆమె బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని బీమా మిత్ర సిహెచ్ జయమ్మ చెప్పారు. చంద్రన్న బీమా కింద బాధితురాలికి నగదు అందించేందుకు ముస్లిం కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే రామారావు రోడ్డుకిరువైపులా మురుగుకాలువలు లేక మురుగునీరు నిలిచి ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులతో మాట్లాడారు. వెంటనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డుకిరువైపులా ఉన్న చిల్లముళ్ళకంపను తొలగించాలని, మురుగునీరు నిలవ కుండా కాలువలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మండల టిడిపి అధ్యక్షులు చిట్టాబత్తిన నాగేశ్వరరావు, వెలుగు ఏపిఎం మధుసూదనరావు , ఉపాధి హామీ ఏపిఓ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

శనగ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

వలేటివారిపాలెం, జనవరి3: శనగ పంట రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ యేడాది శనగ పంట మండలంలో అధికంగా సాగుచేశారు. వర్షాలు సకాలంలో కురవకపోతాయా అనే ఆశతో శనగ పంట సాగుచేశారు. అయితే శనగ విత్తనాలు భూమిలో విత్తిన తరువాత వర్షం లేకపోవడంతో శనగ పంట బెట్టకు వచ్చి ఎదుగుదల నిలిచిపోయి ఎండుముఖం పట్టింది. శనగ పంట సాగుచేసే సమయంలో ఒక్కో రైతు ఎకరాకు రూ.20వేలు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు. దీంతో వర్షం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 20వేలకు పైగా పొలంలో పడవేసినట్లు రైతులు చెబుతున్నారు. మండలంలోని పోలినేనిపాలెం, కూనిపాలెం, శాఖవరం, శింగమనేనిపల్లె, నలదలపూరు, కొండారెడ్డిపాలెం, కళ్ళవళ్ళ తదితర గ్రామాలలో శనగ పంట విస్తారంగా సాగుచేశారు. ఇలాంటి పరిస్థితులలో శనగ సాగు చేసిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. గతంలో కూడా పంటలు పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరవుతుందని రైతులు వాపోతున్నారు. ప్రవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెట్టామని, ఆ అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా శనగపంట నష్టం అంచనా వేసి నివేదికలు ప్రభుత్వానికి పంపి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఎదుగుదల నిలిచిపోయిన శనగ పంట

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

లింగసముద్రం, జనవరి3: బాలికలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం లింగసముద్రంలోని కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కృషిని సామాజిక అసమానతలపై, స్త్రీ దళిత వివక్షపై ఆమె పోరాడిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌ఓ డా. కొప్పనాథం వెంకటేశ్వర్లు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకొని సమాజానికి, తాము చదివిన పాఠశాలకు చేయూత నివ్వాలన్నారు. తాను కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకొని అమెరికాలో స్థిరపడి 40 దేశాలలో గెస్ట్ లెక్చరర్స్ ఇచ్చానని చెప్పారు. ఈ సందర్భంగా డా. వెంకటేశ్వరరావు వచ్చే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ఉపకారవేతనాలు, విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. లింగసముద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం బిటిఏ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సిహెచ్ బాలకోటయ్య తాను రచించిన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా బాను అనే సోషల్ ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. మండలంలోని భలేరావు పెదపవని జడ్పీ హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశరావు, కేజీబీవి ప్రత్యేకాధికారి కె సజన, ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశరావు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం దాసరి కోటేశ్వరరావు, బిటిఏ మండల అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర జిల్లా కౌన్సిలర్లు ఎం.భాస్కర్, రమణయ్య, ఉపాధ్యాయులు పి.దామోదర్, ఎస్ కె పర్వానా, తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవిలో ఉపాధ్యాయురాలు బానును సన్మానిస్తున్న బిటిఏ నాయకులు

గుడ్లూరు, జనవరి3: మహిళా ఉద్యమకారిణి, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీలకు విద్య అవసరం లేదనే ఆరోజుల్లో పాఠశాలలను ప్రారంభించి స్త్రీలకు విద్య నేర్పించిన గొప్ప ఆదర్శప్రాయురాలు సావిత్రిబాయి పూలే అని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కమల్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని జయంతి సభను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఈటీ జీవన్‌కుమార్, పద్మ, మల్లీశ్వరి, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



అన్నప్రాసన చేయిస్తున్న ఎంపీడీవో

పౌష్టికాహారం అందజేయాలి

వలేటివారిపాలెం, జనవరి3: చిన్నారులు, బాలింతలు, గర్భవతులు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీవో విజయ్‌శేఖర్ తెలిపారు. మండలంలోని నేకునాంపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఐసీడీఎస్ అధికారులు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారు మాధవి, సర్పంచ్ కంచర్ల ప్రకాష్‌రావు, ఏపిఎం లాజరు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి, అంగన్‌వాడీ కార్యకర్త రాధా తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ బ్రహ్మయ్య

చంద్రన్న బీమా నగదు అందజేత

కందుకూరు, జనవరి 3: పట్టణంలోని పడమర చాకలిపాలెంకు చెందిన కొచ్చెర్ల రమణమ్మకు చంద్రన్న బీమా పథకం కింద బుధవారం 5వేల రూపాయలు మాజీ కౌన్సిలర్ బ్రహ్మయ్య అందజేశారు. రమణమ్మ భర్త శ్రీను చనిపోవటంతో మట్టి ఖర్చుల కోసం ఈ మొత్తం అందజేశామని బీమామిత్ర స్వరూప తెలిపారు. శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన జె. మాల్యాద్రి మృతిచెందగా ఆయన భార్య రమణమ్మకు కూడా 5వేల రూపాయలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు చంద్రన్న బీమా ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

కందుకూరు

కందుకూరు - లింగసముద్రం - గడ్లూరు - ఉలవపాడు - వలేటివారిపాలెం

చంద్రన్న బీమా పథకం నగదు అందజేత



లింగసముద్రం, జనవరి3: మండలంలోని పెంట్రాల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జడ బ్రహ్మయ్య భార్య పున్నమ్మకు మంజూరైన 1,95,000ల రూపాయల బాండును రాళ్లపాడు ఆయకట్టు వైస్ ఛైర్మెన్ కిలారి కొండయ్య బుధవారం అందజేశారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చడమే లక్ష్యం

8 ఎమ్మెల్యే పోతుల రామారావు



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

కందుకూరు, జనవరి3: ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చి వారి అభివృద్ధికి పాటుపడటమే జన్మభూమి మా ఊరు కార్యక్రమ లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు అన్నారు. ఉలవపాడు మండలంలోని మన్నేటికోటలో బుధవారం జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అర్హులందరికీ రేషన్ కార్డులు రాలేదని, దరఖాస్తు చేసుకున్నవారిలో 30 శాతం మాత్రమే వచ్చాయని ప్రజలు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా ఆయన పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. డిఎస్ఓ లాగిన్‌లో కొన్ని కార్డులు ఆగిపోయినందున త్వరలోనే వారందరికీ కార్డులు వస్తాయని, ఈ సమస్యపై తాను చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నమ్మి, జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, సర్పంచ్ వీరంగంధం సత్యనారాయణ, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో ప్రభాకరబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 5 నుంచి 8 వార్డులలో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన వారికి రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఫించన్లను పంపిణీ చేశారు. ఆయా వార్డులలోని ప్రజలు ప్రధానంగా ఫించన్లు, పక్కా గృహాలు, నివాస స్థలాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 144 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ సిహెచ్ శ్రీనివాసన్, ప్రత్యేకాధికారి బ్రహ్మయ్య, హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు, దివి లింగయ్యనాయుడు, ఉప్పుటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం, జనవరి3: ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చి వారి అభివృద్ధికి పాటుపడటమే జన్మభూమి మా ఊరు కార్యక్రమ లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు చెప్పారు. మండలంలోని చినపవనిలో బుధవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ, వెలుగు, గృహనిర్మాణశాఖ, వాటర్‌షెడ్, రేషన్‌షాపులు, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులను ఒక చోటకు చేర్చి వారి సేవలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయో సమీక్షించడం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో జరుగుతుందన్నారు. వీరి సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించి ప్రజలకు వీరి సేవలు అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వచ్చే సీజన్‌కు సోమశిల జలాలను రాళ్ళపాడు ప్రాజెక్టుకు తీసుకొని రావడం జరుగుతుందన్నారు. చింతలదేవి వద్ద కేవలం 600ల మీటర్లు మాత్రమే కాలువ తవ్వకం పనులు జరగాల్సి ఉందన్నారు. సోమశిల జలాలను రాళ్ళపాడుకు తెప్పించే బాధ్యత తనదని ఆయన చెప్పారు. మంగళవారం దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నాగభూషణ శర్మ, మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, ప్రత్యేకాధికారి కెఎన్ రమేష్, టీడీపీ మండల అధ్యక్షులు చిట్టాబత్తిన వీరబాబు, ఎంపీటీసి నరసింహరావు, సర్పంచ్ మండూరి సుమతి, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెదపవనిలో బుధవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో నోడల్ అధికారి నాగభూషణ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కెఎన్ రమేష్, ఎంపీడీవో వై మహాలక్ష్మి, సర్పంచ్ సయ్యద్ నాయబ్‌రసూల్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం, జనవరి3: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బండారు మాధవి తెలిపారు. మండలంలోని నూకవరం, నేకునాంపురం గ్రామాలలో తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీఓ విజయ్‌శేఖర్‌ల ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి సందేశంను అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. లబ్దిదారులకు పింఛన్‌లు, రేషన్‌కార్డులు, చంద్రన్నభీమా ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇంటూరి యలమంద, సర్పంచ్ కంచర్ల ప్రకాష్‌రావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు బండారు సోమరాజు, ఘట్టమనేని సుబ్బారావు, ఇఓఆర్‌డి చెంచమ్మ, పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు బ్రహ్మయ్య, ఏపిఎం లాజరు, ఏపిఓ సమీర్‌బాషా, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ రామ్మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం, పోకూరు హస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్లు వెంకట్రావు, వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ ప్రసాద్, పోకూరు పశువైద్యాధికారి సుధాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సైదాబి, విక్టోరియారాణి, పిహెచ్‌సి వైద్యాధికారిణి మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు, జనవరి3: గ్రామాలలో అర్హత కలిగిన వారికి పింఛనులు రేషన్‌కార్డులతో పాటు గ్రామాలలో సరైన పైప్‌లైన్‌లు వేసి తాగునీటి సమస్యను తీర్చడంటూ పరకండపాడు అగ్రహారం ఎస్టీ కాలనీవాసులు జన్మభూమి- మా ఊరు సభలలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్యతో అల్లాడుతున్నామని పరకండపాడు, దప్పళంపాడు గ్రామస్థులు తెలియజేశారు. తహసీల్దార్ ఇందిరాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన మండలంలోని పరకండపాడు, దప్పళంపాడు గ్రామాలలో జన్మభూమి- మా ఊరు సభలను బుధవారం నిర్వహించారు. స్మశానవాటికలు లేక దహన సంస్కారాల సమయంలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని దప్పళంపాడు, పరకండపాడు ఎస్సీ కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పరకండపాడు అగ్రహారంలో పక్కాగృహాలకు 5 అర్జీలు, కొత్త రేషన్‌కార్డుల కోసం 4 అర్జీలు, పట్టాదారుపాస్‌పుస్తకం ఆన్‌లైన్ కొరకు 1 అర్జీ వచ్చినట్లు తెలిపారు. 72 మంది విద్యార్థులకు 76,400 విలువ గల ఉపకారవేతన పత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కృష్ణారావు, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ రమేష్, ఎంపీపీ ఇండ్ల శ్రీనివాసులు, సర్పంచ్ కాకర్ల బసవయ్య, పశువైద్యులు డా. శ్రీకాంత్, డాక్టర్ సందీప్, ఆర్ఐ లక్ష్మీప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.లెనీనా



పాల్గొన్న ఉపాధ్యాయినులు

కందుకూరు, జనవరి 3: సావిత్రీభాయి పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.లెనీనా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినిలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రీభాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం సావిత్రీభాయి చేసిన కృషిని కొనియాడారు. మనమంతా ఉపాధ్యాయినిలుగా ఉన్నామంటే నాడు ఆమె చేసిన కృషి ఫలితమేనని పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోను సావిత్రీభాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు డి.అనూరాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండముడుసుపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఇ.ఆనందరావు ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు డిఎల్ శ్యామలాకుమారి, డి.అనూరాధ, సిహెచ్ పద్మజ, కెవిఆర్‌ఎస్ పద్మకిషోర్, డి.నారాయణమ్మ, కె.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన ఉలవపాడులో బిటిఏ ఆధ్వర్యంలో సావిత్రీభాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సావిత్రీభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిటిఏ నాయకులు డి. కోటేశ్వరరావు, కె. మాల్యాద్రి, కెవి సురేష్, పి. శ్రీనివాసులు, కె. సురేష్‌బాబు, టివి రవి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

గుడ్లూరు, జనవరి3: న్యాయబద్ధంగా ఎస్సీల వర్గీకరణ కోసం పోరాడుతూ గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణమాదిగను తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ అరెస్టు చేయించడం దారుణమని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్‌మాదిగ అన్నారు. అరెస్టును నిరసిస్తూ స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నల్లరిబ్బన్‌తో బాడ్జీలు ధరించి స్థానిక బస్టాండ్ కూడలిలో ఆ సంఘాల నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం వాటిల్లింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగను వెంటనే విడుదల చేయకపోతే ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు సుందరం, భాస్కర్, దివాకర్, ధనరాజ్, రమేష్, అబ్రహం, ఏలేసా మాదిగ, అక్కిలగుంట ప్రకాశం, సిహెచ్ జైపాల్, ఎంపిటీసి సభ్యులు విజయ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు ఏలేసా మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో హోటల్ నిర్వాహకుడు

గుడ్లూరు, జనవరి3: గుడ్లూరు బస్టాండ్ సెంటర్‌లో ఇటీవల సీజ్‌చేసిన మద్యం దుకాణం సమీపంలో ఓ హోటల్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న జిల్లా ఎక్సైజ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ జనార్ధనరావు, ఎస్ఐ పోలారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి హోటల్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

సంక్షిప్తంగా



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఉపవాస దీక్ష

ఉలవపాడు, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ బిల్లుని ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా వత్తిడి తేవటం కోసం మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు ఉలవపాడులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సమయంలో వర్గీకరణ చేయిస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు పీఠమెక్కాక మాటమార్చి మాదిగలను మోసం చేస్తున్నారని, వైసీపీ అధినేత జగన్ అసలు వర్గీకరణ గురించే మాట్లాడటం లేదని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శించారు. ఈ ఆందోళనలో ఆర్.ముత్తు, ఎ. రవి, ఎ. రమేష్, జి. మరియదాస్, ఆర్. రవివర్మ, ఎస్. దేవవందనం, ఎస్. రవి, డి. పేతురు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలలో విజేతలు

వలేటివారిపాలెం, జనవరి3: కందుకూరులో డిశంబర్ 30, 31వ తేదీలలో జరిగిన డివిజన్ స్థాయి ఆటల పోటీలలో మండలంలోని జమీన్ ఉప్పలపాడులోని కేజీబీవి విద్యార్థినులు ఆటల పోటీలలో గెలుపొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. బి.మణి 200 మీటర్లు పరుగు పందెంలో తృతీయ బహుమతి సాధించారు. హైజంప్‌లో డి ఎస్తేరు రాణి, నాల్గవ బహుమతి సాధించింది. కబడ్డీ జట్టు రన్నర్ సాధించింది. తైక్వాండ్ పోటీలలో కె.చందనప్రియ, ఎం మేఘనలు విన్నర్స్‌గా నిలిచారు. పీఈటిని ప్రత్యేకాధికారిణి గోవర్ధిని, టీచర్లు అభినందించారు.

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఒక్కక్షణం
యువరాజ్	- ప్రాజెక్ట్ జడ్
ప్రశాంతి	- 2కంట్రీస్
కోటేశ్వర	- ఖాకి
రాఘవ స్క్రీన్-1	- హలో
రాఘవ స్క్రీన్-2	- ఎంసీఏ

అభివృద్ధి.. పేదల ఇంట ఆనందం

- అదే ప్రభుత్వ ధ్యేయం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- మంత్రి శిద్దా, ఎమ్మెల్యే స్వామి



మత్స్యకారులకు వలలు పంపిణీ చేస్తున్న మంత్రి శిద్దా, ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ రూరల్, జనవరి 3: రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రజలందరూ అండగా ఉండాలని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యే స్వామి కోరారు. ఊళ్లపాలెం పంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామ సభలో మంత్రి శిద్దా మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. రూ.24వేల కోట్లతో రెండు విడతలుగా రుణ మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. పొదుపు మహిళకు రూ.10వేలు ఇవ్వాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఎన్టీఆర్ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. చంద్రన్న బీమా పేదలకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తుందన్నారు. వైఎస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ అక్రమమార్గంలో లక్షల కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించి నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

ఎమ్మెల్యే డా.డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని అందేలా చూడడమే జన్మభూమి - మా ఊరు లక్ష్యమని అన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి ఆయా గ్రామాలలో ఉన్న ప్రజలకు అభివృద్ధి పనులు చేపట్టేబోయే పనుల గురించి వివరించాలని వారు కోరారు. ఎన్నో ఏళ్ళుగా కానిరాని అభివృద్ధిని టీడీపీ చేసిచూపిందన్నారు. ప్రతి పేదకూ లబ్ధి చేకూరాలన్నదే ధ్యేయమన్నారు. రూ.లక్షా 50వేలతో పేదవాడి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి శిద్దా, ఎమ్మెల్యే స్వామి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మత్స్యకారులకు వలలు, బాలింతలకు అన్నఅమృతహస్తం అందజేశారు. అనంతరం జరిగిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో పాలొని గర్భిణులకు పసుపు, కుంకుమ, పళ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లీడ్ పార్టనర్, నాయకులు దామచర్ల సత్యనారాయణ, కందుకూరు ఆర్డీవో మల్లికార్జున, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి జెన్నెమ్మ, ఎంపీడీవో ఎస్‌కె జమీవుల్లా, తహసీల్దార్ కామేశ్వరరావు, రాష్ట్ర అటవీ శాఖ పరిశీలకులు అనీల్‌కుమార్ మౌర్య, జడ్పీటీసీ ఎస్తేరమ్మ, ఎంపీపీ యాటగిరి శోభారాణి, మండలాధ్యక్షుడు వేల్పుల శింగయ్య, ఏఎంసీ వైస్‌చైర్మన్ పులి వీరప్రసాదు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమకుర్తి వెంకటేశ్వర్లు, పీబి చానల్ ప్రాజెక్టు చైర్మన్ మందలపు గాంధీచౌదరి, సీనియర్ నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి ప్రసాదరావు, శీలం సుబ్రమణ్యం, స్థానిక నాయకులు సర్పంచ్ ఆరేటి లక్ష్మీనారాయణ, నీటి సంఘం చైర్మన్ బాయిరెడ్డి మురళి, గ్రామ కన్వీనర్ గొల్లపోతు రాఘవులు, జన్మభూమి కమిటీ సభ్యులు చైతన్య, పొనుగోటి కొండయ్య పాల్గొన్నారు.

పొన్నలూరు : ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండడమే ప్రభుత్వ ధ్యే యమని ఎంపీప మండవ వీరకుమారి అన్నారు. బుధవారం అగ్రహారం, తిమ్మపా లెంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురుకు ఎంపీపీ వీరకుమారి చంద్రన్న కానుకలు అం దజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొం డ్రగుంట శ్రీనివాసరావు, మండల జన్మభూమి క మిటీ సభ్యులు మండవ ప్రసాద్, అగ్రహారం సర్పంచ్ రామాంజనేయులు, డీలర్ రామయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ పిల్లి వెంకటనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వెన్నూరు (కొండపి) : ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో జవాబుదారీతనం, పారదర్శక పాలన కొనసాగుతున్నదని ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రా మయ్య చౌదరి అన్నారు. వెన్నూరులో గ్రామ సర్పంచ్ పోతినేని కోటమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మా ట్లాడారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ రామయ్య చౌదరికి ఈ పాస్‌బుక్, టైటిల్‌డీడ్‌ను అందజేశారు. కార్యక్రమంలో రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు రామయ్య చౌ దరి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్తమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ, త హసీల్దార్ శ్రీశిల్ప, పెట్లూరు పీహెచ్‌సీ వైద్యు డు డా. కల్యాణ్ చక్రవర్తి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ధనుంజయవర్మ, ఏవో రాము, ఇరిగేషన్ ఏఈ రవికుమార్ పీఆర్ ఏఈ ఇమ్మానియేల్, వెలుగు ఏపీఎం రజియా, వీఆర్వో వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి : ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు అన్నారు. కాకర్లలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు నరసింహారావు, ఈఓఆర్‌డీ కెరాజశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరాజు, ఏపీవో వెంకట్రావు, ఏపీఎం హనుమంతరావు, పశువైద్యాధికారి సురేఖ, వైద్యాధికారి సంగీత, పలు శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



పొన్నలూరులో పూలేకు నివాళి

కొండపి : స్త్రీ విమోచన కోసం పోరాడిన తొలి కిరణం సావిత్రిబాయి పూలే అని బీటీపీ నాయకులు కొనియాడారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, ఇలవర ఉన్నత పాఠశాల హెచ్ఎం అనుపమ, బీటీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల మాధవరావు, కొండపి జోన్ బీటీపీ రాష్ట్ర కౌన్సిలర్ నూకతోటి ప్రసాద్, బీటీపీ నాయకులు అంబూరి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు దున్నా విరాట్‌బాబు, శ్రావణి, శ్రీదేవి, పాల్గొన్నారు. డీబీఎంఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజన మహా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోండ్రు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండలో సావిత్రిబాయిపూలేకు నివాళి

టంగుటూరు, జనవరి 3: మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహాత్మా జ్యోతీబాపూలే సహచరి సావిత్రీబాయిపూలే అని వక్తలు కొనియాడారు. టంగుటూరు, జమ్ముల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు స్త్రీలపై జరుగుతున్న అణచివేత, అసమానతలు రూపుమాపేందుకే సావిత్రీబాయి చేసిన కృషిని గుర్తు చేశారు. జమ్ములపాలెం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు సావిత్రీబాయి పూలే వేషధారణలతో అలరించారు. టంగుటూరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో దళిత రైట్స్ ఫెడరేషన్ జిల్లా అద్యక్షుడు టి అశోక్‌బాబు,దళిత బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ బుద్దకోటి,కొమ్ము సురేంద్ర, మనోహర్, బాలు, యశ్వంత్ జమ్ములపాలెం జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం గాలి మాణిక్య ప్రసాద్,ఉపాధ్యాయులు గంటా జాన్‌పీటర్‌సన్,సుకన్య,వాసంతి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు, జనవరి3: అన్ని పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు సావిత్రిబాయిపూలే సమాజం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో మహిళా ఉపాధ్యాయినులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.



టంగుటూరులో నివాళి

సింగరాయకొండ రూరల్, జనవరి3: పాత సింగరాయకొండ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లోని సావిత్రిబాయి పూలే 188వ జయంతి వేడుకలను ఘనంగా ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్ళు మాధవిలత, హిమబిందులకు ఈ సందర్భంగా శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి సారిగా ఉపాధ్యాయినీగా పనిచేసిన సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శప్రాయమన్నారు. అదేవిధంగా స్థానిక గురుకుల పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయ, ఉపాధ్యాయ సిబ్బంది సాంబశివరావు, భగీరథరావు, సుధాకర్, ప్రభాకరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం



విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

పొన్నలూరు, జనవరి3: విప్పగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ దేపూరి కొండలరావు 12 వేల రూపాయ ల విలువైన క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్ర దానోపాధ్యాయుడు శివరామకృష్ణ మా ట్లాడుతూ దాతల చేయూతతో పాఠశా ల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సరస్వతి విగ్రహానికి పూజలు

వల్లూరు (టంగుటూరు) జనవరి 3: వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సరస్వతి విగ్రహానికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వల్లూరు వెళ్లిన ప్రజాప్రతినిధులు,అధికారులు అంతా హైస్కూల్ ఆవరణలో అం దంగా అలంకరించిన సరస్వతి విగ్ర హం వద్దకు చేరుకున్నారు. వీరందరినీ పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మొలకలపల్లి శైలజ, ఎంపీడీవో ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

వాసేపల్లిలో సీమంతాలు

వాసేపల్లిపాడులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ అధికారుల నేతృత్వంలో గర్భిణులకు సీమంతాలు జరిపారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, పూలు, జాకెట్లతో సంప్రదాయ బద్ధంగా అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కనిగిరి



గ్రంథాలయం తనిఖీ

కనిగిరి టౌన్, జనవరి 3 : కనిగిరి గ్రంథాలయం పనితీరును జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వెన్నా పోలిరెడ్డి బుధవారం పరిశీలించారు.వార్షిక తనిఖీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కనిగిరిలోని ప్రతి ఇంటికీ గ్రంథాలయ సభ్యత్వం కల్పించాలని గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్‌కు సూచించారు.

సంక్షిప్తం



సావిత్రి బాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయులు

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

కనిగిరి, జనవరి 3 :స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం రాత్రి మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల యూటీఎఫ్ అధ్యక్షురాలు ఆదిలక్ష్మమ్మ జరిగిన సమావేశంలో హెచ్ఎం చాంద్‌బేగం మాట్లాడుతూ ప్రజాస్వామ్యవిలువల కోసం, విద్యావ్యాప్తికి సావిత్రీబాయి పూలే ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజిని దేవి, సుష్మా, సుబ్బరత్నమ్మ,రత్నకుమారి, అరుణ, పద్మ, ప్రమీలా, వయోలారాణి పాల్గొన్నారు. స్థానిక ఐకిడ్స్‌పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది.

వెలిగండ్లలో పొగాకు రైతులకు శిక్షణ

వెలిగండ్ల, జనవరి 3 : వెలిగండ్లలో పొగాకు పంటలో ఆకు రేలుపు, క్యూరింగ్, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెలిగండ్ల, రామగోపాలపురం, అగ్రహాం, ఇమ్మడిచెరువు రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. కనిగిరి పొగాకు బోర్డు, ఐటీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వేలం కేంద్రం అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ బార్నికి 800 కర్రలకు మించి లోడు చేయవద్దని సూచించారు. పొగాకులో ఇతర పదార్థాలు కలవకుండా జాగ్రత్తలు వహించాలని సలహా ఇచ్చారు, మండెలను పదిరోజులకోసారి తిరగవేస్తే నాణ్యత పెరుగుతుందన్నారు.

రంగునుబట్టి గ్రేడింగ్ చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పొగాకుపంట బెట్టవాతావరణం ఉందని పోటాషియం, నైట్రేట్ ద్రావణం పిచికారి చేయటం వలన బెట్ట నుంచి తప్పించవచ్చువచ్చు అన్నారు. శిక్షణలో ఐటిసి ప్రతినిధి ఎం. వెంకట్రావు, శ్రీపాములు,పొగాకు రైతులు. వెంకట్రావు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస - మిడిల్ క్లాస్ అబ్బాయి
సుదర్శన్ - హలో







పామూరులో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న మహిళా టీచర్లు, హనుమంతునిపాడులో ఎంపీపీ బలరామిరెడ్డి, కనిగిరిలో బీటీపీ నాయకులు

సావిత్రి బాయి సేవలు స్ఫూర్తిదాయకం

పామూరు, జనవరి 3 : సమాజ అభ్యున్నతికి ముఖ్యంగా మహిళా వికాసానికి సావిత్రిబాయి పూలే అందించిన సేవలు స్ఫూర్తి దాయకమని సర్పంచ్ డీవీ మనోహర్, జెడ్పీటీసీ సభ్యుడు ఎం. గురవయ్య అన్నారు. స్థానిక కేజీబీవీలో సావిత్రిపూలే జయంతిని బీటీఏ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంటరానితనం, మహిళా విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రి పూలీ పోరాటాలు చేశారని చెప్పారు. అనంతరం ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన లీలాకుమారి, భవానిలను సన్మానించారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర నాయకులు ఎం. ముసలయ్య, ఏపీటీఎఫ్ మండల కార్యదర్శి మచ్చా ప్రసాద్, బీటీఏ ఉపాధ్యాయులు జోసఫ్, ఎస్వీ ప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం గోవిందయ్య, టి. రమేష్, జె. శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, ఇంచార్జి ఎస్వో హెప్సిబా పాల్గొన్నారు.

ఆధనిక వనిత ..పూలే...

హనుమంతునిపాడు, జనవరి 3 : అధునిక భారతీయ వనిత సావిత్రీబాయిపూలే అని ఎంపీపీ గాయం బలరామిరెడ్డి కొనియాడారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రి భాయిపూలే జయంతిని నిర్వహించారు. రుగ్మతలను అరికట్టడంలో నేటి తరానికి ఆమే ఆదర్శమన్నారు. మహిళా విద్యాభివృద్ధికి బీజాలు వేసిన ధీరోత్తమరాలు అని ఎంఈవో పెద్దిరాజు అన్నారు. స్త్రీ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కె. శేషయ్య ఆధ్వర్యంలో పూలే జయంతి జరిగింది. కార్యక్రమంలో చీకటి రోశయ్య, బొప్పరాజు సుబ్బారావు, సర్పంచ్ వరలక్ష్మి, వయోజన విద్య పర్యవేక్షకుడు గాయం వెంకటరెడ్డి, యక్కం టి శ్రీనువాసులురెడ్డి, ముక్కు నర్సయ్య, షేక్ బాబునా, కేశవరావు, మోషే, మల్లికార్జున పాల్గొన్నారు.

ఆమె సేవలు ఆదర్శనీయం

కనిగిరి టౌన్, జనవరి 3 : మహిళా లోకానికి సావిత్రి బాయి పూలే ఆదర్శప్రాయమని బీటీపీ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా బీటీపీ కార్యాలయంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మజ్యోతిరావుపూలే సహ ధర్మచారిణిగా సావిత్రీబాయిపూలే కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారని చెప్పారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, రచయిత్రిగా, సంఘసంస్కర్తగా సమాజ వికాసానికి సేవలు అందించారని చెప్పారు. బీటీపీ నాయకులు కె. శేషయ్య, అంథోని, దేవూరి వెంకటేశ్వర్లు, ఎంఆర్పీఎస్ నాయకులు రవికుమార్,పెద్దన్న,ప్రేమ్‌కుమార్, అల్లూరయ్య, రంగారావు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి

పందువ సర్పంచ్‌పై గ్రామస్థుల ధ్వజం

వెలిగండ్ల, జనవరి 3 : అంతర్గత రోడ్లు లేవని తమ సర్పంచ్‌కు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని పందువ గ్రామస్థులు ధ్వజమెత్తారు. వేరే దారిలేక తమ సొంత నిధులతో రోడ్లువేసుకొని, చిల్లచెట్లు తొలగించుకున్నామని వారు మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డికి వివరించారు. ఈ విషయంలో సర్పంచ్, గ్రామస్థుల మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులకు రంగ ప్రవేశంతో సమస్యను సద్దుమనిగింది. పందువలో బుధవారం జరిగిన గ్రామసభ వివరాలు ఇలా ఉన్నాయి. భూములు అన్‌లైన్ చేయనిచెప్పి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించడం లేదని అక్కడి రైతులు వాపోయారు. పందువ ఎస్సీకాలనీలో గృహనిర్మాణాలకు ఎన్నిసార్లు అర్జీలు అందజేసిన ఫలితం లేదని వాపోయారు. పింఛన్లు సక్రమంగా ఇవ్వకపోగా, ఉన్న పింఛన్లు తొలగించారని వృద్ధులు గ్రామసభలో ధ్వజమెత్తారు. దీనికి స్పందించిన శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ, అధార్ కార్డులో వయస్సు తక్కువ ఉండడం... భూమి 5 ఎకరాలకు మించి ఉంటే పింఛన్లు అగిపోతాయన్నారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరైలా చేస్తానని తెలిపారు. గ్రామస్తులు మంచినీటి సమస్య లేవనెత్తగా, రూ. 250 కోట్లతో మంచినీటి సమస్య పరిష్కరిస్తున్నట్టు కాశిరెడ్డి తెలిపారు. జాళ్ళపాలెంలో జరిగిన జన్మభూమి సభలో రైతులు సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, తహసీల్దార్ ఈ. చంద్రావతి, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, ఈవోఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, ఏవో షేక్ జైనులాబ్దిన్, సూపర్‌వైజర్ పార్వతి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, గుంటక జయరామిరెడ్డి పాల్గొన్నారు.

మలుపులతో ప్రమాదాలు

కనిగిరి, జనవరి 3 : కనిగిరి, పామూరు మార్గ మధ్యలో పలు మలుపులు ఉండడంతో నిత్యమూ ప్రమాదాలు జరగుతున్నాయి. ఈ మార్గంలో ఇప్పటికే ఐదుగురు మృతిచెందగా, 40 మందికి పైగా గాయపడ్డారంటే అక్కడ పరిస్తితిని అర్థం చేసుకోవచ్చు. రోడ్డుప్రమాదాల నియంత్రణకు పోలీసు అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్న ప్రమాదాలు అగటం లేదు. మలుపులు వద్ద తగిన సూచికలు ఏర్పాటు చేయకపోవటం, మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణమవుతుంది. దీంతో అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నారు.

సంఘటనల వివరాలు

- మాచవరం వద్ద పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని కారు ఢీకొట్టడంతో ఆ విద్యార్థి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.
- బాలు రవీంద్రరెడ్డి భార్యతో కలిసి కొత్తూరు వద్ద వాకింగ్‌కు వెళ్తుండగా వ్యాన్ ఢీకొట్టడంతో తీవ్ర గాయపడి ఆస్పత్రికి తీసుకెళ్ళగా దుర్మణం పాలైయారు.
- వగ్గంపల్లి వద్ద మోటారుసైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని మినీ లారీ ఢీకొనగా తీవ్రగాయాలకు గురికాగా గుంటూరు ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు.
- రావిగుంటపల్లి టోల్ గేట్ వద్ద పొద్దుటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వ్యాన్‌ను ఢీకొట్టడంతో బస్సులోని 20 మందికి పైగా గాయపడ్డారు కనిగిరి, పామూరుఆసుపత్రిలో చికిత్సపొందారు.
- రావిగుంటపల్లి టోల్‌గేటు వద్ద అయిల్ ట్యాంకర్ మోటారు ఢీకొనడడంతో ఒకరికి గాయాలైయ్యాయి.
- ట్రావెల్ బస్సు పామూరు బైపాసులో అదుపుతప్పి బోల్తా పడడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది తీవ్రగాయాలకు గురయ్యారు.
- విరాట్ నగర్ వద్ద నెల్లూరురోడ్డుపై వేగంగా వస్తున్నకారు ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంబాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.
- వగ్గంపల్లి వద్ద కారు, మోటారుసైకిల్ ఢీకొనటంతో మోటారుసైకిల్‌పై వస్తున్న వ్యక్తి తీవ్రగాయాలకు గురై మరణించారు.

హెచ్చరిక బోర్డులు

నకరేకల్ - ఏర్పడు రాష్ట్రీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్ల ప్రాంతంలో సరైన హెచ్చరిక బోర్డులు, శాశ్విత చర్యలు లేకపోవడంతో ప్రయాణికులు బలవుతున్నారు. కనిగిరి- పామూరు రాష్ట్రీయ రహదారి రోడ్డుమార్గంలో మలుపులు అధికంగా ఉండటం, మలుపులువద్ద ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాష్ట్రీయ రహదారిగా ఏర్పడటంతో వాహనాలు మితిమీరిన వేగంతో ముందుకు సాగి ప్రమాదానికి కారణమైంది. ఇప్పటికైనా నివారణా చర్యలు చేపట్టాలి.

కలెక్టర్ దృష్టికి నీటి సమస్య

కనిగిరి, జనవరి 3 : కనిగిరి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొనివుందని రూ. 50లక్షలతో కూడిన ప్రతిపాదనలను బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్‌ను ఎమ్మెల్యే కదిరి బాబూరావు కలిసి అందజేశారు ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని అందించాలని కోరారు.



సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

అరివేముల గ్రామసభలో కనిగిరి ఎమ్మెల్యే కదిరి బాబూరావు

కనిగిరి, జనవరి 3 : ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. సీయస్‌పురం మండలం అరివేములలో బుధవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. రూ 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లు, రూ 10 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, వాటర్‌ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కదిరి మాట్లాడుతూ అరివేములలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతిపక్షాలు గల్లంతవుతాయన్నారు. జన్మభూమి దృష్టికి వచ్చిన వినతులను ఆన్‌లైన్ చేసి పరిష్కరిస్తామని అభయమిచ్చారు. కార్యక్రమంలో కదిరి ప్రకాష్‌రావు, ఎంపీపీ టి. పెద అల్లూరయ్య, జెడ్పీటీసీ సభ్యుడు ఎం. డేవిడ్, జిల్లా పీఏసీసోసైటి అధ్యక్షుడు చల్లా రామపులు, షేక్ అబ్బుల్లా, కె. వెంకటాద్రి, ఎన్‌సీ మాలకొండయ్య, సుబ్బరాయుడు, అంకయ్య, పంచాయతీ రాజ్ డీఈ చెంచురామయ్య, ఎంపీడీవో కె. శ్రీనివాసులు, సీడీపీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి.



రేషన్‌కార్డులు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ దారపనేని



ఇళ్ల పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కదిరి

పేదల సంక్షేమానికి కృషి

పామూరు, జనవరి 3 : పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కంభాలదిన్నె,బోడవాడలో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాతి కానుకలను ఏఎంసీ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. పలువురు వివిధ సమస్యలపై అర్జీలు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు,సర్పంచ్ గోళ్ళ మాల్యాద్రినాయుడు, మల్లెబోయిన గురుబ్రహ్మం, జన్మభూమి కమిటీ సభ్యుడు దేవరపు మాల్యాద్రి, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎం.నాగభూషణరావు, సూపరింటెండెంట్ కె.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోండి

పీసీపల్లి, జనవరి 3 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్, ఎంపీడీవో షేక్ మౌలాసాహెబ్, డీ. సురేష్‌బాబు సూచించారు. వేపగుంపల్లి, వెంగళాయపలిలో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. పింఛన్లకు 9, రేషన్‌కార్డులకు 21, ఇళ్ల కోసం 2, పట్టాదారు పాసుపుస్తకాలకు2, విద్యుత్తుకు సంబంధించి 3, తాగునీటి సమస్యపై 2, పశువైద్యం కోసం ఒకటి చొప్పున అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వేపగుంపల్లి సర్పంచ్ గొడ్డేటి మాలకొండయ్య, శీలం సుదర్శన్ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

మంచినీటి సమస్యపై చైర్మన్‌ను నిలదీసిన మహిళలు

కనిగిరి టౌన్, జనవరి 3 : శంఖవరంలో బుధవారం జరిగిన గ్రామసభలో స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో మంచినీటి సమస్య నెలకొన్నా పట్టించుకోరేమని నగర పంచాయతీ చైర్మన్ షేక్ చినమస్తాన్‌ను మహిళలు నిలదీశారు. ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మొక్కుబడిగా నిర్వహించే జన్మభూమి కార్యక్రమాలు తమకెందుకని ప్రశ్నించారు. గత జన్మభూమిలో కూడా శంఖవరంలో ప్రజలు మంచినీటి ఎద్దడితో అల్లాడుతున్నామని చెప్పినపుడు సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. దీంతో గ్రామసభ రసాభాసగా మారింది. పోలీసులు రంగ ప్రవేశం చేసినా ఫలితం లేకపోయింది. కమిషనర్ కేవీ పద్మావతి మాట్లాడుతూ మంచినీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు నిరసన విరమించారు. స్థానికులు పలుసమస్యలపై అర్జీలు అందజేశారు. కృష్ణాపురం,వంగపాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలో గ్రామస్తులు పింఛన్లు, రేషన్‌కార్డులు,ఇళ్ళస్థలాలకు కోసం 18 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో పి. కోదండరామయ్య, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ చిరంజీవి పాల్గొన్నారు.

పంట నష్టం సర్వేలో అవకతవకలు

హనుమంతునిపాడు, జనవరి 3 : పంటనష్టం సర్వే వ్యవసాయ సిబ్బంది అవకతవకలను పాల్పడుతున్నారన్న విషయం జన్మభూమి గ్రామ సభ దృష్టికి వచ్చింది. దీనిపై దాసళ్ళపల్లి, కొటగుండ్ల, దొడ్డిచింతల, సీతారామపురం జన్మభూమి మా ఊరు గ్రామసభలో అధికారులను బుధవారం రైతులను నిలదీశారు. మినుము పంట కోతలు పూర్తయిన తరువాత నష్టపరిహారం అంచనా వేయడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ధ్వజమెత్తారు. ఎంపీపీ గాయం బలరామిరెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా అధికారులు సర్వే నిర్వహించాలని కోరారు. సీతారామపురం జన్మభూమి గ్రామసభలోను పంట నష్టం, నీటి సమస్యపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థుల ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సభల్లో తహసీల్దార్ జీ. సావిత్రీదేవి, ఎంపీడీవో మల్లికార్జునరావు, ఈశ్వరమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు దేవిరెడ్డి రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, కందుల సుబ్బారెడ్డి, బ్రహ్మంగౌడ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సమావేశం

కనిగిరి టౌన్, జనవరి 3 : 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులందరికి ఉద్యోగాలు తప్పని సరిగా వస్తాయని ఆయా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దొర్నాల కొండారెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో 1998 డీఎస్సీ అభ్యర్థులతో బుధవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా సీఎం చంద్రబాబును, మంత్రి లోకేష్‌ను, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావులను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. సమావేశంలో అభ్యర్థులు మీరా, మురళి, చాంద్, జిలాని, నాగేశ్వరరావు, దయాకర్, భాస్కర్, ఖలీల్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కదిరి పర్యటన

పామూరు, జనవరి 3 : ఎమ్మెల్యే కదిరి బాబూరావు గురువారం కోడిగుంపల, బలిజపాలెంలో జరిగే జన్మభూమి మా ఊరు గ్రామసభలకు హాజరుకానున్నారని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ తెలిపారు. ఈ గ్రామసభలకు ఏఎంసీ చైర్మన్ దారపనేని దారపనేని చంద్రశేఖర్, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలే దోహదపడతాయని చెప్పారు. గ్రామస్థులు గ్రామసభలకు తరలిరావాలని సర్పంచ్‌లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఓబయ్య మృతి టీడీపీకి లోటు



ఓబయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఏఎంసీ దారపనేని

పామూరు, జనవరి 3 : బుక్కాపురం మాజీ సర్పంచ్ పిన్నెబోయిన ఓబయ్య మృతి గ్రామ టీడీపీ పార్టీకి తీరని లోటు అని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఓబయ్య మృతదేహంపై బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శ చేసిన వారిలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు దేవరపు మాల్యాద్రి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మల్లెబోయిన గురుబ్రహ్మం, సింగిల్‌విండో అధ్యక్షుడు బోయిళ్ళ నారాయణరెడ్డి, ఎం.గంగరాజు యాదవ్, రాహుల్ యాదవ్ ఉన్నారు.

సంక్షిప్తం



ఉభయదాత సాయిని సన్మానిస్తున్న దేవస్థాన నిర్వాహకులు

అన్నదానానికి విరాళం

పామూరు, జనవరి 3 : స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో అన్నదానం కోసం మాజీ ఎంపీపీ వైవీ శేషారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు యాదాల జ్యువెలరీస్ అధినేత వైవీ సాయి కిరణ్ రూ. 41,116లు ఆర్థిక విరాళాన్ని దేవస్థాన నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్, నాగవైష్ణవి దంపతులను సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షుడు వీ సత్యనారాయణ, యాదాల అనురాధ, కావిటి సుబ్బయ్యదేవస్థాన నిర్వాహకులు గుత్తి రాజా, బులియన్ మార్కెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్టు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో వైద్య శిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ గద్దే

సీఎస్‌పురం(పామూరు), జనవరి 3 : నిరుపేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ గద్దే ఏడుకొండలు పేర్కొన్నారు. అంబవరం కొత్తపల్లిలో బుధవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని డాక్టర్ గద్దే ఏడుకొండలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

బీమా నగదు అందజేత

పామూరు, జనవరి 3 : స్థానిక తూర్పువీధిలోని పోశం దొరసానమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. చంద్రన్నబీమాలో సభ్యురాలు కావటంతో మృతురాలి కూతురు లక్ష్మమ్మ మట్టిఖర్చుల కింద రూ. 5వేలు నగదును బీజేపీ జిల్లా నాయకులు కేవీ రమణయ్య చేతులు మీదుగా నగదు అందజేశారు. చంద్రన్న బీమా పేదలకు వరమని పేర్కొన్నారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. వారివెంట బీమా మిత్ర గీత, మండల సమైక్య అధ్యక్షురాలు కె. సుభాషిణి, పీ. వెంకట రమణయ్యపీ. తిరుపతయ్యలు ఉన్నారు.

కొండపి

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



జరుగుమల్లి, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని ఎంపీపీ పోటు పద్మావతి సూచించారు.బుధవారం మండలంలోని చిరికూరపాడు, ఎడ్లూరుపాడు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి.ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



అనుమానాస్పద వ్యక్తులపై సమాచారమివ్వాలి

పాకల (సింగరాయకొండ రూరల్) జనవరి 3 : సముద్ర మార్గం ద్వారా అనుమానాస్పదంగా వ్యక్తులు ఎవరైనా వస్తే తమకు సమాచారం తెలియచేయాలని మెరైన్ ఎస్‌ఐ శివకుమార్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం మండలంలోని పాకల సముద్ర తీర ప్రాంతంలో ఆయన మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వేటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం సముద్ర తీరంలో అలలు 50 మీటర్లు ముందుకు వచ్చి సిమెంటు రోడ్డు ధ్వంసమై అక్కడ ప్రజలు భయాందోళనలకు గురయ్యారని దీని వల్ల మత్స్యకారుల పర్యాటకులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో 1093 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఆయనతోపాటు మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.



సీపీఐ మండల కమిటీ ఎన్నిక

సింగరాయకొండ రూరల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరిని మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ అన్నారు. పట్టణంలోని స్థానిక సరస్వతి కల్యాణ మండపంలో బుధవారం జరిగిన సీపీఐ మండల మహాసభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఎస్‌కె జాకీర్ హుస్సేన్, సహాయ కార్యదర్శిగా కె.రాంప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏఐటీయూసీ కార్మికులకు గుర్తింపు కార్డులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమారెడ్డి, కె. వీరారెడ్డి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య పాల్గొన్నారు.

మంచు ముంచేనా..!

- పొంచివున్న వైరస్, వ్యాధులు
- జాగ్రత్తలు పాటించకుంటే ప్రమాదం
- వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం

సింగరాయకొండ రూరల్, డిసెంబర్ 25: మంచు ప్రభావం ఎక్కువగా పెరిగింది. ఇలాంటి పరిస్థితులలో జాగ్రత్తలు పాటించకపోతే వ్యాధులకు గురయ్యే అవకాశముంది. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలని 98.4 డిగ్రీల ఫారెన్‌హీట్ ఉష్ణోగ్రత అవసరం ఏమాత్రం పెరిగినా, తగ్గినా శరీరం తట్టుకోలేదు. పనులకు వెళ్ళే రైతులకు, ఇతర కూలీలలకు ఎంతో ఇబ్బందికరంగా మారింది. ప్రధాన కూడళ్లలో మంచు కురుస్తూనే ఉండడంతో ఉద్యోగులకు, పాదచోదకులకు వాహనదారులకు, జాతీయ రహదారిపై వందల సంఖ్యలో లారీలు, బస్సులు, ఇతర వాహనాలు నిలిపివేస్తున్నారు. వృద్ధులు, చిన్నారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. చలి తీవ్రత కారణంగా ఇన్‌ఫ్లూమెంటా, పోల్కీపారమ్ వంటి వైరస్‌లు దాడి చేస్తాయి. దీని వలన నిమోనియా సోకి ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం పడుతోంది. చేతులు, కాలివేళ్ళు, చెవుల చివరి భాగాలకు రక్త ప్రసరణ ఆగి చర్మవ్యాధులకు దారితీస్తుంది. ఫంగస్ సమస్య తలెత్తుతుంది. రోగనిరోధకశక్తి సన్నగిల్లుతోంది. దగ్గు, లంగ్ ఎలర్జీ చలికారణంగా 60ఏళ్ళు వయస్సు దాటినవారు, ఐదేళ్ల చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

విటమిన్ సీతో మేలు

మిగిలిన కాలాలతో పోలిస్తే చలికాలంలో ఇబ్బందులుంటాయి. శరీరం పొడి బారుతోంది. ఈ కాలంలో విటమిన్-సీ లభించే పదార్థాలు ఎక్కువగా తినాలి. ప్రధానంగా నిమ్మ, బత్తాయి, కమలా పండ్లను తీసుకోవాలి. వీటిని తినడం వలన జలుబు వస్తుందన్న అపోహ వీడాలి. ఒంట్లో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఉండేందుకు సీ విటమిన్ దోహదపడుతుంది.

చిన్నారులకు సూచనలు

చిన్నపిల్లలను చలిలో బయటకు తీసుకురాకుండా ఉండాలి. చలిగాలిలో స్నానం చేయించకూడదు. అత్యవసరంగా బయటకు తీసుకెళ్ళాలంటే తల శరీరానికి నూలు వస్త్రాలు తొడగాలి. తగ్గని జలుబు, జ్వరం ఉంటే వెంటనే చిన్నపిల్లల వైద్యులను సంప్రదించాలని అల్ప ఉష్ణోగ్రతలు, పొగమంచులకు చిన్నారులను దూరంగా ఉంచాలి.



పొగ మంచులో ప్రయాణిస్తున్న వాహనచోదకులు

ప్రయాణాలలో జాగ్రత్తలు

ఈ కాలంలో వాహనాలపై ప్రయాణం చేసేవారు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మంచు దట్టంగా ఉన్నప్పుడు సమీపంలో ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు కనిపించరు. వాహనాలకు వెనుకా ముందు తక్కువ వెలుతురులో ఎక్కువగా కనిపించే రేడియం స్టిక్కర్లను అతికించాలి. మంచు తెరల నుంచి ప్రసరించే వెలుతురు కనిపించే వరకు వాహనాలకు పసుపురంగులో వెలిగే ఫాగ్ ల్యాంప్ ఏర్పాటు చేసుకోవాలి. వాహనాల లైట్లు, సిగ్నల్ దీపాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలి. పరిమిత వేగంతో వాహనాలు నడపాలి. ప్రయాణంలో మఫ్లర్లు, చలికోట్లు, హెల్మెట్‌లు ధరించడం మంచిది. తీవ్రమైన చలి, మంచులో ప్రయాణించకుండా ఉంటే మేలు.

- సీఐ దేవప్రభాకర్

ఇది వైరస్ కాలం

ఎన్నడూ లేనివిధంగా చలితీవ్రంగా ఉంది. ఈ కాలంలో వైరస్ ప్రభావం ఉంటుంది. ఊపిరితిత్తుల వ్యాధులు ప్రబలి ప్రాణాంతకమైన పరిస్థితికి చేరుకొనే ప్రమాదం ఉంది. ఒక్కసారిగా రక్తం సరఫరా తగ్గి గుండె, ఊపిరితిత్తుల వ్యాధులకు దారి తీస్తోంది. అందు వలన ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి.

- క్రాంతి కిరణ్, ప్రభుత్వ వైద్యుడు

పారదర్శకంగా సాధికార మిత్రలు సేవలందించాలి

వల్లూరు (టంగుటూరు) జనవరి 3: కుటుంబ సంక్షేమానికే రాష్ట్ర ప్రభుత్వం సాధికార మిత్రలను ప్రవేశపెడుతుందని ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. వాసేపల్లిపాడు, వల్లూరులలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి.ఈగ్రామ సభల్లో ఎంపీపీ మాట్లాడుతూ సాధికార మిత్రల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతి కుటుంబానికి అందించడం సాధికార మిత్రుల లక్ష్యమని, వీరు వారికి కేటాయించబడ్డ కుటుంబాల అభివృద్ధికి జవాబుదారీతనంగా వ్యవహరిస్తారన్నారు. కుటుంబానికి రూ10వేలు ఆదాయం చూపిండమే ప్రభుత్వ కర్తవ్యం అని,ఆదిశగా సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు ఎంపీపీ వెల్లడించారు. వల్లూరు సభలో ఎస్సీ కాలనీ మహిళ మాట్లాడుతూ తమకు విద్యుత్ లైన్ వేసి వీధి దీపాలు అమర్చాలని కోరారు.చాలా కాలంగా అడుగుతున్నా పట్టించుకోవడవం లేదని, చీకటి పడితే ఇంటి నుంచి బయటకు రావాలంటే పాములు, ఇతర విషపురుగులతో భయంగా ఉందన్నారు. ఇందుకు విద్యుత్ ఏఈ సమాధానం చెప్తూ బడ్జెట్ లేని కారణంగానే పనులు చేయలేక పోయారని, బడ్జెట్ రా గానే ముందుగా ఇదే పని పూర్తి చేస్తామని చెప్పారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేసి, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. వాసేపల్లిపాడు, పశు, సాధారణ వైద్య శిబిరాల్లో న ర్సంచ్‌లు రవిబాబు, సుబ్బమ్మలు హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్‌తో పాటుగా మండల పరిషత్ ఉ పాధ్యక్షురాలు శైలజ,తహశీల్దార్ ఎం.రాజ్యలక్ష్మి,ఎంపీడీఓ హనుమంతురావు,మండల జన్మభూమి కమిటీ సభ్యులు కామని విజయకుమార్,బెజవాడ వెంకటేశ్వర్లు,వల్లూరు, జన్మభూమి కమిటీ సభ్యుడు బొజ్జా శ్రీనివాసరావు, మొలకలపల్లి శ్రీనివాసరావు,ఏపీఎం తూమాటి రాజారావు, ఏపీఓ రాఘవరాజు,మండల పశువైద్యాధికారి డాక్టర్ సుధీర్‌బాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ఈహరిబాబు, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్





పద్మావతికి నివాళులర్పిస్తున్న దామచర్ల, జూపూడి, పోతుల, మాజీ మంత్రి మాగుంట మహీధర్‌రెడ్డి

పద్మావతికి ప్రముఖుల నివాళి

జరుగుమల్లి, జనవరి 3: పిన్నిక పద్మావతి మరణించినా ఆమె 8 మంది జీవితాల్లో వెలుగునిచ్చి పునర్జన్మకు జీవం పోసు కున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. బుధవారం పంగులూరివారిపాలెంలో పిన్నిక పద్మావతి సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆమె అవయవదానం చేయటం పట్ల కొనియాడారు. ముందుగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు, కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కరణం వెంకటేష్, దామచర్ల సత్యనారాయణ, వైసీపీ కొండపి సమన్వయ కర్త వరికూటి అశోక్‌బాబు, జిల్లా డెయిరీ డైరెక్టర్ కంచర్ల ప్రసాద్, ఎంపీపీ పోటు పద్మావతి, జడ్‌పిటీసీ గాలి పద్మావతి, టంగుటూరు ఎంపీపీ చంద్రశేఖర్ టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి రామాగోపి, పోటు పెదబాబు, చాగంటి శ్రీహరి, గుండపనేని స్వాములు, కంచర్ల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, కొమ్మాలపాటి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు అన్నప్రాసన

వెన్నూరు (కొండపి) జనవరి 3: ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం వెన్నూరులో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా 7 వ నెల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు బాలామృతం అందజేశారు. తక్కువ ఖర్చుతో పోషకాహార విలువలు గలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారాన్ని వినియో గించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, ఎంపీపీ దేపూరి రత్నమ్మ, వెన్నూరు ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ, తహసీల్దార్ శ్రీశైల, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సడీపీవో క్రిష్ణకుమారి, సూపర్‌వైజర్ సుశీలాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీవో

పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

మార్టూరు, జనవరి 3: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సంతమాగులూరు ఐసీడీఎస్ సీడీపీవో బి. విజయలక్ష్మి అన్నారు. వలపర్ల గ్రామంలో బుధవారం నేతాజీ విద్యా సంస్థ డైరెక్టర్లు ఎస్కె కరిముల్లా ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి నిర్వహించారు.

సంక్షిప్తం

వలపర్లలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మార్టూరు, జనవరి 3: మండలంలోని వలపర్ల గ్రామంలో పావులూరి అనిల్ అనే వ్యక్తి బుధవారం ఇంటిలో ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు 108లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆర్‌టీఏ అధికారులమంటూ బురిడీ

మార్టూరు, జనవరి 3: ముగ్గురు వ్యక్తులు ఆటోవాలాను ఆర్‌టీఏ అధికారులమంటూ బెదిరించి అతని వద్ద 1000 రూపాయలు లాకున్న సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగింది. బుధవారం యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన దేవర కొండ నాగేశ్వరరావు ఆటోలో పరదాలు దించుతుండగా ఓ వ్యక్తి వచ్చి తాము ఆర్‌టీఏ అధికారినని, ఆటోలకు సంబంధించిన సర్టిఫికెట్లు చూపించాలని కోరారు. అతన్ని రోడ్డుకు ఆవలి వైపు పార్కింగ్ చేసి ఉన్న కారు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ అతన్ని 5 వేలు డిమాండ్ చేయగా నాగేశ్వరరావు 1000 రూపాయలు ఇచ్చాడు. ఈ విషయంపై అనుమానం వచ్చిన నాగేశ్వరరావు సమీపంలోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అందుకు సంబంధించి గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

చినగంజాం, జనవరి 3 : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.చంద్రశేఖర్ అన్నారు. జాతీయ మహిళాదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పి.హిమవంతేశ్వరి, నాగకుమారిని ఘనంగా సన్మానించారు.

సౌభాగ్య ఆంధ్రే ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమి సభలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు (యద్దనపూడి) : రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వధ్యేయమని


మార్టూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మార్టూరు పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామ సభ జరిగింది. నవ్యాంధ్రలోని ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటూ ఆనందంగా ఉండాలనే ధ్యేయంతో అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. మార్టూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని రూ.2కోట్ల వ్యయంతో ఆధునికీకరించామని, ఇప్పుడు రోజుకు 300 ఓపీలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 335మందికి రేషన్ కార్డులు, 100మందికి పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఉగాదికి మరో 250మందికిపెన్షన్లు అందజేస్తామన్నారు. గర్భిణులకు సీమంతాలను ఎమ్మెల్యే ఏలూరి, సీడీపీఓ విజయలక్ష్మి నిర్వహించారు. ఎంఈఓ వస్త్రనాయక్, తహసీల్దార్ మధుసూధనరావు, ఎంపీపీ తాళ్లూరి మరియమ్మ, జడ్పీటీసీ శివరాత్రి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు

చిననందిపాడు(పర్చూరు),జనవరి 3: జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పర్చూరు నియోజవర్గ ప్రత్యేక అధికారి చక్రవర్తి అన్నారు. బుధవారం మండలంలోని చిననందిపాడు, ఇనగల్లు, అన్నంబొట్లవారిపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. చిననందిపాడు గ్రామంలో సర్పంచ్ ఆళ్ల మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన గ్రామసభ జరిగింది. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న పండుగ కానుక సరుకులను లబ్ధిదారులకు అందజేశారు. జెడ్పీటీసీ దాసరి ఉషారాణి, సర్పంచ్ ఆళ్ల మోహన్‌రావు, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించి రైతులకు సాగునీటితోపాటు, తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని నల్లమడ రైతులు నియోజకవర్గ ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందజేశారు. అన్నంబొట్లంవారిపాలెంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం గ్రామసర్పంచ్ దారా సుమతి అధ్యక్షతన జరిగింది తహసీల్ధార్ తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు, ఎంఇవో దామా నాగేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

కొణికి (ఇంకొల్లు) , జనవరి 3:గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు దోహదం చేస్తాయని జన్మభూమి పర్చూరు నియోజకవర్గ స్పెషలాఫీసర్ ఏ.ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొణికి,దుద్దుకూరు గ్రామాల్లో బుధవారం జరిగిన గ్రామసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కొణికిలో జరిగిన గ్రామ సభకు సర్పంచ్ పి.ఎలియాజర్,దుద్దుకూరులో ఆగ్రామ సర్పంచి చిగురుపాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

యద్దనపూడిలో..

యద్దనపూడి, జనవరి 3 : రాష్ట్రంలోని సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని యద్దనపూడి జడ్పీటీసీ ఇంటూరి సౌజన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దివారిపాలెంలో ఎంపీడీఓ రాంబాబు అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుక, పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఇంటూరి మురళి, సీతయ్య, రంగయ్యచౌదరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


పర్చూరులో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి చక్రవర్తి

రేపు ఇంకొల్లులో ముత్యాల ముగ్గుల పోటీలు

ఇంకొల్లు ,జనవరి 3: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్,ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు ఈ నెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు జరగుతాయని నిర్వాహకులు తెలిపారు.చుట్టుప్రక్కల మండలాలలోని ఆసక్తి గల మహిళలు పాల్గొనాలని కోరారు. విజేతలకు ఆకర్షణీయమైన గిఫ్ట్‌లతో పాటు ముగ్గువేసిన ప్రతి మహిళకు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 8247067774, 9985702870 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు ప్రదర్శన

అన్నంబొట్లంవారిపాలెం(పర్చూరు): మండల పరిధిలోని అన్నంబొట్లవారిపాలెం గ్రామంలోని స్వర్గీయ గోరంట్ల రత్తయ్య ప్రాంగణంలో ఈనెల 13 నుంచి రాష్ట్రస్థాయి బండ లాగుడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు జరుగుతాయని కమిటీ నిర్వహకులు గోరంట్ల భాస్కరరావు, కొనకంచి సుబ్బారావు తెలిపారు. పెద్దసైజు విభాగంలో మొదటి బహుమతి రూ.60,116, రెండో బహుమతి రూ.40,116, మూడో బహుమతి రూ.20,116, నాల్గో బహుమతి రూ.15,116, ఐదో బహుమతి రూ.10,116, ఆరో బహుమతి రూ.10,116 , 7వ బహుమతి రూ.5,116 తోపాటు, పళ్ళు వేయని కోడెలకు అందాల పోటీలు కూడా జరుగుతాయన్నారు. వివరాలకు 9642056695, 9949530875 నంబర్‌లకు సంప్రదించాలన్నారు.

ఘనంగా సావిత్రిభాయ్‌పూలే జయంతి

కారంచేడు(చీరాల), జనవరి 3 : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్‌పూలే జయంతి వేడుకలను బుధవారం మండల పరిధిలోని కుంకలమర్రు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీటీసీ రావి రాజేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముందుగా సావిత్రిభాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కూల్ హెచ్‌ఎం సాతులూరి లక్ష్మీనాగ సత్యనారాయణ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

చినగంజాం, జనవరి 3 : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రత్యేకాధికారి గణేష్, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప అన్నారు. మండలంలోని పల్లెపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ డి.సుశీల అధ్యక్షతన జరిగిన ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామసభలో మాట్లాడారు. గ్రామస్థుల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 62 అర్జీలు స్వీకరించారు. తహసీల్దార్ డి.నిర్మల, ఎంఈఓ వెంకటేశ్వరావు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని చినగంజాం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం టి.ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

జార్ఖండ్ వాసి ఆత్మహత్య

మార్టూరు(యద్దనపూడి), జనవరి 3 : బతుకు తెరువు కోసం వచ్చిన ఓ కుటుంబం క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో కుటుంబ యజమాని ఆత్మహత్యచేసుకున్నాడు. ఈ సంఘటన మండలపరిధిలోని వలపర్ల శివారుగ్రామం అయిన జంగమహేశ్వరపురంలో బుధవారం జరిగింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సన్(35), భార్య రామ్‌గోపీతో జంగమహేశ్వరపురంలోని ఓ క్రషర్ వద్ద పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి సన్ మద్యం తాగి రావడంతో భార్యాభర్తలు గొడవ పడ్డారు. దీంతో రామ్‌గోపీ నిద్రపోయేందుకు తమ సమీపబంధువుల వద్దకు వెళ్లింది. బుధవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా భర్త సన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న వెంటనే మార్టూరు ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు జంగమహేశ్వరపురం వెళ్లి మృతదేహాన్ని కిందకు దించారు. శవపంచనామా నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేస్తాం

చినగంజాం, జనవరి 3 : చినగంజాం జడ్పీ పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేస్తామని జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వంపై


సమస్యల గురించి వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకుంటున్న జడ్పీ ఛైర్మన్

అసంతృప్తితో మౌనవ్రతంలో ఉండటంతో అధికారులు, ప్రజాప్రతినిధులను ఆయన అడగవలసిన ప్రశ్నలపై కాగితంపై రాసి చూపించారు. అంతేకాకుండా తాను చెప్పవలసిన విషయాలను కూడా రాతపూర్వకంగానే తెలిపారు. గ్రామాలకు దగ్గరలో ఉన్న ఉప్పు కొఠారులు, రొయ్యల చెరువుల వలన గ్రామాల్లోని తాగునీటి వనరులు కలుషితం అవుతాయని ఎంపీపీ ఆసోది భాగ్యలక్ష్మి జడ్పీఛైర్మన్ దృష్టికి తెచ్చారు. ఆగంట్యాంకులో రూ.9కోట్లతో జరుగుతున్న సమగ్ర రక్షిత మంచి నీటి పథకం పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ అబ్దులాబేగ్‌ని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణశాఖ ఏఈ ఎం.వీ.దుర్గారమేష్, పంచాయతీరాజ్ ఏఈ కె.రామచంద్రుడు,జడ్పీటీసీ కోమట్ల శ్రీదేవి, మండల టీడీపీ అధ్యక్షుడు పొద వీరయ్య, రిమ్స్ అభివృద్ధి కమిటీ మెంబరు యార్లగడ్డ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు



బాలల హక్కులు పరిరక్షిద్దాం

నాగులుప్పలపాడు, జనవరి 3 : బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి. రాజావెంకట్రాద్రి అన్నారు. బుధవారం ఆయన మాచవరంలోని ఆశాసదన్‌ను సందర్శించారు. అక్కడ బాలబాలికలతో కొద్దిసేపు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి ఎస్. జ్యోతిసుప్రియ, పారాలీగల్ వాలంటీర్ బి.వి. సాగర్, కేర్‌టేకర్ ఎం. నాగేశ్వరరావు, హోం ఇన్‌చార్జి జయశ్రీ పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఒమ్మెవరంలో ఎమ్మార్పీఎస్ దీక్షలు

నాగులుప్పలపాడు, జనవరి 3 : మండలంలోని ఒమ్మెవరంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాస దీక్షలు నిర్వహించారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమితి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మూరి గరటయ్య, కొలకలూరి విజయకుమార్, మండల అధ్యక్షుడు మల్లెల ప్రసాద్, నాయకులు రత్నాకర్, డేవిడ్, బాబ్జీ, ఆదినారాయణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు, జనవరి 3 : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు అన్నంగి వెంకట్రావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కె. జయరావు, దండు అనిల్, విజయరాజ్ పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మద్దిపాడు, జనవరి 3 : పశువులకు వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువ్యైద్యాధికారి డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ విజయమాధవిలు సూచించారు. బుధవారం దొడ్డవరం, మల్లవరంలో పశువులకు వారు వైద్యపరీక్షలు నిర్వహించి టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశుపోషకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఆంజనేయులు, వెంకట్రావు, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఆశయాలు కొనసాగించాలి

మద్దిపాడు, జనవరి 3 : సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని గుండ్లాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మెడబలిమి శ్రీనివాసరావు కోరారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘురామయ్య, ఉపాధ్యాయులు మోపర్తి శ్రీనివాసరావు, కాలేషా, కేశవులు, రామమోహన్, శ్రీనివాసరెడ్డి, సంధ్యారాణి, ఆదిలక్ష్మి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి చిత్తశుద్ధితో పని చేయాలి

మద్దిపాడు, జనవరి 3 : పరిశ్రమల కాలుష్యాన్ని నిర్ధారించి నివారించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి చిత్తశుద్ధితో పనిచేయాలని వాలంటరీ ఎన్విరాన్‌మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి. వీరభద్రాచారి కోరారు. బుధవారం ఆయన మద్దిపాడు విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నవ్యాంధ్రకు ఆహ్వానిస్తున్న పరిశ్రమలు పర్యావరణ హితమైన ఉండాలని విజ్ఞప్తి చేశారు.

చీమకుర్తిపై మంత్రి వరాల జల్లు

- రూ. 68 కోట్లతో తాగునీటి పథకం
- పక్కా గృహాలకు అవసరమైన స్థలం కొనుగోలు ఆదేశం
- అట్టహాసంగా జన్మభూమి సభలు
- నారాయణకు పౌర సత్కారం

చీమకుర్తి, జనవరి 3 : చీమకుర్తి పట్టణంపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వరాల జల్లు కురిపించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి హామీలు ఇచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని 3,4 వార్డుల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణంలో రూ. 68 కోట్ల తాగునీటి పథకం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫిబ్రవరిలో టెండర్లను పిలిచి ఈ ఏడాది చివరిలోపు ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలం కొనుగోలుకు టిడ్కో నుంచి రూ. 2 కోట్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. నూతన నగర పంచాయతీ కార్యాలయ నిర్మాణం కోసం అవసరమైన స్థలానికి శనివారం లోపు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ. 20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంబేడ్కర్ నగర్‌లోని శ్మశాన అభివృద్ధికి అంచనాలు తయారు చేసి పంపితే తక్షణమే ఆమోదిస్తానన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

చీమకుర్తికి వచ్చిన మంత్రి నారాయణకు ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పట్టణ శివారు నుంచి తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో మంత్రిని సభా ప్రాంగణానికి తీసుకువచ్చారు. తొలుత గోమాతకు పూజ చేసిన మంత్రి ఉచిత వైద్య శిబిరం, స్టాల్‌ను ప్రారంభించారు. రైతు రథం పథకం కింద లబ్ధిదారులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ కొత్తపు రాఘవరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు కాపులకు రిజర్వేషన్ సాధనలో సహకరించిన మంత్రి నారాయణకు అవిశినేని వెంగన్న ఆధ్వర్యంలో ఘనంగా పౌరసత్కారం చేశారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు చంద్రన్న బీమా పత్రాలను అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు, జన్మభూమి కమిటీ సభ్యులు కాట్రగడ్డ రమణయ్య తదితరులు పట్టణ సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సభలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఆర్‌జేడీ శ్రీనివాసరెడ్డి, డీఈవో వి.ఎస్. సుబ్బారావు, ఎస్‌ఎస్‌ఏ పీవో ఎం. వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆర్‌డీ శ్రీనివాసరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, ఏఎంసీ చైర్మన్ పమిడి వెంకట్రావు, ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ, నగర పంచాయతీ ప్రత్యేకాధికారి రామమోహనరావు, కమిషనర్ బి. శ్రీనివాసులు, జన్మభూమి కమిటీ సభ్యులు మన్నం ప్రసాదు, ఉప్పుతోలు నారాయణ, రావిపాటి రాంబాబు, కాట్రగడ్డ రమణయ్య, రామినేని యోగయ్య, రావిపాటి శేషగిరిరావు, గొల్లపూడి సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు గోగినేని చంద్రశేఖరరావు, కౌన్సిలర్లు పాటిబండ్ల కోటయ్య, పాటిబండ్ల శారద, కొండ్రగుంట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ సమస్య ఏకరువు

సుబాబుల్, జామాయిల్ కొనుగోళ్లు నిలిచిపోయి రైతులు పడుతున్న ఇబ్బందులను టీడీపీ నాయకుడు కాట్రగడ్డ రమణయ్య సభలో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో మిల్లర్ల మాయతో రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన ఏకరువు పెట్టారు. ఒక దశలో మంత్రిని నిలదీసినంత పని చేశారు. అయితే మంత్రి నారాయణ తన ప్రసంగంలో సుబాబుల్ సమస్య ఊసెత్త కపోవడం రైతులందరినీ నిరాశపర్చింది.

పల్లామల్లి, ఆర్.ఎల్.పురంలలో..

మండల పరిధిలోని పల్లామల్లి, ఆర్.ఎల్.పురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభలు నిర్వహించారు. ఆర్.ఎల్. పురంలో ఏఎంసీ చైర్మన్ పమిడి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. పల్లామల్లిలో జరిగిన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు రామసాని సూర్యచంద్రరావు, చీమకుర్తి డీసీ అధ్యక్షుడు గుండవరపు శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. అన్ని పాఠశాలల్లో బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు.



మంత్రి నారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్‌ను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

బి. నిడమానూరులో..

నాగులుప్పలపాడు, జనవరి 3 : మండలంలోని బి. నిడమానూరులో జరిగిన జన్మభూమి సభలో జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మౌన దీక్షలో ఉన్న ఆయన తన ప్రసంగాన్ని ఒక కాగితంపై రాసి ప్రత్యేకాధికారి లక్ష్మీ దుర్గతో చదివించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ వీరయ్య చౌదరి, ప్రత్యేకాధికారి లక్ష్మీ దుర్గ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్‌కు నాలుగు మరుగుదొడ్లు, నాలుగు తరగతి గదుల మంజూరుకు జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చారు. కె. తక్కెళ్ళపాడులో ఎంపీపీ వీరయ్యచౌదరి, తహసీల్దార్ జి. సుజాత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు స్కాలర్‌షిప్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అన్నపూర్ణమ్మ, పోతురాజు, అధికారులు పాల్గొన్నారు.

గురవారెడ్డిపాలెం, లక్ష్మీపురంలలో..

సంతనూతలపాడు, జనవరి 3 : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాదాల అనిత పేర్కొన్నారు. బుధవారం గురవారెడ్డిపాలెం, లక్ష్మీపురంలలో జరిగిన జన్మభూమి - మాఊరు సభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో 10 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, తహసీల్దార్ బి. నీలకంఠేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి ఆర్. మురళీకృష్ణ, లక్ష్మీపురం సర్పంచ్ కె. ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డవరం, మల్లవరంలలో..

మద్దిపాడు, జనవరి 3 : ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం దొడ్డవరం, మల్లవరం గ్రామాల్లో సభలు నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కృష్ణలు పాల్గొని వివిధ పథకాల కింద లబ్ధిని ప్రజలకు అందజేశారు. జన్మభూమి ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, వ్యవసాయాధికారి జి. స్వర్ణలత, ఏపీఎం ప్రసాద్, సర్పంచ్‌లు రావిపాటి వేణుబాబు, వల్లెపు భూదేవమ్మ, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

సంతనూతలపాడు, జనవరి 3 : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎస్.కె. మాబు విమర్శించారు. పార్టీ జిల్లా మహాసభలపై ప్రచారం నిమిత్తం బుధవారం సంతనూతలపాడులో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రభుత్వాల పనితీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీపీఎం పోరాటాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, మస్తాన్, అబ్బూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మాబు

కోటిరెడ్డి మరణం తీరని లోటు

నాగులుప్పలపాడు, జనవరి 3 : సీనియర్ నాయకుడు ఢాకా కోటిరెడ్డి మరణం టీడీపీకి తీరని లోటని ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి అన్నారు. బుధవారం బి. నిడమానూరులో ఏర్పాటు చేసిన కోటిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, రిమ్స్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కె. సీతారామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి, నందిగం కోటేశ్వరరావు, ఢాకా శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ

సంతనూతలపాడు, జనవరి 3 : పేర్నమిట్టలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పి. ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా చెక్కును డివిజన్ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీమామిత్ర సుభాషిణి, ఎం. పోలయ్య, ఎన్. మధు తదితరులు పాల్గొన్నారు.

నందిపాడుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

మద్దిపాడు, జనవరి 3 : మండలంలోని నందిపాడు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని అనేక పర్యాయాలు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. గతంలో గ్రామానికి పొదిలి డిపో నుంచి రోజుకు మూడు ట్రిప్పులు బస్సు తిరిగేది. అనంతరం దాన్ని ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ఒంగోలు డిపో నుంచి సర్వీసులు నడుపుతామని చెప్పారు. కానీ అది అమలు కాలేదు. దీంతో మండల కేంద్రమైన మద్దిపాడుకు వచ్చేందుకు విద్యార్థులు, మహిళలు, కార్మికులు పడరానిపాట్లు పడుతున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒంగోలు

ఒంగోలు నగరం - ఒంగోలు రూరల్ - కొత్తపట్నం

జగన్ పాదయాత్రలో పాల్గొన్న బాలినేని



ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహాసంకల్ప యాత్రలో ఆ పార్టీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరి గ్రామంలో జగన్‌ను బాలినేని కలిశారు. నాయకులు వెన్నా హనుమారెడ్డి, కుప్పం ప్రసాద్, కొల్లా వెంకట్రావు, పులుగు అక్కిరెడ్డి, గాజుల రమేష్, పటాపంజుల అశోక్, షేక్ జలీల్, వెల్లంల శ్యామ్, గోపి పాల్గొన్నారు. బాలినేని కాన్వాయ్ నెల్లూరు వద్ద ఒకదానికి ఒకటి ఢీకొట్టాయి. ఎవరికీ గాయాలు కాలేదు.

సంక్షిప్తం

పోలవరం నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఒంగోలు క్రైం, జనవరి 3 : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి విమర్శించారు. డీసీసీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల ఏడు నుంచి పదో తేదీ వరకు పాదయాత్ర జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ధవళేశ్వరం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పోలవరం ప్రాజెక్టు దగ్గర సామూహిక సత్యాగ్రహంతో ముగుస్తుందన్నారు.కార్యక్రమంలో నాయకులు సీతారామాంజనేయులు, యాదాల రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, ఎస్‌కె. రసూల్, పి. యుగంధర్, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలేజ్ మాల్స్‌ను ఉపసంహరించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న విలేజ్ మాల్స్‌ను ఉపసంహరించుకోవాలని న్యూ ప్రజా ఐక్యవేదిక కన్వీనర్ కె. సంజయ్ డిమాండ్‌చేశారు. ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ఆహారభద్రతకు ముప్పువాటిల్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ మాల్స్‌ను ప్రవేశపెడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలోప్రతినిధులు డాక్టర్ కే తిరుమల, ఎస్ విజయభాస్కర్ రెడ్డి, ఎం సాయికళ్యాణ్, ఎంఎస్ అజయ్ తేజ, ఎ. సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

5న మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈనెల 5, 6 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. 5వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు ఒంగోలు నియోజకవర్గంలో జరిగే జన్మభూమి సభలో పాల్గొంటారు. సాయంత్రం ఆరుగంటలకు రచయితల సంఘం ఆధ్వర్యంలో తాతా లక్ష్మీప్రసాద్ కల్యాణ మండపంలో జరిగే సాహితి త్రిధామం కార్యక్రమంలో పాల్గొంటారు. 6తేదీన కొండపి నియోజకవర్గంలో జన్మభూమి మాఊరు సభల్లో మాగుంట పాల్గొంటారు.



విజ్ఞాన్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : స్థానిక మంగమూరు రోడ్డులోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూలులో బుధవారం విజ్ఞాన్ ప్రతిభా పురస్కారాల వేడుక వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు అందజేశారు. 2017-18 బాలోత్సవ్‌లో రాష్ట్రస్థాయి పద్య పఠన పోటీల్లో గెలుపొందిన ఎస్. భానుతేజకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

సావిత్రీబాయిపూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : చదువుల తల్లి సావిత్రీబాయి స్ఫూర్తితో దళితులు ముందుకు సాగాలని డాక్టర్ ఎం. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లోని ఐఎల్‌పీ కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకల్లో బాబు బ్రహ్మాజి, సుబ్బారావు, కోటయ్య పాల్గొన్నారు.

దళితమహాసభ ఆధ్వర్యంలో..

దళిత మహాసభ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షుడు పాలడుగు విజేంద్రబహుజన్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత మహిళ జిల్లా అధ్యక్షురాలు బత్తుల మరియమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ, నాయకులు శ్యామ్‌బాబు, చిటిమాల సంగీతరావు, బత్తుల మరియమ్మ, జిలకర పున్నయ్య, వై. సుబ్బారావు, తిరుపతిస్వామి పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక బీసీ కులాల ఆరామక్షేత్రంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సమితి యువజన విభాగం అధ్యక్షుడు గోగు శివ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుంటూరు సత్యనారాయణ, విప్పగుంట రామాంజనేయులు, ఏల్చూరి శ్రీరాములు, బోగ్యం పిచ్చయ్య, చేజర్ల రామలింగం, మద్దులూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి



బీసీ ఆరామక్షేత్రాల సముదాయంలో పూలేకి నివాళి అర్పిస్తున్న నేతలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దళిత సంఘాల నేతలు

భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, బహుజన సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్‌చేశారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్‌భవన్‌లో జరిగిన పూలే జయంతి వేడుకల్లో దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికల పూడి జయరాం, నాయకులు బంకా చిరంజీవి, దుడ్డు విజయసుందర్, ఏలూరి శ్రీనివాసరావు, కొండమూరి ప్రకాష్, దారా అంజయ్య, దేవరపల్లి రమణయ్య, లక్కెపోగు యోహాను పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక మాతా శిశు వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు జె సంగీతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓపీడీఆర్ సుధాకర్, డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు, గోల్లపోతు ఏడుకొండలు, టి. దొర, కె. కోటి, కటుకూరి డేవిడ్, జగన్‌మోహన్, మిరియం సుప్రజ, కట్టా డానియేలు, చప్పిడి వెంకటస్వామి, బిరుదు కొల్లయ్య పాల్గొన్నారు.

యాదవ జేఏసీ ఆధ్వర్యంలో...

యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు రావులపల్లి ధనలక్ష్మీ యాదవ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు లక్ష్మీ, జాజుల కృష్ణ, కుమ్మకూరి హనుమంతరావు, మల్లెబోయిన రాజు, కుట్టుబోయిన కోటి, దూళ్ల అప్పారావు పాల్గొన్నారు.

విలువిద్యలో బంగారు పతకాలు సాధించడం గర్వకారణం

ఒంగోలు రూరల్ జనవరి 3 : రాష్ట్ర స్థాయి విలువిద్యలో విద్యార్థులు బంగారు, రజత పతకాలు సాధించడం జిల్లాకే గర్వకారణమని తహసీల్దార్ కె.చిరంజీవి చెప్పారు. గాంధీపార్కులో బుధవారం రాత్రి విలువిద్యలో బంగారు, రజత పతకాలను సాధించిన విద్యార్థులకు సన్మాన, అభినందన కార్యక్రమం జరిగింది. కడప జిల్లాలో జరిగిన పోటీల్లో నగరంలోని మునగల కేదార్ రెడ్డి, కాపూరి వెంకట శ్రీసాయిదినేష్‌లు బంగారు, రజత పతకాలు సాధించారు. అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కుర్రా ప్రసాదుబాబు, రాయల్ స్పోర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు హరీష్ నందన్‌లు విజేతలను అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు కాపూరి శ్రీనివాసరావు, మునగాల గోపీకృష్ణారెడ్డి, ఎస్.వి.ఎస్. ఫణీంద్ర, ఎం.జాన్సీ, టీమ్ మేనేజర్ హరిష్‌రెడ్డి, గుటూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాలని డీవైఎఫ్ఐ మాజీ కార్యదర్శి వి. బాలకోటయ్య డిమాండ్ చేశారు. స్థానిక బాలాజీనగర్‌లో బుధవారం డైఫీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. డైఫీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేఎఫ్‌బాబు, పి. కిరణ్‌లు మాట్లాడుతూ గురువారం డీఎస్సీ సిలబస్ ప్రిపరేషన్‌పై ఉచిత అవగాహన సదస్సు కాపు కల్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త కేవీఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. హరికృష్ణ, బి.బి. శ్రీనివాసులు, టి. దాసు, ఐద్వా నగర ఉపాధ్యక్షుడు ఆళ్ల సీతామహాలక్ష్మీ, కావూరి సుబ్బారావు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలంటూ నిరసన

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌డి. సర్దార్ డిమాండ్ చేశారు. నగర ముఠా కార్మిక సంఘం(ఏఐటీయూసీ అనుబంధ)ఆధ్వర్యంలో స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదుట జరిగిన జరిగిన ధర్నాలో సర్దార్ మాట్లాడారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచేలా ఒప్పందం ఉన్నా ఈ దఫా ఆ విధంగా జరగలేదన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీఆర్ చౌదరి, ముఠా కార్మిక సంఘం అధ్యక్షుడు కందుకూరి సుభాన్ నాయుడు, ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్‌కే మస్తాన్, కార్మిక సంఘం నాయకులు సిహెచ్. వెంకటేశ్వర్లు, ఉమ్మనబోయిన వెంకటేశ్వర్లు, బోడపాటి సుబ్బారావు, బ్రహ్మారెడ్డి, శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.



బకాయిలు చెల్లించాలి

జిల్లాలో గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశానికి సిహెచ్ మజుందార్ అధ్యక్షత వహించారు.

కాపులకు రిజర్వేషన్‌పై హర్షం

కాపు కులాలకు ఐదుశాతం బీసీ రిజర్వేషన్లకు గవర్నర్ ఆమోదముద్ర వేయడంపై ఆంధ్రప్రదేశ్ కాపు జాతి పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కేవీఎస్ బాలాజీనాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీ జాబితాలో చేర్చి ఐదుశాతం రిజర్వేషన్ కల్పించి ఆ రిజర్వేషన్ ఆమోదం పొందే విధంగా పాటుపడటం హర్షించదగ్గ విషయమన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.

11నుంచి కరవదిలో రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు

ఒంగోలు రూరల్, జనవరి 3 : ఒంగోలు మండలం కరవది గ్రామంలో ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు అఖిలభారత యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యువజన సమాఖ్య నాయకులు బుధవారం తెలిపారు. ఈ సదర్భంగా నిర్వాహకమిటీ సభ్యులు డి.ముక్కంటయ్య, ఎస్.లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ బహుమతులు వరుసగా రూ.10వేలు, రూ.8వేలు, రూ.6 వేలు, రూ.4వేలు ఇస్తామని వివరించారు. నంబర్ 8328150782కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

27నుంచి నిరవధిక సమ్మెకు సమాయత్తం

ఒంగోలు వ్యవసాయం : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 27వ తేదీ నుంచి ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరూ సమ్మెకు సమాయత్తం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక డివిజనల్ ఇంజనీరు కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరందరిని విద్యుత్ శాఖలో విలీనం చేసుకుని, నేరుగా ఆ శాఖ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనుభవాన్ని, వయస్సును పరిగణనలోకి తీసుకుని దశలవారీగా క్రమబద్దీకరణ చేయాలని కోరారు. విధి నిర్వహణలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ శివనాగేశ్వరరావు, డి. శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఎం.శ్రీనివాస్, జి.లక్ష్మణ్‌బాబు, బాలాజీ, లవణచలపతి, మహేష్, ఇందిర, ప్రసన్న, పద్మజ, శివకుమారి, శిరీషా, త్రివేది, హైమావతి, సుజాత తదితరులు పాల్గొని నినాదాలిచ్చారు. అనంతరం డివిజనల్ ఇంజనీరు కట్టా వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు.

ఉపప్రణాళిక కార్యాచరణ అమలు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక అమలులో సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించగలమని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ చెప్పారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో బుధవారం జరిగిన దళిత బడ్జెట్ వాచ్ కార్యక్రమంలో స్టార్ట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ నిధుల వినియోగంపై సర్వే నిర్వహించడం ద్వారా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, పీఎంసీ జిల్లా కన్వీనర్ కే మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీకి గుర్జాల రాజేశ్వరరావు జిల్లా చైర్మన్‌గా, కన్వీనర్‌గా దార్ల కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం- 2013 పుస్తకాన్ని తెలుగులో అనువాదం చేసిన ఎం. కిషోర్‌కుమార్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవయిత్రి స్వరూపరాణిని సత్కరించారు.

నేడు జన్మభూమి గ్రామ సభలు

డివిజన్లు	వేదిక చిరునామా
11	ఏబీఎం కాలేజి, రైల్వే స్టేషన్ రోడ్
12	చినుకుల వారివీధి, రామాలయం
13	కబాడిపాలెం, కమ్యూనిటీ హాలు
14	డీఆర్ఆర్ఎం స్కూలు, సంతపేట
15	రామనగర్ అప్పర్ ప్రైమరీ స్కూలు

ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జన్మభూమి సభలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలి

- ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 3 : ప్రభుత్వ పథకలు ప్రతి ఒక్కరికీ అందించ డమే లక్ష్యమని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ చెప్పారు. బుధవారం స్థానిక 5, 6, 7, 8 డివిజన్లలో ఏర్పాటు చేసిన జన్మ భూమి మా ఊరు గ్రామసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దామచర్ల పలువురు అర్హు లైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్ల అర్హత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దామ చర్ల మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు తీసు కొచ్చి, ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునే నేరుగా పరిష్కరించడం కోసం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా కార్యక్ర మంలో భాగంగా ఓ వ్యక్తి అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే వైద్య సహాయం అందిం చాలని దామచర్ల తెలిపారు. అదేవిధంగా నేటి నుంచి గ్రామ సభల్లో ప్రైవేటు వైద్యు లను కూడా నియమించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గోపాలనగరం కృష్ణయాదవ్ స్కూలు, కమ్మపాలెం, దేవుడు అరుగు, ఇంది రమ్మ గృహాలు, కొప్పోలులో జన్మభూమి కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతు పథం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను దామచర్ల లబ్ధిదారునికి అందజే శారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ, స్పెషలాఫీసర్ చల్ల విజయ్ మోహన్, నగర టీడీపీ అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావుతోపాటు, స్థానిక నాయ కులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న జనార్దన్

ప్రజల అవసరాలు తీర్చడానికే జన్మభూమి - మాఊరు

ఒంగోలు రూరల్ జనవరి 3 : ప్రజల అవసరాలు తీర్చడానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య చెప్పారు. ఒంగోలు మండ లంలోని గుండాయిపాలెం, చేజర్ల గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరి గాయి. గుండాయిపాలెం గ్రామస్థులు మాట్లా డుతూ తుపాన్ షెల్టర్ నిర్మాణం చేయించా లని, నివేశన స్థలాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో 27 నూతన రేషన్‌కార్డులు, 8 పెన్షన్లు మంజూరు పత్రాలు, స్కాలర్‌షిప్ లను మండల ప్రత్యేకాధికారి రవికుమార్ పంపిణీ చేశారు. అదేవిధంగా చేజర్ల గ్రామంలో 17 పెన్షన్ పత్రాలు, ఐదు రేషన్‌కా ర్డులు, 2పట్టాదారు పాసుపుస్తకాలు, చంద్రన్న బీమా పత్రాలు, చంద్రన్న కానుకలను తహసీ ల్దార్ కె.చిరంజీవి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఏవో పి.వేణుగోపాల్, పశువైద్యాధికారి వై.భూపాల్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ ఏఈ నర సింహారావు, పీఆర్ ఏఈ శివప్రసాదు, విద్యు త్ శాఖ శివ ప్రసాదు, ఐసీడీఎస్ సూపర్‌వై జర్ పీఆర్ ఇవాంజలి, జి.రమ, ఏపీఎం. కె.వి జయకుమారి, గ్రామసర్పంచ్‌లు ఎస్.వెంకటే శ్వరమ్మ, పి.అనూరాధ, గ్రామ పెద్దలు శింగోతు మామయ్య, గద్దె వెంకటకృష్ణ, చేజర్ల శ్రీనివాసరావు, వీఆర్వోలు నాంచార్లు, సుబ్బా రావు, పంచాయతీ కార్యదర్శులు రంగారెడ్డి, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

18 మందికి ఈ పాసు పుస్తకాలు

కొప్పోలు గ్రామంలో జరిగిన జన్మభూమిలో 37 మందికి రేషన్‌కార్డులు, 18 మంది రైతు లకు ఈ-పట్టాదారుపాసు పుస్తకాలు, ముగ్గు రికి ఎన్.ఎఫ్.బీఎస్ పథకం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్తం

లింగంగుంట విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

ఒంగోలు విద్య, జనవరి 3 : మద్ది పాడు మండలం లింగంగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులకు రైల్వే ఉద్యోగి మెడబలిమి సురేంద్రబాబు బుధవారం స్పోర్ట్స్ డ్రెస్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కె.రామమో హనరావు, పిఇటి ఎస్.సురేంద్రబాబు ,సీనియర్ ఉపాధ్యాయుడు జివిఎస్ఆర్ సాయి ఇతర ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 3 : భారత తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌కు కనీస వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవా లని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. బుధవారం పార్లమెంట్‌లో ఈ విష యాన్ని ప్రస్తావించారు. బ్రాంచి పోస్టు మాస్టర్లుగా, మెయిల్ కారియర్లుగా, మెయిల్ డెవలరీ ఏజెంట్స్‌గా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చాలీచాలని వేతనా లతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆయా అంశాలపై కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి మనోజ్ సింహ రాతపూర్వక సమాధానం ఇచ్చారని ఎంపీ తెలిపారు. కమలేష్ చంద్ర కమిటీ నివేదిక ఆధా రంగా వారికి వేతనాలు వచ్చే విధంగా చూస్తానని కేంద్రమంత్రి మంత్రి హామీ ఇచ్చారని ఎంపి తెలిపారు.

జేఎంబీ చర్చికి నూతన కమిటీ

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 3 : నగరంలోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. బుధవారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఛైర్మన్‌గా పుల గూర జయరావు, కార్యదర్శిగా తెల్ల తిమోతి, కోశాధికారిగా ఎస్. నిర్మలకుమారిని ఎన్నుకున్నారు. వారితో పాటు మరికొందరు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. బుధవారం చర్చిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

చెక్‌బౌన్స్ కేసులో జైలుశిక్ష జరిమానా

ఒంగోలు లీగల్, జనవరి 3 : బాకీ తీర్చేందుకు ఇచ్చిన చెక్కు చెల్లకపోవ డంతో ఒంగోలుకు చెందిన సోమా అశో క్‌కు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధ బుధ వారం తీర్పు చెప్పారు. ఒంగోలుకు చెందిన శంకర శెట్టి రాము దగ్గర ఫైనిం దితుడు రూ.13లక్షలు అప్పుగా తీసుకొని 2015 మార్చి 9న రూ.13లక్షలకు చెక్కుఇ చ్చాడు. ఆ చెక్కు బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. నేరం రుజువు కావ డంతో నిందితునికి ఏడాది జైలుశిక్ష, రూ.13,10,000 జరిమానా విధిస్తూ జరి మానా లోని 13లక్షలను ఫిర్యాదికి చెల్లిం చాలని తీర్పు చెప్పారు. మరో కేసులో ఫైనిందితుడే ఒంగోలుకు చెందిన గంటా జానకిరామ్ దగ్గర రూ.12లక్షలు అప్పుగా తీసుకొని ఆ బాకీ తీర్చేందుకు రూ.12లక్షలు చెక్కు ఇచ్చాడు. అది కూడా బౌన్స్ కేసు అయింది. నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష, రూ12,10,000 జరిమానా విధిస్తూ జరి మానాలోని రూ.12లక్షలను ఫిర్యాదుదారునికి చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పారు. ఫిర్యాది తరపున పసు పులేటి పవన్‌కుమార్ వాదించారు.

సీతారాములకు పంచామృత అభిషేకాలు

ఒంగోలు రూరల్ జనవరి 3 : మండలంలోని వలేటివారిపాలెం కోదం డరామస్వామి దేవాలయంలో బుధ వారం పుష్యమాసం, పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాములకు పంచామృత అభిషేకాలను అర్చకులు నారాయణం కళ్యాణ చక్రవర్తి నిర్వహించారు.

7న శ్రీ సుదర్శన లక్ష్మీ నారసింహ యజ్ఞం


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ ప్రతినిధులు

-యాజ్ఞీకం చేయనున్న భద్రాచల దేవస్థాన అర్చకులు

ఒంగోలు కల్చరల్, జన వరి 3 : కోర్టుసెంటర్‌లోని శ్రీ అనంత కోదండ రామస్వామి దేవస్థానం వద్ద ఈ నెల 7వ తేదీ పాంచరాత్ర ఆగమాను సారం శ్రీసుదర్శన లక్ష్మీ నార సింహ యజ్ఞం నిర్వహిస్తు న్నట్లు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు సీవీఎల్ సుబ్రహ్మణ్యం, దేనువకొండ సుబ్బారావులు తెలిపారు. అందుకు సంబంధించిన కరప త్రాలను బుధవారం దేవాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజ్ఞీకం వహించటానికి శ్రీ భద్రాచల సీతారామస్వామి దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు శ్రీమాన్ కోటిరామస్వరూప రాఘవాచార్యులు వస్తున్నట్లు చెప్పారు. యజ్ఞంలో పాల్గొనే భక్తులు ముందుగా వారి గోత్రనామాలను రంగారాయుడు చెరువు వద్ద నున్న శ్రీ పశుపతీశ్వరస్వామి దేవస్థానం, లాయర్‌పేట సాయిబాబా మందిరం, గాంధీ రోడ్డు వీరాంజనేయ స్టీల్‌హౌస్, మంగమూరు రోడ్డు శ్రీ ధనలక్ష్మి పూజా సామగ్రి స్టోర్స్ మున్నగు చోట్ల ప్రత్యేక కౌంటర్లలో నమోదు చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో త్యాగ రాజమందిర ట్రస్టీ పరమాత్ముని రామచంద్ర మూర్తి, గడియారం సుబ్బయ్య శర్మ, గుంజాం శ్రీరంగనాథ్, మహంకాళి వెంకటశేషయ్య పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలు ఎమ్మార్పీఎస్‌కు అన్యాయం


మాట్లాడుతున్న బ్రహ్మయ్య మాదిగ

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 3 : మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి పోరాటానికి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య విమర్శించారు. బుధవారం స్థానిక ఎంసీఏ భవనంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రెండు రాష్ట్రాలూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంద కృష్ణ దీక్షకు మద్ద తుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నిరసన దీక్షలు చేపట్టామన్నారు. శీతాకాల సమావేశాల సమయంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపాలని డిమాండ్ చేశారు. సమావే శంలో జిల్లా ఇన్‌ఛార్జి నరసింహులు, విజయ్, చిరంజీవి, మస్తాన్, టి. ఆనంద్, సుజన్, గద్దల విల్సన్ పాల్గొన్నారు. అదేవి ధంగా అంబేద్కర్ భవనం రోడ్‌లో నిర్వ హించిన ఉపవాస దీక్షలు బుధవారం 3వ రోజుకు చేరు కోగా, దీక్షలో ప్రేమానందం, సుజన్, మందా సుధాకర్, విల్సన్, పున్నయ్య కూర్చున్నారు. మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సర్వేపల్లి రవిరాజ్ మూడో రోజు దీక్షను విరమింపచేశారు.

గవినివారిపాలెంలో ఆర్డీవో విచారణ

- సుబ్బులు కుటుంబసభ్యులకు నిబంధనల మేరకు సాయం
- ఆర్డీవో శ్రీనివాసరావు వెల్లడి

చీరాల, జనవరి 3 : చీరాల మండల పరిధిలోని గవినివారిపాలెం గ్రామంలో దేవర సుబ్బులు అనే గిరిజన మహిళపై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నక్కల అంకయ్య ఉరఫ్ రమేష్, అతడి అనుచరులు దాడిచేసిన నేపథ్యంలో ఆమె మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రేమ్‌కాజల్‌తో కలిసి గవినివారిపాలెంలో సుబ్బులు కుటుంబసభ్యులను విచారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మృతి చెందిన సుబ్బులు కేసు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిధిలోకి వచ్చినందున జీవో నెం.95ప్రకారం మృతురాలి కుటుంబసభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు రూ.5వేలు పెన్షన్, రూ.8.25 లక్షలు నగదు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆ మొత్తంలో పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత సగ భాగం రూ.4,12,500, కోర్టులో చార్జిషీటు ఫైల్ చేసిన తరువాత మిగిలిన సగభాగం ఇవ్వటం జరుగుతుందన్నారు. వివాదాస్పద భూమికి సంబంధించి సుమారు 19సెంట్లు ప్రభుత్వభూమి(కుంట, డొంక పోరంబోకు)ని ఆక్రమించుకుని సుబ్బులు కుటుంబసభ్యులు రెండు ఇళ్లు, ఒక దుకాణం నిర్మించుకుని ఉన్నారన్నారు. దానికి పక్కన ఉన్న మరికొంత ప్రభుత్వభూమితో పాటు 7 సెంట్లు పట్టాభూమిలో పైరు వేశారని, మరో మూడుసెంట్ల భూమిలో నిర్మాణానికి ఇసుక మెరకలు తోలారని మొత్తం 10సెంట్లు పట్టా భూమిని కూడా ఆక్రమించుకున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఆ క్రమంలో జరిగిన దాడి నేపథ్యంలో సుబ్బులు మృతి చెందిన రోజు దర్శిలో తాను ఉన్నందున స్థానిక తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లుతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో మాట్లాడుతూ మృతురాలి కుటుంబసభ్యులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించానన్నారు. సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ముగియటంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతురాలి కుటుంబసభ్యులు నాగమణి, నాగరాజు, ఆదిలక్ష్మిలను విచారించినట్లు తెలిపారు. వాటిపై సమగ్ర నివేదిక తయారు చేసి మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా అందే లబ్ధిని సకాలంలో నిబంధనల మేరకు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

ఆర్డీవోను కలిసిన ప్రజాసంఘాల నాయకులు

గవినివారిపాలెంలో ఆర్డీవో, డీఎస్పీలు మృతురాలి కుటుంబసభ్యులను విచారించే సమయంలో దళితహక్కుల పరిరక్షణసమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, పౌర హక్కుల సంఘం నాయకులు కొటికలపూడి జయరాం, దుడ్డు విజయసుందర్, ఎరుకుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.మోహన్‌కుమార్‌ధర్మా, దళితమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్‌లు కలిశారు. ఘర్షణకు గల కారణాలను, మృతి చెందిన తరువాత నెలకొన్న సంఘటనలను ఆర్డీవోకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ, సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే చీరాల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో కె.శ్రీ నివాసరావును ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, జడ్పీటీసీ పృథ్వి అరుణలు కలిశారు. కేసు పూర్వాపరాలను వివరించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడడంతోపాటు నిందితులకు కఠినంగా శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీవోను కోరారు.



కుటుంబసభ్యుల వాదనలు వింటున్న ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రేమ్‌కాజల్

మా చిన్నారిని ఆదుకోండయ్యా..!

- మాధురిశరణ్య గుండెకు రంధ్రం
- సాయం కోసం జన్మభూమి సభకు వచ్చిన తల్లి
- శస్త్ర చికిత్సకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశం





చిన్నారి మాధురిశరణ్య, ఎమ్మెల్యే రవికుమార్‌కు మొరపెట్టుకుంటున్న తల్లి వెంకటలక్ష్మి

అద్దంకిటౌన్, జనవరి 3: అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని గానుగపాలెంకు చెందిన జక్క మాధురి శరణ్య అనే నాలుగేళ్ల బాలిక గుండెకు రంధ్రం పడింది. చికిత్స కోసం హైదరాబాద్, గుంటూరులోని వైద్యశాలలను సంప్రదించారు. ఆపరేషన్‌కు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో చేసేది లేక కుటుంబసభ్యులు మిన్నకున్నారు. ఈక్రమంలో బుధవారం అద్దంకి పట్టణంలో జరిగిన జన్మభూమి-మాఊరి కార్యక్రమం వద్దకు చిన్నారి మాధురిని తీసుకుని తల్లి వెంకటలక్ష్మి వచ్చింది. చిన్నారి పరిస్థితిని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మొరపెట్టుకుంది. దీంతో స్పందించి ఎమ్మెల్యే రవికుమార్ ఎన్టీఆర్ వైద్య భరోసా మిత్రులను పిలిచి చిన్నారి పరిస్థితి తెలిపి శస్త్ర చికిత్స కోసం అవకాశం ఉందా అని ప్రశ్నించారు. దీంతో ఆరోగ్యమిత్ర ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా శస్త్ర చికిత్స చేయించవచ్చని ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీంతో వెంటనే ఆ చిన్నారి వివరాలు నమోదు చేసుకుని శస్త్ర చికిత్స కోసం అవసరం అయిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా శస్త్రచికిత్స కోసం అవసరం అయిన నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు.

యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు సీఈసీ విద్యార్థి

చీరాల, జనవరి 3 : జేఎన్‌టీయూకే పరిధిలో జరిగిన క్రికెట్ టీం సెలక్షన్స్‌లో చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి.తుమ్మల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్ తదితరులు తుమ్మల్‌ను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎన్.సురేష్‌బాబు, పీడీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ 200మంది విద్యార్థులు ఈ సెలక్షన్స్‌కు హాజరయ్యారని, అందులో తమ కళాశాల విద్యార్థి జట్టుకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తుమ్మల్‌ను అభినందిస్తున్న అశోక్‌కుమార్



అద్దంకిలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళ్ళులర్పిస్తున్న హెచ్‌ఎం ప్రభుదాసు



ఉప్పుమాగులూరులో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

అద్దంకిటౌన్, జనవరి 3: దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే అని పలువురు వక్తలు కొనియాడారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అద్దంకి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో జ్యోతి చంద్రమౌళి, మోంద్రు ఆంజనేయులు, మోంద్రు చినసుబ్బారావు, మేరికుమారి పాల్గొన్నారు.

బల్లికురవ : సమాజంలో మహిళా ఉపాధ్యాయురాలి వృత్తికే వన్నె తెచ్చిన ఘనత సావిత్రిబాయిపూలేకు దక్కుతుందని ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కె.రామతులశమ్మ, జయశ్రీలను ఘనంగా సత్కరించారు.

సంతమాగులూరు: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను కామేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈవో కోటేశ్వరరావు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయునులు గొట్టిపాటి మాధవి, పి. వెంకటగౌరికుమారిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాసరావు, హెచ్‌ఎం పీర్‌సాహెబ్, ఉపాధ్యాయులు పోతురాజు, సింగరయ్య, వెంకటేశ్వర్లు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లిలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈవో

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టీడీపీ కృషి

- ఎమ్మెల్యే రవికుమార్
- అద్దంకిలో ఇంటింటికి తెలుగుదేశం

అద్దంకి, జనవరి 3: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం అద్దంకి పట్టణంలోని 9వ వార్డు పరిధిలో ఉన్న రజకపాలెం, కుమ్మరిపాలెం, పసుమర్తిపాలెం తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్హులందరికీ పెన్షన్‌లు, ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుమ్మరిపాలెంలో కుమ్మరి చక్రంను ఎమ్మెల్యే రవికుమార్ తిప్పి అందరినీ ఉత్సాహపరిచారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆదరణ పథకం ద్వారా ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. 9వ వార్డు పరిధిలోని పలు చోట్ల రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లకు ఎమ్మెల్యే రవికుమార్ శంకుస్థాపన చేశారు. అన్ని కాలనీలలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు, ఏఈ శ్రీరామమూర్తి, వైస్‌చైర్మన్ చిన్నిశ్రీనివాసరావు, కౌన్సిలర్లు కంచర్ల పద్మావతి సుబ్బారావు, ఖాశీం, బాషా, కొప్పోలు హనుమంతరావు, రాములమ్మ, స్టాలిన్, కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, సందిరెడ్డి రమేష్, నర్రా నాగేశ్వరరావు, నర్రా శ్రీనివాసరావు, కుందారపు రామారావు, చెన్నుపల్లి అంజయ్య, చిరంజీవి పాల్గొన్నారు.



కుమ్మరిచక్రం తిప్పుతున్న ఎమ్మెల్యే రవికుమార్



పోలీసుల సమక్షంలో సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి అందజేస్తున్న ఆటోడ్రైవర్

ఆటోడ్రైవర్ నిజాయితీ

చీరాల, జనవరి 3 : బాపట్ల నుంచి చీరాలకు కొందరు ఇంజనీరింగ్ స్టూడెంట్లు ఎక్కారు. వారు ఆటోలో సెల్‌ఫోన్ మరిచిపోయి వెళ్లారు. దీంతో ఆటోడ్రైవర్ అబ్బురాం ఖరీదైన సెల్‌ఫోన్‌ను వెంటనే చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. ఈ నేపథ్యంలో సెల్ పోగొట్టుకున్న విద్యార్థి తన స్నేహితుడి ఫోన్ ద్వారా మాట్లాడడంతో ఏఎస్ఐ స్వామి వారిని స్టేషన్‌కు రమ్మని చెప్పారు. ఆటోడ్రైవర్ అబ్బు రంతో సెల్ పోగొట్టుకున్న విద్యార్థికి దానిని ఇప్పించాడు. ఆటోడ్రైవర్ నిజాయితీని పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.